31-5Pg1FV.qxd:31-5Pg1FV.qxd 1/1/02 7:13 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

31-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 119 పేజీలు: 16 వెల: 6.50

## జెకె అభివృద్ధిని ఎవరూ ఆపలేరు: అమిత్ షా

5లో

జిన్‌పింగ్ కుమార్తె యుఎస్‌లో రహస్యంగా అధ్యయనం

వాయుగుండం..

# మూడు రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించిన నేపథ్యంలో వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. అల్పపీడనం ఉత్తరం వైపు కదులుతుందని, రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ ప్రభావంతో రానున్న రెండు రోజులు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయి. రానున్న రెండు రోజులు కోస్తాంధ్రలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం కూడా ఉందని అధికారులు తెలిపారు.

కోస్తాంధ్రలో భారీ వర్షాలతో పాటుగా, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ పేర్కొంది. ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆకస్మికంగా >>2



## యేడాదిలో అద్భుతాలు సృష్టించాం

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** యేడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మహా అద్భుతాలను సాధించిందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు,ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు. మనం అన్ని నష్టాలను అధిగమించి వికాసం వైపుకు అడుగులు వేస్తున్నామన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందన్నారు. కడపలో మహానాడు అపూర్వమైన స్థాయిలో జరిగిందన్నారు. ఇందుకు అందరికి ధన్యవాదాలన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, గ్రామస్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలోని తన బసను నుంచి శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కడప మహానాడు అద్భుతంగా జరిగిందని జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారన్నారు. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు, కార్యకర్తలకు హాట్సాఫ్ తెలిపారు సీఎం. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. మంత్రులంతా కార్యకర్తల్లా పని చేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్నిచ్చింది. మహానాడులో >>2

## 'నా తెలుగు కుటుంబంలోని ఆరు శాసనాలు' విస్తృతంగా ప్రజల్లోకి

## జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు


## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు: సీఎం చంద్రబాబు

ప్రపంచం చూపు

# యోగాంధ్ర వైపు..

ఆలయాలు, ప్రాచీన కట్టడాలు, బీచ్‌ల్లో యోగా హోరు

యోగాలో ప్రపంచ రికార్డు దిశగా రాష్ట్రం



**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న జరుగుతున్న నేపథ్యం ఈ సనాతన సంప్రదాయక విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్తుంది ఏపీ ప్రభుత్వం.యోగాంధ్ర అనే కార్యక్రమం ద్వారా మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందుకు విస్తృత ప్రచారం అందిస్తోంది.ఈ క్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా సీఎంవో యోగా విశిష్టతను వివరిస్తూ ప్రకటన జారీ చేసింది.సనాతన సత్యాన్ని మన పూర్వీకులు క్రీ.పూ. 5,000 సంవత్సరాల నుండి అనుసరిస్తూ మనకు అందించిన వారసత్వ సంపద యోగా అన్న విషయాన్ని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ పునరంకితమవుతోంది.ప్రస్తుత బిజీ జీవితంలో మనకు మనపై నియంత్రణ కలిగి, ప్రశాంతతో, ఏకాగ్రతతో, శారీరక, మానసిక ప్రశాంతతో అందరూ యోగాను అనుసరించి ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే ధృఢ సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నారు. రాష్ట్రంలో నెలరోజులపాటు జరిగే ఈ బృహత్తర యజ్ఞంలో ప్రజలను భాగస్వామ్యులను చేసేం దుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో కూడా యోగాను నేడు ఆచరిస్తున్నారు. ఆరోగ్య, >>2



బాలకృష్ణ (ఎన్టీఆర్ నేషనల్ అవార్డు)

2లో

2014-23 మధ్య తెలంగాణ

## గద్దర్ సినీ అవార్డులు



విజయవాడ-హైదరాబాద్ మధ్య

# కృష్ణానదిపై ఐకానిక్ వంతెన

ఆరు వరసలతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం

**విజయవాడ, మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానిని అనుసంధానం చేసేందుకు గతంలో రెండు కీలక జాతీయరహదారుల నడుమ కృష్ణానదిపై నిర్మించతలపెట్టిన ఐకానిక్ రోడ్డు ప్రతిపాదన మళ్ళీ ఇప్పుడు కార్యచరణకు వచ్చింది.రాజధాని నుంచి విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిని అనుసంధానించేందుకు కృష్ణా నదిపై 6 వరుసలతో ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించనున్నారు. రాజధాని అమరావతి అనుసంధానతలో కీలకమైన ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైపు నుంచి అమరావతి లోకి అడుగు పెట్టేందుకు ఇది ప్రధాన రహదారిగా మారనుంది. దూరాభారం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా పర్యాటక ఆకర్షితమవుతుంది. ఈ వంతెన నిర్మాణ పూర్వరంగ కార్యక్రమాల్లో భాగంగా దీని కోసం మట్టి నమునాల కోసం సమగ్ర సర్వే చేసి డీపీఆర్ ఇచ్చేందుకు ఏడీసీఎల్ సలహా సంస్థ ఎంపికలో నిమగ్నమైంది. ఆర్ఎఫ్‌పీ కోసం బిడ్లు ఆహ్వానించింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ సాంకేతిక బిడ్ల మదింపు స్థాయిలో ఉంది. ఫైనాన్షియల్ బిడ్ల పరిశీలన కూడా పూర్తయ్యాక కన్సల్టెంట్‌ను ఎంపిక చేస్తారు. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పలు ప్రాంతాల్లో మట్టి పరీక్షలు చేయించారు. **రాయపూడి నుంచి మూలపాడు వరకు:** అమరావతి బృహత్ ప్రణా ళిక ప్రకారం రాజధానిలో ప్రధాన ఆర్టీరియల్ రోడ్లు ఎన్6, ఎన్ 13 >>2

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం



కొత్త రెక్కలతో ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తోన్న మధ్యప్రదేశ్ ప్రగతి

ప్రారంభోత్సవం

సత్నా & దాటియా విమానాశ్రయాలు

ముఖ్యాంశాలు & ప్రయోజనాలు

- సత్నా మరియు దాటియా విమానాశ్రయాల నిర్వహణ ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడానికి సిద్ధంగా ఉంది మరియు మధ్యప్రదేశ్‌లోని మొత్తం విమానాశ్రయాల సంఖ్యను ఎనిమిదికి పెంచుతుంది (8)
- విద్య మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం: వాణిజ్యం, పరిశ్రమ మరియు పర్యాటక రంగాలలో వేగవంతమైన అభివృద్ధిని ప్రోత్సహించడం.
- వార్షికంగా 2.5 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించేందుకు స్థిరమైన విమానాశ్రయ మౌలిక సదుపాయాలు, రూ.100 కోట్లకు పైగా ఖర్చుతో నిర్మించబడ్డాయి.
- సత్నా విమానాశ్రయం డోర్నియర్-228 విమానాల నిర్వహణకు అనుకూలంగా ఉంటుంది మరియు దాటియా విమానాశ్రయం ATR-72 విమానాలను నిర్వహించడానికి సన్నద్ధంగా ఉంటుంది, ఇది ప్రత్యక్ష కనెక్టివిటీని పెంపొందిస్తుంది.

గా॥ నరేంద్ర మోదీచే
ప్రధాన మంత్రి
(వీడియో కాన్ఫరెన్స్ ద్వారా)

వీరి ఘనమైన సమక్షంలో

మంగూభాయ్ సి. పటేల్ — గవర్నర్, మధ్యప్రదేశ్
డా. మోహన్ యాదవ్ — ముఖ్యమంత్రి, మధ్యప్రదేశ్
కింజారపు రామ్మోహన్ నాయుడు — కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి
మురళీధర్ మొహొల్ — కేంద్ర సహకార మరియు పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి
రాజేంద్ర శుక్లా — ఉప ముఖ్యమంత్రి, మధ్యప్రదేశ్
జగదీష్ దేవ్డా — ఉప ముఖ్యమంత్రి, మధ్యప్రదేశ్
గణేష్ సింగ్ — పార్లమెంటు సభ్యుడు (లోక్‌సభ)
సంధ్యా రే — పార్లమెంటు సభ్యుడు (లోక్‌సభ)

శనివారం, 31 మే, 2025న 1115 గంటలకు, మధ్యప్రదేశ్, భోపాల్ వద్ద జంబూరి మైదాన్





@AAI_Official @AirportsAuthorityOfIndiaOfficial @aaiofficial @AirportsAuthorityofIndia డిడి న్యూస్‌లో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించండి

CBC 03111/15/0005/2526



శుక్రవారం సుప్రీం కోర్టు కొత్త న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేసిన దృశ్యం

# సుప్రీంకోర్టు కొత్త జడ్జిల పదవీ స్వీకారం

**న్యూఢిల్లీ, మే 30:** దేశంలోని వివిధ హైకోర్టుల్లో పనిచేస్తున్న ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా శుక్రవారం ప్రమాణం చేసారు. కర్ణాటక హైకోర్టు చీఫ్‌జస్టిస్‌ఎన్‌వి అంజారియా, గౌహతి హైకోర్టు చీఫ్‌జస్టిస్ విజయ్ బిష్ణోయ్, బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లకు సుప్రీంకోర్టు జడ్జిలుగా పదోన్నతి కల్పించాలని కొల్లీజియం గత సోమవారం సిఫారసుచేసింది. వెంటనే వారి నియామకాలను కూడా కేంద్రం ఖరారుచేసింది. న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్ సోషల్‌మీడియాలో ఈ అంశాన్ని ప్రకటించారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ బిఆర్ గవాయి శుక్రవారం వీరితో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా, న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ రిషికేశ్‌రాయ్‌ల పదవీవిరమణతో ఏర్పడిన ఖాళీలు వీరి నియామకంతో భర్తీ అయ్యాయి.

# యేడాదిలో అద్భుతాలు సృష్టించాం

>> ప్రవేశపెట్టిన నా తెలుగు కుంటుంబంలోని ఆరు శాసనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలతో నాయకులు మరింత మమేకమవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు. తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడాకి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్న దాత పథకాలు ప్రారంభిస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఉగ్రవాదులు దేశానికి ఎంత ప్రమాదమో, రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులు సమాజానికి అంతకంటే ప్రమాదమని చెప్పారు. అటువంటి వారిని రాష్ట్రనుండి తరిమికొట్టాలన్నారు. అధికారం కోసం టిడిపి పుట్టలేదని, ప్రజల జీవితాలు మార్చాలనేదే మన సిద్ధాంతమన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఢిల్లీలో పరపతి పెరిగిందని చెప్పారు. కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. 2027 డిసెంబర్‌లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత తనదేనని ప్రకటించారు. విశాఖస్టీల్ సెంటిమెంట్ కాపాడినట్లు, రైల్వేజోన్ ఏర్పాటయ్యేలా చూసి నట్లు చెప్పారు. జూన్ 21న విశాఖలో 5లక్షలతో యోగా చేయబోతున్నారని, ఇది ప్రపంచ రికార్డు అని వెల్లడించారు. సీమ అభివృద్ధికి ప్రత్యేక బ్లూప్రింట్ తన దగ్గర ఉందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు. జూన్ 12లోపు కడపలో స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభిస్తామన్నారు. కడప హజ్ హౌస్‌ను 6 నెలల్లో పూర్తిచేస్తామన్నారు. అన్నమయ్య ప్రాజెక్టును మరలా కట్టే బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు.

# నలుగురు నిందితుల తొలి రోజు విచారణ పూర్తి

## లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:**సిట్ కేసుల్లో కోర్టు ఆదేశాలకు అనుగుణంగా నలుగురు కీలక నిందితులను రెండురోజుల పాటు పోలీసు కస్టడీకి తీసుకుంది. శుక్రవారం ఈ లిక్కరు స్కామ్ కేసులో తొలిరోజు నిందితుల విచారణ ముగిసింది. సిట్ చీఫ్ రాజశేఖర్ బాబు నలుగురు నిందితులను వేరువేరుగా విచారించారు. మద్యం కేసులో ఏ1రాజ్ కేసిరెడ్డితో పాటు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ చీఫ్ రాజశేఖర్ బాబు దాదాపు 8 గంటలపాటు విచారించారు. స్కాంలో ఈ నలుగురి పాత్ర కీలకంగా ఉందని ఇప్పటికే సిట్ గుర్తించింది. వసూల్ చేసిన డబ్బును ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు?, ఎక్కడ ఖరీదైన ఆస్తులు కొన్నారు, ఖరీదైన కార్లు ఎవరి కోసం కొన్నారని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. నిందితుల కుటుంబ సభ్యుల వ్యాపారాల్లో పెట్టుబడులుగా వచ్చిన డబ్బుల గురించి బ్యాంక్ అకౌంట్స్ ఆధారంగా నిందితులకు ప్రశ్నలు సంధించారు. 201924 మధ్య కాలంలో నిందితులు కొనుగోలు చేసిన ఆస్తుల వివరాలను రిజిస్ట్రార్ శాఖ నుంచి సిట్ సేకరించింది. ఈ ఆస్తుల వివరాల ద్వారా సిట్ అధికారులు నిందితులను ప్రశ్నించారు. మద్యం కేసులో నిందితులను సిట్ కస్టడీకిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు గురువారం ఉత్తర్వులిచ్చింది కేసులో ప్రధాన నిందితులైన కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి మాజీ ధనుంజయరెడ్డి, మాజీ వీఓడీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్ డైరక్టర్ గోవిందప్ప బాలాజీని రెండ్రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు న్యాయవాది సమక్షంలో విచారణ జరపాలని ఉత్తర్వుల్లో న్యాయస్థానం పేర్కొంది.

# కృష్ణానదిపై ఐకానిక్ వంతెన

>> లను హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి ఉంది. ఇప్పటికే ఎన్ 6 రోడ్డు అనుసంధానం పూర్తి కావొస్తోంది. ఈ రోడ్డుపై ఎన్‌హెచ్‌ఏఐ(విబీతి) చేపట్టిన 6 వరుసల పశ్చిమ బైపాస్ పనులు ముగింపు దశలో ఉన్నాయి. అదనంగా ఎన్ 13 రోడ్డును ఎన్‌హెచ్ 65తో కలపనున్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక ఐకానిక్ వంతెనపై దృష్టిపెట్టలేదు: అమరావతిలో రాయపూడి నుంచి కృష్ణా నదికి అవతల జాతీయ రహదారిపై ఎన్టీఆర్ జిల్లా మూలపాడు వరకు 5.2 కిలోమీటర్ల పొడవున కేబుల్ వంతెన రానుంది. 2019లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.1,387 కోట్లతో ఎన్ 10 నుంచి పవిత్ర సంగమం వరకు ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన చేసింది. ఆ తర్వాత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిని నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పశ్చిమ బైపాస్ రాకతో పాత ప్రతిపాదనను ఉపసంహారించుకుంది. ఇక గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డుకు అడ్డంకులు తొలిగాయి.?గుంటూరు నగరాభివృద్ధిలో అత్యంత కీలకమైన అంతర వలయ రహదారి 3వ దశ నిర్మాణానికి మార్గంసుగమమైంది. వైఎస్సార్సీపీ పాలనలో అడుగు ముందుకు పడకుండా ఆగిపోయిన ఈ రహదారిపనుల్లో కూటమి ప్రభుత్వం వచ్చాక కదలిక మొదలైంది. భూసేకరణను కొలిక్కి తేవడంతో పాటు పరిహారం ఇవ్వడంతో నిర్మాణాలను తొలగించే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. రూ.48కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పల్నాడు నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలు గుంటూరులోకి రాకుండా మళ్లించే లక్ష్యంతో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. 201014 మధ్య కాలంలో తొలి దశలో ఆటోనగర్ నుంచి రెడ్డిపాలెం మీదుగా 4.7 కిలోమీటర్ల మేర నిర్మాణం జరిగింది. 2014లో అమరావతి రోడ్డు నుంచి స్వర్ణభారతి నగర్ వరకు 2వ దశలో రూ.29.08 కోట్లతో 2 కిలోమీటర్ల మేర నిర్మించారు. కీలకమైన 3వ దశ స్వర్ణభారతి నగర్ నుంచి పెదపలకలూరు వరకు రహదారి నిర్మాణానికి రూ.33 కోట్లతో పనులు చేపట్టారు. రాజధాని ప్రాంతం కావడంతో సీఆర్డీఏ ఈ పనులు చేపట్టంది. కానీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక ఈపనులు నిలిచాయి.ఇన్నర్ రింగురోడ్డు మూడో దశ పనులకు నిధులు కేటాయించింది. 180ఇళ్లను తొలగించాల్సి ఉండగా బాధితులకు పరిహారంతో పాటుగా వేరే చోట ఇంటి స్థలం కేటాయించనున్నారు. భూసేకరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారితో ప్రభుత్వం పలు మార్లు చర్చించింది. ఇప్పటికే ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్లు పొందినవారు 290 మంది ఉన్నారు. మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రూ.6.35 కోట్ల పరిహారం వెంటనే పంపిణీ చేయడంతో సమస్య పరిష్కారమైంది. దీంతో స్వర్ణభారతి నగర్ వద్ద ఇళ్లను తొలగించే పనులు జరుగుతున్నాయి.

రాజధాని ప్రాంతం కావడంతో పాటు గుంటూరు నగర విస్తీర్ణం పెరగడంతో రాకపోకలు పెరిగాయి. రింగ్‌రోడ్డు మూడోదశ పూర్తయితే పేరేచర్ల నుంచి ఆటోనగర్ వద్ద విజయవాడ మార్గాలకు అనుసంధానమవుతుంది. పల్నాడు, రాయలసీమ, హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు అంతర వలయ రహదారి మీదుగా అమరావతి, విజయవాడ మార్గాల్లోకి చేరుకోవచ్చు. దీంతో నగర వాసులకు ట్రాఫిక్ సమస్య ఉండదు. పలకలూరు, జేకేసీ కళాశాల రోడ్డువైపు నుంచి అనుసంధానం ఏర్పడి ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుంది.

# మూడు రోజులు భారీ వర్ష సూచన

>>వరదలకు అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ పేర్కొంది. గోదావరి, నాగావళి, వంశధార నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత సూచనల ప్రకారం నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల్లో కొట్టుకుపోయే కేసులను తగ్గించడానికి, ప్రమాదాన్ని కలిగించే నీటి వనరులు, ఆయా ప్రాంతాలను తక్షణం గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ జరిగిందని తెలిపింది. ఈ హెచ్చరిక బోర్డుల్లో భద్రతా సూచనలు, సహాయం కోసం అత్యవసర నెంబర్ల సమాచారం ఉంచాలని తెలియజేయడం జరిగిందని పేర్కొంది.

# ప్రపంచం చూపు యోగాంధ్ర వైపు..

>>ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయడానికి ప్రజలందరికీ యోగాను చేరువ చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పనిచేస్తున్నారు.ఉచ్ఛ్వాస, నిశ్వాసల నియంత్రణే యోగా.. మన ఉచ్ఛ్వాస, నిశ్వాసలను నియంత్రించడం ద్వారా, మనం మన శరీరం, మనస్సు, ఆత్మ ల మధ్య సామరస్యాన్ని సాధించగలమని యోగా తెలియజేస్తుంది. యోగా కేవలం వ్యాయామమే కాదు, అది ఒక జీవన విధానం. ఈ సత్యాన్ని గ్రహించిన ఎంతోమంది అనుభవజ్ఞులు ప్రపంచవ్యాప్తంగా తమ అనుభవాలను యోగాద్వారా మంచి ఆరోగ్యం, శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతోందని ప్రచారం చేస్తూనే ఉన్నారు. **రాష్ట్రానికి ప్రపంచంలో ఒక గుర్తింపు:** ప్రభుత్వం చేపడుతున్న యోగా కార్యక్రమాల వల్ల యోగాంధ్ర గా రాష్ట్రానికి ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. నెల రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో, బీచ్ ల్లో, పర్యాటక ప్రాంతాల్లో యోగాను పెద్ద ఎత్తున ఆచరించే విధంగా ప్రతి రోజూ ఒక థీమ్ తో, వినూత్నంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, మంత్రుల భాగస్వామ్యం వల్ల యోగాతో రాష్ట్రం మొత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలు యోగా కార్యక్రమాలతో దద్దరిల్లుతున్నాయి.. ముఖ్యంగా ఆల్ ఇండియా సర్వీస్ అధికారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఎంతో ప్రాముఖ్యత లభిస్తుంది.

**పర్యాటక ప్రాంతాలు కళ కళ:** రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21 న జరిగే కార్యక్రమాన్ని గ్లోబల్ రికార్డు నెలకొల్పే విధంగా ఒక ఛాలెంజ్‌గా తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రత్యేకంగామన పర్యాటక ప్రాంతాలకు విస్రృతమైన ప్రచారం రావడంతోపాటు ఆయా ప్రాంతాలకు టూరిస్టులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి, వసతులు ఆధునికీకరించబడ్డాయి. యోగా కార్యక్రమాల్లో దేశీయ, విదేశీ టూరిస్టులు కూడా భాగస్వామ్యం అయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి.

# 'మిస్ వరల్డ్' ఫైనల్స్ నేడే

## ప్రపంచ వ్యాప్తంగా పోటీ పడుతున్న 108 మంది సుందరీమణులు

### 20 రోజులుగా జరిగిన వివిధ పోటీలు

### హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో భారీ ఏర్పాట్లు

**హైదరాబాద్,మే 30,ప్రభాతవార్త:** 72వ మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ కార్యక్రమం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శనివారం సాయంత్రం 6:30 గంటలకు జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా 108 మంది వివిధ దేశాల పోటీదారులు అందం, ఉద్దేశం, ఐక్యతను జరుపుకునే ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీపడతారు.సుమారు 20 రోజులపాటు జరిగిన వివిధకార్యక్రమాల్లో వీరంతా పాల్గొని తమప్రతిభను చాటటంతో పాటు, తెలం గాణలో ప్రముఖ పర్యాటక,ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించారు. తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని ప్రపంచవ్యాప్తం చేశారు. మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తారు.బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్‌లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు.ప్రముఖ మానవతావాది, నటుడు సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డు ప్రధానం చేయనున్నారు. ఆయన ఫైనల్స్‌కు న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరిస్తారు. ఇతర జ్యూరీలుగా సుధా రెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సిఇఒ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్‌వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు.ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమ్ అవుతుంది,కొన్ని దేశాలలో జాతీయ టెలివిజన్‌లో ప్రసారం అవుతుంది, ప్రపంచవ్యాప్తంగా మిస్ వరల్డ్ వెబ్‌సైట్ ద్వారా హై డెఫినిషన్‌లో అందుబాటులో ఉంటుంది.ఫైనల్స్‌లో ఎంపిక విధానం 108 మంది పోటీదారుల నుండి, ప్రతి ఖండం (అమెరికా కరీబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా ఓషియానియా) నుండి 10 మంది సెమీఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్‌కు చేరతారు. కొందరు పోటీదారులు ఫాస్ట్‌ట్రాక్ ఛాలెంజ్‌ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు,వారి వివరాలు ఇలా ఉన్నాయి. అమెరికా కరీబియన్: హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా అన్నాలిసే నాంటన్ (త్రినిటాడ్ టొబాగో), టాప్ మోడల్ ద్వారా ఆరెలీ జోకిమ్ (మార్టినిక్),బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా వలెరియా పెరెజ్ (ప్యూర్టో రికో), మల్టీ మీడియా అవార్డు ద్వారా మైరా డెల్గాడో (డొమినికన్ రిపబ్లిక్).ఆఫ్రికా: హెడ్ టూ హెడ్ ఛాలెంజ్ ద్వారా ఫైత్ బ్వాల్యా (జాంబియా),టాప్ మోడల్ ద్వారా సెల్మా కమన్య (నమీబియా), బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా నటాషా న్యోన్యోజి (ఉగాండా),మల్టీ మీడియా అవార్డు ద్వారా ప్రిన్సెస్ ఇస్సీ (కామెరూన్).యూరప్: స్పోర్ట్ ఛాలెంజ్ ద్వారా ఎలిసే రండ్మా (ఎస్టోనియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ తో పాటు బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మిల్లీ మే ఆడమ్స్ (వేల్స్), టాప్ మోడల్ ద్వారా జాస్మిన్ గెర్హార్ట్ (ఐర్లాండ్), మల్టీ మీడియా అవార్డ్ ద్వారా ఆండ్రియా నికోలిచ్ (మాంటెనెగ్రో).ఆసియా ఓషియానియా టాలెంట్ అండ్ బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మోనికా కెజియా సెంబిరింగ్ (ఇండోనేషియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా ఇడిల్ బిల్గెన్ (టర్కీ), టాప్ మోడల్ ద్వారా నందిని గుప్తా (భారతదేశం),మల్టీ మీడియా అవార్డు ద్వారా ఓపల్ సుచాతా (థాయిలాండ్). మిగిలిన సెమీఫైనలిస్టులు వ్యక్తిగత ఇంటర్వ్యూల తర్వాత జడ్జల ప్యానెల్ ద్వారా ఎంపిక చేయబడతారు,



శుక్రవారం హైదరాబాద్‌లో గద్దర్ సినీ అవార్డులను ప్రకటిస్తున్న మురళీమోహన్, దిల్‌రాజు తదితరులు

# 2014-23 మధ్య తెలంగాణలో గద్దర్ సినీ అవార్డులు

## ఉత్తమ చిత్రాలుగా అల్లుడు శ్రీను, శ్రీమంతుడు, శతమానం భవతి, మహానటి, ఆర్‌ఆర్‌ఆర్, సీతారామం మొ॥ స్పెషల్ జ్యూరీ అవార్డు ప్రజాకవి కాళోజీ

హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త: కీర్తి సురేష్ నటించిన మహానటి సినిమాకు అరుదైన గౌరవం లభించింది. ఈ సినిమా మొదటి ఉత్తమ చిత్రంగా గద్దర్ సినీ అవార్డుకు ఎంపికైంది. అలాగే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించిన రంగస్థలం చిత్రాన్ని రెండో ఉత్తమ సినిమాగా ఎంపిక చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గద్దర్ సినీ అవార్డులకు సంబంధించి 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు అవార్డులను ప్రకటించారు. హైదరాబాద్‌లో శుక్ర వారం ఎఫ్డీసీ చైర్మన్ దిల్‌రాజుతో కలిసి జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ గద్దర్ అవార్డులకు ఎంపికైన చిత్రాల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలోనే రామ్‌చరణ్ రంగస్థలం సినిమాకు అవార్డు ప్రకటించారు. 2018లో విడుదలైన రెండో ఉత్తమ చిత్రంగా రంగస్థలాన్ని ఎంపిక చేశారు. మూడో ఉత్తమ చిత్రంగా కేరాఫ్ కంచరపాలెంను ఎంపిక చేశారు. ఇక 2014 నుండి 2023 వరకు ఏడాదికి ఒకటి చొప్పున ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నారు. ప్రతి ఏడాది మూడు సినిమాలకు అవార్డులను ప్రకటించారు. వీటితో పాటు, సినీ రంగానికి సేవలు అందించిన వారికి 6 ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఇక ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు.

**సంవత్సరాల వారీగా ఉత్తమ చిత్రాలు**

2014 సంవత్సరానికి సంబంధించి ప్రథమ ఉత్తమ చిత్రంగా రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రంగా పాఠశాల, మూడో ఉత్తమ చిత్రంగా అల్లుడు శీను, 2015కు సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ చిత్రాలుగా రుద్రమదేవి, కంచె, శ్రీమంతుడు, 2016కు గాను శతమానం భవతి, పెళ్లి చూపులు, జనతా గ్యారేజ్, 2017కు బాహుబలి-2, ఫిదా, ఘాజీ, 2018లో మహానటి, రంగస్థలం, కేరాఫ్ కంచరపాలెం, 2019లో మహర్షి, జెర్సీ, మల్లేశం, 2020లో అల వైకుంఠపురంలో, కలర్ ఫోటో, మిడిల్ క్లాస్ మెలోడీస్, 2021లో ఆర్‌ఆర్‌ఆర్, అఖండ, ఉప్పెన, 2022లో సీతారామం, కార్తికేయ-2, మేజర్, 2023 సంవత్సరానికి సంబంధించి మొదటి ఉత్తమ చిత్రంగా బలగం, రెండో ఉత్తమ చిత్రంగా హనుమాన్, మూడో ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి ఎంపిక చేసినట్లు ప్రకటించారు. అలాగే ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డుకు నందమూరి బాలకృష్ణ, పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డుకు మణిరత్నం, బీఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డుకు సుకుమార్, నాగిరెడ్డి-చక్రపాణి ఫిల్మ్ అవార్డుకు అట్లూరి పూర్ణచంద్రరావు, కాంతారావు ఫిల్మ్ అవార్డుకు విజయ్ దేవరకొండ, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డుకు యండమూరి వీరేంద్రనాథ్‌ను ఎంపిక చేసినట్లు జూరీ వెల్లడించింది.



మిస్‌వరల్డ్ పోటీలో పాల్గొంటున్న సుందరీమణులు

# ఖనిజ సంపద వెలికితీతకు దీర్ఘకాలిక ప్రణాళిక: మంత్రి కొల్లు

**విజయవాడ, 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గనుల మరియు భూగర్భ శాస్త్ర శాఖ, భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ, జాతీయ ఖనిజ అన్వేషణ ట్రస్ట్ (ఎన్ఎంఈటి) సంయుక్తంగా "ఆంధ్రప్రదేశ్ ఖనిజ సంపద వెలికితీత అన్వేషణ నుంచి వేలం వరకు వ్యూహాత్మక దీర్ఘకాలిక ప్రణాళిక" అనే ఉన్నత స్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వ=హించింది. ఈ కార్యక్రమంలో భారత భూగర్భ సర్వే (జిఎస్ఐ), మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఎంఈసిఎల్),ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబిఎం), ఎన్ఎంఈటి,గనుల భద్రతా డైరెక్టరేట్ జనరల్ (డిజిఎంఎస్),ప్రైవేట్ ఏజెన్సీలు,గనుల లీజుదారులు మరియు పెట్టుబడిదారుల ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలో ఖనిజ అన్వేషణ వేగవంతం చేయడం మరియు స్థిరమైన మైనింగ్ కోసం వ్యూహాలపై చర్చించారు. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గనుల సెక్రటరీ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు.బాధ్యతా యుతమైన,వేగవంతమైన ఖనిజ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను చెప్పారు. ఖనిజ సంపద రాష్ట్ర జిఎస్‌డిపిలో 2.7 వాటా కలిగి ఉందని దీన్ని 4 కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 70 ప్రధాన ఖనిజ బ్లాక్‌లను వేలం వేయాలని యోచిస్తున్నట్లు, వాటిలో 15 ఎన్ఐటిలు ఇప్పటికే జారీ చేశామని, 4 బ్లాక్‌లు విజయవంతంగా వేలం అయ్యాయని వివరించారు.

జిఎస్ఐ మరియు ఎంఈసిఎల్ ప్రయత్నాలతో పాటు అన్వేషణలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం పెంచాలని, సమాచార ఆధారిత నిర్ణయాలకు అధిక నాణ్యత భూగర్భ నివేదికలు (జిఆర్‌లు) మరియు భూముల వర్గీకరణ డేటా అవసరమని, ఎంఎండిఆర్ టైమ్‌లైన్‌ల కింద ఎల్ఓఐ రద్దులను నివారించేందుకు బిడ్డర్లకు సహాయం అందించాలని, స్థిరమైన మైనింగ్ పద్ధతులు మరియు వాటాదారుల సహకారంతో చైతన్య వంతమైన మైనింగ్ వ్యవస్థను నిర్మించాలని వారు చెప్పారు. రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఖనిజ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధిలో జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలవాలనే ర్నాష్ట్ర యొక్క ప్రణాళికను గుర్తు చేశారు. ఇటీవల జరిగిన వేలాల గురించి చెప్తూ బిడ్ ప్రీమియంలు 66 వరకు చేరాయని, సగటున 40 ఉందని, ఇది పెట్టుబడిదారుల బలమైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. రాష్ట్ర ఖనిజ సంపదను వెలికితీసేందుకు శాస్త్రీయ అన్వేషణ, వ్యూహాత్మక పెట్టుబడి మరియు ఏజెన్సీల మధ్య సమన్వయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీలు రాష్ట్రంతో చురుకుగా పాల్గొనాలని, ఎన్ఎంఈటి మరియు మెరిట్ ఫండ్‌లను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. జిఎస్ఐ ఆంధ్రప్రదేశ్ భూగర్భ నిర్మాణం, ఖనిజ పంపిణీ మరియు రాష్ట్రానికి అప్పగించిన 41 ఖనిజ బ్లాక్‌ల గురించి వివరణాత్మక ప్రదర్శన ఇచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ సంబంధిత ఖనిజాలకు సంబంధించిన పనులను మరియు భవిష్యత్ ప్రణాళికలను కూడా చర్చించారు.

ఎంఈసిఎల్ లిథియం, ఆర్‌ఈఈలు ,. వెనేడియం వంటి కీలక ఖనిజాలలో వాటి అన్వేషణ పనుల గురించి చెప్పారు. పనిచేయని మరియు కాలంచెల్లిన లీజుల భూగర్భ సాధ్యతను పునః వేలం కోసం అంచనా వేయడంలో వారి ఆసక్తిని కూడా వ్యక్తం చేశారు.

ఎన్ఎంఈటి అన్వేషణ ఏజెన్సీలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నత స్థాయి సహకారంతో సహా తమ నిధుల యంత్రాంగాన్ని వివరించింది. జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధిక నాణ్యత ప్రతిపాదనలను సమర్పించమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

ఐబిఎం గని టైలింగ్‌లు మరియు డంప్‌ల నుంచి కీలక ఖనిజాల ప్రయోజనీకరణపై ప్రదర్శన ఇచ్చింది. ద్వితీయక ప్రాసెసింగ్ ద్వారా బేరైట్స్, గ్రాఫైట్ మరియు ఆర్‌ఈఈలను తిరిగి పొందడంలో ఆంధ్రప్రదేశ్‌లోని అవకాశాల గురించి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో సహజ హైడ్రోజన్ అన్వేషణలో కొత్త అవకాశాలను జిఎస్ఐ ప్రతినిధి వివరించారు. భారతదేశ క్లీన్ ఎనర్జీ మార్పిడిలో భాగంగా భూగర్భ హైడ్రోజన్ వనరులను గుర్తించడం ఎంత ముఖ్యమో చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ప్రాథమిక భూగర్భ సూచనలు మరింత పరిశీలనకు మంచి అవకాశాలు ఉన్నట్లు తెలుస్తున్నాయని గుర్తించాయని చెప్పారు.

డిజిఎంఎస్ భద్రతా నిబంధనల ప్రాముఖ్యత, జాతీయ భద్రతా సమావేశాల నుంచి వచ్చిన కొత్త మార్పులు మరియు స్థిరమైన మైనింగ్ కార్యకలాపాలను నిర్ధారించేందుకు నిబంధనల పాటింపు అవసరమని చెప్పారు.

జిఎస్ఐ రీజనల్ హెడ్ మహాపాత్ర ముగింపు ఉపన్యాసంతో వర్క్‌షాప్ ముగిసింది.భాగస్వాములు ఆందరూ చురుకుగా పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ఎంఈటి అందించిన ఆర్థిక మరియు వ్యూహాత్మక మద్దతును అభినందించారు.

ప్రధాన ఖనిజ బ్లాక్‌ల శాస్త్రీయ అన్వేషణ మరియు వేలాలను వేగవంతం చేయడం, జిఎస్ఐ, ఎంఈసిఎల్ మరియు ఐబిఎంతో భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, స్థిరమైన మరియు సర్క్యులర్ మైనింగ్ పద్ధతులను ప్రోత్సహించడం, ఖనిజ ఆధారిత పారిశ్రామిక జోన్లు మరియు క్లస్టర్‌లను సులభతరం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని ప్రకటించారు.

## విజయవాడను వణికించిన వరదపై రైల్వే శాఖ దృష్టి

# రు.3.15 కోట్లతో బుడమేరు రక్షణ పనులకు టెండర్లు

**రాజంపేట అర్బన్, మే30 ప్రభాతవార్త:** విజయవాడను గత ఏడాది సెప్టెంబర్ నెలలో వారం రోజులపాటు వనికించిన బుడమేరు రక్షణకు రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ రైల్వే లైను పక్కనే ప్రవహించే బుడమేరు నుంచి రైల్వే ట్రాక్‌ను రక్షించేందుకు రక్షణ పనులను చేపట్టాలని ఉన్నస్తాయి ఇంజనీరింగ్ అధికారులు చేసిన సిఫార్సులకు ఆమోదం లభించింది. ఈ మేరకు విజయవాడ డివిజనల్ మేనేజర్ (పనులు విభాగం) 3.15 కోట్ల అంచనా వ్యయంతో పంపించిన అంచనాలకు నిధులు మంజూరయ్యాయి. దీంతో రైల్వే శాఖ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. రైల్వే ట్రాక్ వెంట రక్షణ కూడా నిర్మిస్తారు. 12 నెలల్లో ఈ రక్షణ గోడల పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేశారు. టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. గుత్తేదారును ఖరారు చేయాల్సి ఉంది. వచ్చే ఏడాది జూన్ లోగా పనులు పూర్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తోంది.



## వారం - వర్జ్యం

తేది : 31-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
పంచమి రా.8.22
పుష్యమి రా.9.13
వర్జ్యం ఉ.10.16-11.54
దు.తె.5.35-7.15
శుభసమయం :ఉ.6.15-6.50
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం :**ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన విషయాలు తెలుసుకుంటారు. వస్తు వస్త్రాల లాభాలు.

**మిథునం:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**సింహం:** ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావనవుంటుంది.

**కన్య :**ఋణాలు తీరి ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**తుల :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. వివాదాలకు దూరంగావుండండి.

**ధనుస్సు:**నూతన పరిచయాలు పెరుగుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తులాభం.

**మకరం:**ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం:** ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు. విలువైన వస్తువులు సేకరణ.

**మీనం :** దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

31-05Pg3fV.qxd:31-05Pg3fV.qxd 1/1/02 7:20 AM Page 1





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఢిల్లీ కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఢిల్లీలో కలిసిన కృష్ణ మాదిగ

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఢిల్లీలో కలిశారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా పద్మశ్రీ అవార్డును అందుకున్న మందకృష్ణ శుక్రవారం సీఎం చంద్రబాబును బసలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణను సీఎం అభినందించారు. వర్గీకరణ ఉద్యమ ప్రస్థానాన్ని గురించి ఇరువురు నేతలు గుర్తు చేసుకున్నారు. పట్టుదలతో వర్గీకరణ కోసం మంద కృష్ణ చేసిన కృషి మరువలేనిదని చంద్రబాబు ప్రశంసించారు.

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.06.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం #24-29, Opp. Masid, Above Jio Office, Narasannapeta, Srikakulam Dist - 532421. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
NARASANNAPETA VIZAG ARVOG BRANCH : NARA-27082.
For More Details, Contact : Veera Bhararao, Mob. : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.06.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
VIZAG Arvog Branch : VIZA-97128, VIZA-29873.
For More Details, Contact: VEERA BHADRARAO, Mob.: 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

No. 47/2/2023-Admn.I
భారత ప్రభుత్వం
**నవ మరియు పునరుత్పాదన ఇంధన మంత్రిత్వ శాఖ**
అటల్ అక్షయ్ ఊర్జా భవన్, CGO కాంప్లెక్స్ ఎదుట, లోధీ రోడ్, న్యూఢిల్లీ-110 003

నవ మరియు పునరుత్పాదన ఇంధన మంత్రిత్వ శాఖ, డిప్యుటేషన్/సంక్షిప్త టెరమ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన, సైంటిస్ట్ 'F'కు లెవెల్ 13A (రూ.131100-216600/-)లో, సైంటిస్ట్ 'G'కు లెవెల్ 14 (రూ.144200-218200/-)లో, సైంటిస్ట్ 'F' (03 ఉద్యోగాలు) మరియు సైంటిస్ట్ 'G' (03 ఉద్యోగాలు) భర్తీ నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఉద్యోగ ఖాళీల పూర్తి వివరాల సర్క్యులర్, నవ మరియు పునరుత్పాదన మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ "www.mnre.gov.in" పై అందుబాటులో ఉంది.

దిగువ చిరునామాకు నిర్దేశిత నమూనాలోని దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ, ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన యొక్క ప్రచురింపబడిన తేదీ నుండి 21 రోజులు.

సం/- అండర్ సెక్రటరీ టు ది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
CBC 28101/11/0004/2526

VMRDA **విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ**
పత్రికా ప్రకటన
Rc. No. 11025 (37)/168/2023 (e-2114515), తేది.28-05-2025
సూచిక : 1. ఆమోదించిన రహదారి అభివృద్ధి ప్రణాళికా Rc.No. 11025(37)/168/2023-PLNG-SEC-VMRDA (e-2114515) vide RDP No. 6/2023, on 03-08-2023.
2. G.O. Ms.No.4 MA & UD (M) Dept., Dt. 09-01-2025.
మెట్రోపాలిటన్ కమీషనర్, విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారు ఆనందపురం జాతీయ రహదారి-328 నుండి విశాఖపట్నంలోని గంభీరం రిజర్వాయర్‌కు కలుపుతూ 2.20 కిలోమీటర్ల పొడవున 18 మీ (60 అడుగులు) వెడల్పు గల రహదారి అభివృద్ధి ప్రణాళికను ఆమోదించియున్నారు.
దీని ప్రకారం, గంభీరం గ్రామం, ఆనందపురం మండలంలో బాధిత ఆస్తి యజమానులతో టిడిఆర్ (TDR) అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయి మరియు పైన పేర్కొన్న వాటికి ప్రతిస్పందనగా, మొత్తం 29 ఆస్తి యజమానులు అయినప్పటికీ, గంభీరం గ్రామం, ఆనందపురం మండలం, పూర్తిస్థాయిలో 08 మంది ఆస్తియజమానులు సమ్మతిని తెలియపరుస్తూ పత్రాలను సమర్పించారు.
2వ ఉదహరించిన సూచనలో, TDRని జారీచేయడానికి ముందు పేపర్ పబ్లికేషన్ ఇవ్వాలి మరియు స్క్రూటినీ కమిటీ ఆమోదం పొందాలి. దిగువ పేర్కొన్న ఆస్తులు 18 Mts మాస్టర్ ప్లాన్ రోడ్ యొక్క అమరికలో ఉన్నాయి, వీటిని రోడ్ డెవలప్‌మెంట్ ప్రయోజనం కోసం సేకరించాలి.

| SI. No. | యజమాని పేరు | సర్వే నెం., గ్రామం & మండలం పేరు | కోల్పోయిన స్థల విస్తీర్ణత (Ac. Cts.) |
|---|---|---|---|
| 1. | వేంపాడు చిన్న అప్పలస్వామి S/o.వి.అప్పలస్వామి | ఎల్.పి.యం. నెం. 1332, సర్వే నెం. 126/5, గంభీరం విలేజ్, ఆనందపురం మండలం | Ac. 0.088 Cts or 424.41 Sq.yds |
| 2. | చీర నరసింహులు S/o.రాములు | ఎల్.పి.యం. నెం. 1421, సర్వే నెం. 126/6, గంభీరం విలేజ్, ఆనందపురం మండలం | Ac. 0.059 Cts or 284.68 Sq.yds |
| 3 | కంద్రపు అప్పలరెడ్డి S/o.ఎల్లయ్య | ఎల్.పి.యం. నెం. 1334, సర్వే నెం. 127/5, గంభీరం విలేజ్, ఆనందపురం మండలం | Ac. 0.025 Cts or 122.39 Sq.yds |
| 4. | చీర నరసింహులు S/o.రాములు | ఎల్.పి.యం. నెం. 1421, సర్వే నెం. 126/15, గంభీరం విలేజ్, ఆనందపురం మండలం | Ac. 0.008 Cts or 39.29 Sq.yds |
| 5. | వేగేశ్న వేణు W/o.రంగరాజు | ఎల్.పి.యం. నెం. 841, సర్వే నెం. 45/12, గంభీరం విలేజ్, ఆనందపురం మండలం | Ac. 0.001 Cts or 4.04 Sq.yds |
| 6. | వేగేశ్న రంగరాజు S/o.సుబ్బరాజు | ఎల్.పి.యం. నెం. 541, సర్వే నెం. 45/6, గంభీరం విలేజ్, ఆనందపురం మండలం | Ac. 0.01 Cts or 46.20 Sq.yds |
| 7. | వేగేశ్న వేణు, W/o.రంగరాజు | ఎల్.పి.యం. నెం. 302, సర్వే నెం. 45/5, గంభీరం విలేజ్, ఆనందపురం మండలం | Ac. 0.006 Cts or 26.75 Sq.yds |
| 8. | వేగేశ్న రంగరాజు S/o.సుబ్బరాజు | ఎల్.పి.యం. నెం. 541, సర్వే నెం. 45/3, గంభీరం విలేజ్, ఆనందపురం మండలం | Ac. 0.005 Cts or 23.81 Sq.yds |

పైన పేర్కొన్న ఆస్తులు జిరాయితీ భూములకు ప్రస్తుత నిబంధనల ప్రకారం టిడిఆర్ సర్టిఫికేట్ జారీకోసం పెండింగ్‌లో ఉన్నాయి.
కావున ప్రభుత్వ నిబంధనల ప్రకారం 18 మీటర్ల రోడ్డు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వాసితులకు టిడిఆర్ ఇచ్చు విషయమై ఏమైనా అభ్యంతరములు / సూచనలు ఉన్నయెడల వి.యం.ఆర్.డి.ఏ ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుండి 07 రోజులలోపు వి.యం.ఆర్.డి.ఏ వారికి తెలియజేయవలెను. అభ్యంతరములు / సూచనలు మొదలగునవి లేనియెడల పై అభ్యర్థులకు టిడిఆర్ ఇచ్చు విషయమై నిబంధనల ప్రకారం ఆమోదం తెలుపబడునని తెలియజేయడమైనది.
సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

# పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## - ఎవరో వచ్చి చెప్పే మాయ మాటలను రైతులు నమ్మవద్దు : ఎమ్మెల్యే

**కందుకూరు (నెల్లూరు), మే 30, ప్రభాతవార్త :** ప్రభుత్వం పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం పామూరు రోడ్డులోని 27వ నెంబర్ పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి ధరలపై రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో కిలో పొగాకు ప్రారంభం 230 నుంచి రూ.300 వరకు ఉండేదని, ప్రస్తుతం 280 నుంచి రాను రాను ధర తగ్గిపోతుందని తెలిపారు. గత ఏడాది లోగో రెడ్డి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేశారని ప్రస్తుతం లో గ్రేడ్ కొనుగోలు చేయకపోవడంతో బోర్డుకు తెచ్చి తిరిగి వెనక్కి తీసుకెళ్తున్నామని రైతులు ఎమ్మెల్యే తో తెలిపారు. రైతులు సమస్యలు విన్న ఎమ్మెల్యే కొనుగోలుదారులైన కంపెనీ ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేయరన్న భయం రైతులతో ఉందని పర్సంటేజీలు పెంచి అన్ని రకాలుగా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే రైతులు, బయ్యర్లు, బోర్డు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పొగాకు కొనుగోలుకు కృషి చేయాలని కోరారు. రైతులు బాగుంటేనే కంపెనీలు, కంపెనీలు బాగుంటేనే మీరు ఇలా ఒకరికి ఒకరు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి ఆకు వరకు రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, రైతులెవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. ఎవరో వచ్చి చెప్పే మాయ మాలు రైతులు నమ్మవద్దని కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వేలేటి నరసింహం, రమణయ్య, వడ్లమూడి రామకృష్ణ, అత్తంటి శ్రీహరి నాయుడు, బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## ఎన్ఎసిఐఎన్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి



**విజయవాడ.మే30,ప్రభాతవార్తప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను శుక్రవారం కలుసుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా పాలసముద్రం ఎన్ఏసిఐఎన్ కేంద్రం ఏర్పాటు, విస్తరణకు కృషి చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కలిసి కృతజ్ఞతలు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి. తెలిపారు. భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక శిక్షణా సంస్థలలో ఒకటైన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీ సత్యసాయి జిల్లా, పాలసముద్రం వంటి వెనుకబడి ప్రాంతంలో స్థాపించడం ఎంతో గర్వకారణమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గారు పేర్కొన్నారుఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 729 కోట్ల మేర నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శిక్షణా కేంద్రాల్లో అతిపెద్దదిగా నిలిచిందని అన్నారు. మొదటిసారిగా ప్రపంచ నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డు ఉన్నత ప్రమాణాలతో కూడిన సంస్థగా దీనికి గుర్తింపు లభించడం దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ గొప్ప అవకాశం కోసం నిరంతరం కృషి చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారిని ఆయన న్యూఢిల్లీలోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, తన అభినందనలు మరియు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో ఇటువంటి ప్రఖ్యాత శిక్షణా సంస్థలు ఏర్పాటు కావడం వల్ల స్థానిక యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, మరియు ఆర్థికాభివృద్ధి కలుగుతుంది.

ఇలాంటి దూరదృష్టితో పనిచేస్తున్న నిర్మలా సీతారామన్ గారికి నా కృతజ్ఞతలు. అలాగే త్వరలో ఈ సంస్థ పర్యటనకు రావాలని మంత్రి గారిని కోరినట్టు తెలిపారు. దీనికి మంత్రి గారు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యార్థుల కోసం ఒక కేంద్రీయ విద్యా సంస్థ మంజూరు చేయడం, అలాగే ఈ ప్రాంతంలో ఇతర ప్రాజెక్టులకు అత్యధికంగా నిధులు కేటాయించడం రాయలసీమ పట్ల ఆర్థిక మంత్రి గారికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టంగా తెలియజేస్తుంది అని పేర్కొన్నారు.

# చదువుతోపాటు సంస్కారం చాలా అవసరం: జెడి లక్ష్మీనారాయణ




విద్యార్థులకు ప్రోత్సావాక బహుమతులు అందజేస్తున్న సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ

**అనంతపురం, మే 30 ప్రభాతవార్త బ్యూరో** నేటి పోటీ ప్రపంచంలో చదువుతోపాటు సంస్కారం, వినయం చాలా అవసరం అని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. విద్యార్థులకు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులది. విద్యార్థులు బాగా చదివి మన దేశానికి సేవ చేయాలన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏపీఎస్ఎఫ్, ఇన్స్‌ఫైర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘనంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదో తరగతి 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు కులాల మతాలకు అతీతంగా అందజేయడం చాలా సంతోషమన్నారు. దాదాపు 390 మంది విద్యార్థులకు ఈ ప్రతిభా అవార్డ్స్ అందుకోవడం, అందజేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు శాలువాతో సత్కరించి మెమొంటో పాటు సర్టిఫికెట్ అందజేసి ఒక మొక్కను కూడా బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణతో పాటు ఏపీ ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, ఏఎస్పి మల్లికార్జున వర్మ, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఎండ్లూరి ప్రభాకర్, సుంకు వేణుగోపాల్, శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ తోట శరత్‌చంద్ర, తేజశ్వర్ రెడ్డి, భవాని రవికుమార్, గిరిధర్, ప్రసాద్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంధ్యామూర్తి శిష్య బృందంచే కూచిపూడి భరతనాట్యం చేయడం జరిగింది. కళాకారుడు తరిమెల రాజు బృందం విద్య గురించి పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

# పనులు నత్తనడక సాగడంపై మంత్రి నిమ్మల సీరియస్, ఏజెన్సీకి నోటీసులు జారీ

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** గతంలో బుడమేరు వరదకు పడిన మూడు గండ్లను కలుపుతూ నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు నత్తనడక సాగడంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు సార్లు స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి, సీజన్ మొదలయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పనులు నెమ్మదించడంతో ఏజెన్సీకి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, సిఈ సుగుణాకరరావులతో కలసి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించార. గతేడాది వచ్చిన బుడమేరు వరదల వల్ల విజయవాడ తీవ్రముంపుకు గురైందని, ఆగండ్లను పూడ్చడానికి గట్లపైనే ఉండి రాత్రింభవళ్ళు పనిచేశామని, స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం పది రోజులు బస్సులోనే ఉండి పర్యవేక్షించారని గుర్తు చేశారు. గతంలో కూడా పులివాగుకు వరదలు వచ్చిన సమయంలో ఇదే ప్రాంతంలో పలు మార్లు గండ్లుపడ్డాయని అధికారులు, స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం గతంలో పడిన మూడు గండ్లను కలుపుతూ శాశ్వతప్రాతిపదికన సిసి వాల్ నిర్మాణం కొరకు 23 కోట్ల రూపాయల అగ్రిమెంట్ వాల్యూతో టెండర్లు కూడా పిలిచి పనులు కూడా చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. ఐతే పనులు నెమ్మదిగా సాగుతుండటం, సరిపడినంత మెషినరీగానీ, సిబ్బంది గానీ లేకపోవడంతో ఏజెన్సీ, అధికారులపై మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.06.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం #13-1-190, Pappula Kondayya street, First floor, Balaram Complex, Opp. Venkatasai book Stal, Jangareddygudem, Eluru District AP - 534447.వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
Jangareddygudem Arvog : JANG-84334, JANG-82894, JANG-42485, JANG-81165, JANG-91300.
For More Details, Please Contact : Katepalli Mohan Pavan Sai Kishor, Mob. : 9550365550
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.06.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం Kapileswarapuram Road, Ground Floor, 19-1-13, Ravulapalem Road, Mandapeta, Konaseema, Andhra Pradesh - 533308. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
MANDATPETA ARVOG F : MAND-50193, MAND-73880, MAND-98875, MAND-54860, MAND-81882, MAND-84129, MAND-03005, MAND-18384.
For More Details, Please Contact : JOGESWARARAO NAVARA, Mobile : 7416735560
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

BAJAJ FINSERV
**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-06-25) అక్కయ్యపాలెం జీఎల్; PI90SGL11378232, 11588571, 11710981, 11743601, 11764338, 11765239, 11803740, 11801017. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; PBV8SGL11364508, 11376492, 11497062, 11496011, 11588401, 11605099, 11687953, 11689942, 11725553, 11803429. అనంతపూర్ కల్యాణ్‌దుర్గ్ రోడ్ I; PIV9SGL11197632, 11428177, 11440210, 11564421, 11578664. అనంతపూర్ సుభాష్ రోడ్ I; PGA7SGL11410860, 11488293, 11488813, 11566122, 11599036, 11684015. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కల్ I; PJU6SGL11661613, 11687488, 11768044, 11767553. భీమవరం భీమవరం జీఎల్; PEG7SGL11664058, 11766680. బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I; PKI4SGL11417706, 11441501, 11500517, 11555365, 11567209, 11569995. చిరాల సంత బజార్ I; PEJ9SGL11482895, 11497504, 11497729, 11632480, 11684448, 11784826. (12-06-25): దాబాగార్డెన్స్ జీఎల్; PI55SGL11414165. ద్వారకానగర్ జీఎల్; PI52SGL11473086, 11510915, 11580543, 11743451, 11773767. ఏలూరు వసంత మహల్ స్ట్రీట్ జీఎల్; PEG8SGL11127627. గుడివాడ బిజిఎల్; P563SGL6282590, 11533468, 11664114. గూడూర్; P5N7SGL10115490, 10940907, 11077555. హెచ్‌బీ కాలనీ జీఎల్; PI58SGL11707710. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; PEG4SGL11412774, 11564333, 11707519, 11726884, 11721959, 11770085, 11775761, 11772453. కదిరి ఎన్‌టీఆర్ సర్కల్ I; PIW8SGL11632720. (13-06-25) కంచర పాలెం జీఎల్; PI54SGL11401210, 11554457, 11659506, 11793255. కొత్తపేట గుంటూర్; P73FSGL11528637. కూర్మన్నపాలెం జీఎల్; PI57SGL11381841, 11401698, 11396839, 11478471, 11553214, 11579642, 11637479, 11741272. మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కల్ I; PEG6SGL11134598, 11461831, 11583764, 11704755, 11723816. మధురవాడ జీఎల్; PI93SGL11513632, 11583807, 11740762, 11749931, 11773916. వహార్కాపూర్; PW03SGL10853131. మంత్రిపాలెం జీఎల్; PI94SGL11513264. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; PEO1SGL11744460, 11802106. (16-06-25) నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; PEO2SGL11376023, 11446074, 11459300, 11585862, 11624627, 11707957, 11790857, 11801098, 11801282. నర్సీపట్నం మైన్ రోడ్ I; PIW7SGL11512883, 11699492, 11714394, 11743523, 11780287. నెల్లూర్ బీజీఎల్; P468SGL11618244, 11767348, 11789127. నెల్లూర్ జీఎల్; P19ISGL11378636. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్; PXB4SGL11442012, 11458737, 11461489, 11470045, 11468742, 11469659, 11579659, 11636089, 11636004, 11684762. నెల్లూర్ వేదయపాలెం జీఎల్; PXB5SGL11446919, 11447486, 11588346, 11586193, 11713138, 11707810, 11769538. కొత్త గాజువాక జీఎల్; PI53SGL11393128, 11416033, 11418176, 11483294, 11550519, 11772107, 11769914. పాత గాజువాక జీఎల్; PB47SGL11416217, 11409607, 11553584. (17-06-25) ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; PEJ8SGL11529917, 11530466. పెద్దవాల్తేర్ జీఎల్; PI56SGL11480974, 11552974, 11637072, 11660950, 11729974, 11769503, 11763951, 11805746. పెందుర్తి జీఎల్; PI92SGL11377264, 11384698, 11393501, 11460077, 11501316, 11515031, 11550437, 11551697, 11549202, 11658415, 11653829, 11660323, 11658178, 11660623, 11708074, 11747292, 11747507, 11743146, 11790931, 11788891, 11788483, 11800240. పీలేరు కడప రోడ్ జీఎల్; PEG3SGL11558558, 11580528, 11587074, 11598730, 11635990, 11707253, 11801581, 11799426. రైల్వేకోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PGC5SGL11417292, 11461454, 11564176, 11580923, 11589038, 11656487, 11661505, 11786893, 11786402, 11786609. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; PBW3SGL11660532. రవీంద్ర నగర్ జీఎల్; PI95SGL11374805, 11426501, 11519473, 11521569, 11604810, 11616671, 11637185, 11707652, 11729832, 11742190, 11773502. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; PBW4SGL11385271, 11376453, 11443608, 11510229, 11570660, 11582601, 11588020, 11635920, 11635998, 11693940, 11686432, 11761993, 11791564. (18-06-25): శ్రీకాకుళం రామలక్ష్మణ జంక్షన్ జీఎల్; PBW5SGL11510080. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; PBW6SGL11415800, 11413265, 11707715. సూళ్లూర్‌పేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PBW7SGL11382450, 11381507, 11401681, 11730914, 11794276, 11802411. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; PBW8SGL11402816, 11430650, 11458924, 11504277, 11583293, 11596103, 11612656, 11724887, 11765325, 11804333. తగరపువలస భీమిలి రోడ్ I; PIW6SGL11445713, 11529152. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL11204878, 11358134, 11439108, 11585198, 11770418, 11770939, 11803242. తిరుపతి బీజీఎల్; P442SGL11380728, 11459816, 11459849, 11459735, 11459561, 11568469, 11658150, 11692983, 11804603, 11804198. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL11383299, 11532724, 11772934. (19-06-25): తిరుపతి తిలక్ రోడ్ జీఎల్; PMB9SGL 11769059. తుని సినిమా రోడ్ జీఎల్; PBW9SGL11473050, 11558152. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలోనీ జీఎల్; PGH4SGL11637421, 11802028. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9SGL11185473, 11381906, 11395476, 11685065. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL11439857, 11533706, 11695152, 11694618, 11723864. విజయవాడ ఎలూరు రోడ్ జీఎల్; PMB2SGL11290616, 11483673, 11483787, 11608878, 11801958. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL11696329. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL11460005, 11531883. (20-06-25) విజయవాడ లబ్బీపేట్ జీఎల్; PGA8SGL11537405, 11750900. విజయవాడ పన్ టౌన్ జీఎల్; PMB3SGL11425577, 11431581, 11467805, 11473992, 11482440, 11479921, 11765649. విజయవాడ రామవరప్పాడు జీఎల్; PMB5SGL11707039. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL11499449. వైజాగ్ బీజీఎల్; P408SGL11396627, 11729273, 11783752, 11799383. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91SGL11398342, 11503245, 11548903, 11634193, 11657331, 11746399. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; PBX1SGL10989129, 11392584, 11461832, 11579711. విజయనగరం ఎంజీ రోడ్ జీఎల్; PCZ4SGL11227577, 11481542, 11597202, 11684915.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్లు లెక్క.

-జాన్సన్

# అధిక ఫీజులపై అదుపేది?

ఊదురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వం నిర్ణయించి ఫీజుల కంటేఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. కానీ ఇవేమీ పట్టనట్టు తమను ఏమీ చేయలేవన్నట్టుగా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. నూతన విద్యాసంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే ఈ వసూళ్ల కార్యక్రమం జోరందనుకున్నది. కొన్ని యాజమాన్యాలు అయితే గత యేడాది కన్నా ఈ యేడాది రెట్టింపు చేశారు. మరికొన్ని చోట్ల రెండు, మూడు రెట్లు పెంచిన సంస్థలు కూడా ఉన్నాయి. ఈ దోపిడీ ఎల్‌కెజి నుంచే ఆరంభం అవుతున్నది. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి ఆర్థికస్తోమతను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రసీదు ఇస్తూ చట్టానికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు కొందరు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇది కొత్తగా వచ్చింది కాదు. ప్రతియేడాది జరుగుతున్నదే. సంబంధిత అధికారులు చర్చలు జరిపి కొన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నా ఈ ఫీజుల దోపిడీని అదుపు చేయలేకపోతున్నారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ ఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టంకానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నారు. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల మోత పెరిగిపోయింది. ఇందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధన భారం మోయలేనంతగా పెరుగుతున్నది. ఈ విద్యా వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో ఉంది. రానురాను పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. గతంలో ప్రైవేట్ ఆధ్వర్యంలో నడిచే బడులు సామాజిక బాధ్యతగా భావించి నడిచేవి. అప్పట్లో వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపార ధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీ లేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్ ల్యాబ్, ఆటస్థలాలు, గ్రంథాలయాలు వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా లేకపోయినా పట్టించుకోవడం లేదు. ఇదంతా ఒక్కఎత్తైతే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీ లేదు. వాటిల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంటుంది. పాఠశాలలు మూసివేస్తే వారు ఇచ్చే బదలీ సర్టిఫికేట్ ఎందుకూ పనికిరావు. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కావు. బాహాటంగా, పెద్దపెద్ద బోర్డులు పెట్టి, ప్రకటనలు ఇచ్చి, ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి, మెప్పించి తమ పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలాఅక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. యేడాదికోసారి గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చి దాంతో తమ బాధ్యత తీరినట్లు చేతులు దులుపుకుంటున్నారు. వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేకపోతున్నారో అర్థంకాదు. ఇక ఉన్నత విద్య పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్నిప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్‌కు రెండేళ్లకు పదిలక్షల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇప్పటికే లక్షలాది మంది ఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఎన్నో కాలేజీలు విద్యార్థులు లేక మూతపడ్డాయి. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అక్కడి తలుపులు కూడా మూసుకుపోయినట్లే చెప్పొచ్చు. ఎంతోమంది అమెరికా నుండి తిరుగు ప్రయాణం పట్టారు. అక్కడి పరిస్థితులు ఏమాత్రం బాగాలేకపోవడంతో అటు చదువు కొనసాగించలేక, చిన్నాచితక ఉద్యోగాలు చేసుకునే అవకాశాలు కనుమరుగు కావడంతో వెనుతిరగక తప్పడం లేదు. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మెడికల్ సీటు కోటి రూపాయల వరకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక మెడికల్‌లో పిజి సీటు రెండు నుంచి నాలుగు కోట్లకుపైగా పలుకుతున్నాయి. అంతా బహిరంగమే. దీని గురించి పాలకులకు తెలియంది ఏమీ లేదు. చదివిన, చదువుకుంటున్న వారిని ఎవరిని అడిగినా కథలుకథలుగా చెప్పుకుంటారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థలను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలకు పదునుపెట్టాలి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి.

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

నువ్వీ కార్యం సాధించలేవు అని అందరూ అన్న పనిని నిర్వహించడమే మనిషి జీవితంలో గొప్ప ఆనందం.



వాల్ట్ బెగెహాట్

# ప్రజావాక్కు



### ఉపాధ్యాయులను బాధ్యులు చేయడం తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవతరగతి పరీక్షల మూల్యాంకనంపొరపాట్లు చేసినందున అన్నమయ్య జిల్లాలో ఇద్దరు టీచర్లును, నెల్లూరు జిల్లాలో ఇద్దరు టీచర్లును విద్యా శాఖ అధికారులు సస్పెండ్ చేసినట్లుతెలుస్తోంది. పదవ తరగతి పరీక్షలు మూల్యాంకనంలో జరిగిన తప్పులను సరిచేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయులను బాధ్యులు చేసింది. వాస్తవానికి స్పాట్ వాల్యుయేషన్ నిబంధనలు పాటిస్తూ ఒకరోజులో అసిస్టెంట్ ఎగ్జామినర్ ఎన్నిపేపర్స్ ఒత్తిడిలేకుండా దిద్దగలడో పరిగణలోకి తీసుకోవాలి. కానీ ప్రభుత్వం పదవతరగతి ఫలితాలను శరవేగంగా విడుదలచేసేందుకు పరీక్షల మూల్యాంకన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై విపరీతమైన ఒత్తిడి పెట్టడం జరుగుతోంది. నిబంధనల మేర మూల్యాంకనం జరపాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడిలేని మూల్యాంకనం ప్రతీ సంవత్సరం జరగాలని డిమాండ్ చేస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### 'కోటా'లోనే ఎందుకు విద్యార్థుల ఆత్మహత్యలు?

**ప్రవేశపరీక్షల** శిక్షణకు కేంద్రంగా ఉన్న రాజస్థాన్ రాష్ట్రంలోని 'కోటా' నగరంలో విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకర రీతిలో పెరిగిపోతుండటం పై సుప్రీంకోర్టు ఈ మధ్యనే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 2023 సంవత్సరంలో నగరంలో 26 మంది విద్యార్థులు ఆత్మహత్యలు, 2025లో ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ భయంకర సంఖ్య జాతీయస్థాయిలో ఆందోళన రేకెత్తిస్తోంది. తక్షణమే కోటాలో ఆత్మహత్యలను నిరోధించడానికి వ్యవస్థాగత విద్యాసంస్కరణలు చేపట్టాలి. అలాగే ఆ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు తక్షణ పటిష్ట చర్యలు చేపట్టి బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### గురుకులాలలో ఇంటర్మీడియేట్ కోర్సులు

వచ్చే విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీమైనారిటీ గురుకులాలలో తప్పనిసరిగా ఇంటర్మీడియట్ స్థాయిలో అన్ని కోర్సులు ఎంపీసీ, బైపిసి, హెచ్ ఈసి, సిజిసి, ఎంఇసి అన్నికోర్సులను ప్రవేశపెట్టాలి. హిస్టరీ, సివిక్స్, కామర్స్ వంటి కోర్సులను కూడా తప్పనిసరిగా ప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### పోలికలు మంచిది కాదు

**ఇందిరాగాంధీ**, నరేంద్ర మోడీల మధ్య ఎవరు గొప్ప అనే సంవాదం ఈ మధ్యతరచుగా పేపర్లలో వ్యాసాలు, సభలలో ఉపన్యాసాలు దర్శన మిస్తున్నాయి. గతంలో జరిగిన ఐదు యుద్ధాల్లోనూ పాకిస్థాన్ భారత్‌చేతిలో చిత్తుగా ఓడిపోయింది. అప్పటి ప్రధానులైన జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, వాజ్ పేయి, ఇప్పటి నరేంద్రమోడి ఆచి తూచి వ్యవహరించి భారత్‌కు విజయబాటలు వేసారు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాప్రభుత్వమని దేశ విదేశీ నాయకులు కీర్తిస్తున్నారు. పాకిస్థాన్‌మీద చేసిన సర్జికల్‌స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్‌ల పర్యవసానంతో మోడీప్రతిష్ట ప్రపంచంలో పైస్థాయికి చేర్చింది. ఇద్దరిమధ్య పోలికలు తీసుకురావడం మంచిది కాదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పరిస్థితిని చక్కదిద్దాలి

హైడ్రా కొన్ని దూకుడుగా చేసినా కొన్ని కొన్ని సందర్భాలలో కొంచెం ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యంగా చెరువులను ఆశాంతము ఆక్రమణ నిర్మితాలైన కళాశాలల విషయంలో ఎకనామిక్ ఇయర్స్ దృష్టిలో పెట్టుకొని సమయము ఇవ్వడము అభినందించవలిసిన విషయమే. అలాగేప్రభుత్వం ఫుటపత్‌లపై ఇష్టారాజ్యంగా షాపులు పెట్టి పాదచారులకు ఎంత ఇబ్బందికరమో, కార్లలో నిత్యంతిరిగే అధికారులకు తెలియదు. ట్రాఫిక్ పోలీసులు పాపం వింత చూసే మనుషుల్లాగే ఉంటున్నారు. లోకల్ ఇన్ఫ్లుయెన్స్‌కీ బై చెప్పి ఈ పరిస్థితిని చక్కదిద్దకపోతే ప్రమాదాలు తప్పవు.

- గర్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### విద్యుత్ ఛార్జీల వివరాలు

మన రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల బిల్లులో ప్రధానంగా వినియోగం అయిన యూనిట్ల ప్రకారం వినియోగ ఛార్జీ ఉంటుంది. దానిపై కస్టమర్ ఛార్జీ, పన్ను, సర్చర్జీ, వగైరా ఉండొచ్చు. ఇది కాక కోడ్‌లో ఉంటూ అదనంగా ఏమి ఊహించలేని ఛార్జీలు కలిపి బిల్లు చాలాఎక్కువగా ఉంటున్నది. కంప్యూటర్‌లో వివరం రానప్పుడు, దానిసూచీ బిల్లు వెనుక నోట్‌లో ఉంటే తెలుస్తుంది. కార్యాలయంలో అవి గతం వినియోగంపై ఛార్జీలు అని చెప్తున్నారు. కొన్ని బిల్లులు మెషిన్‌లోబిల్లు రాలేదని కన్స్యూమర్ ఎప్ ద్వారా చూసి కట్టమని చెప్తున్నారు. కనీసం యూనిట్ల సంఖ్య అయిన తెలియనప్పుడు అమోంట్‌నీ ఎవరూ ఊహించలేరు. మరి బిల్లు సకాలంలో చెల్లించే ముందే నివృత్తి కావాలి.

-బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎంతకాలం ఈ వాచావాత్సల్యం?

**కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో రైతులు పెడుతున్న ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకాని నిగూఢరహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్‌సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ 'సేన్' కమిటీ సూచనల మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. మద్దతు ధర నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే.**

దామెర్ల సాయిబాబ

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడప దాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నాయి. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతి చేత వాసవి చేతన్... అరయంగ కర్ణుడీల్గె ఆరువ్వురి చేతన్ అన్నట్లు రైతుల ఈ దుస్థితికి ఎంతో మంది మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ రైతులపట్ల పగబట్టి పంతం పూని, దెబ్బ మీద దెబ్బ కొడుతున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో అన్నదాతలు అల్లాడిపోతున్నారు. ఈసారి ఖరీఫ్ సీజన్‌పై అకాల వర్షాలు, వడగండ్ల వానలు విరుచుకుపడ్డాయి. పండించిన పంటలు అమ్ముకోవడంలో రైతులు పడిన, పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలో పాలకులు తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇస్తున్న ఆదేశాలు కిందిస్థాయిలో అమలు జరగడం లేదనే చెప్పొచ్చు. రైతులకు చేయూతనిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం క్వింటాలుకు ఐదువందల రూపాయలు బోనస్ ప్రకటించింది. మార్కెట్లో ఈసారి రెండువేలకు మించి ధర లేకపోవడంతో రైతుల్లో అధికశాతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకువస్తున్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన రూ. 2,300తోపాటు ఐదు వందల బోనస్‌తో క్వింటాలుకు రూ.2,800 వస్తుండడంతో రైతులకు కొంత ఊరట లభిస్తున్నది. అయితే ధాన్యం కొనుగోలు దగ్గర రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. గత రెండు నెలల నుంచి కురుస్తున్న అకాల వర్షాలు వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన తర్వాత కూడా కళ్లముందే నీటిపాలవుతుంటే నిస్సహాయంగా చూస్తున్న అన్నదాతల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. కొన్ని కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం ఉండదు. ధాన్యపు రాశులకు రక్షణ ఉండదు. ఒకపక్క ప్రభుత్వం ఒక్క నిముషం కూడా ఆలస్యం చేయకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రకటనలు ఇస్తుంటే కిందిస్థాయిలో ఒక్కరోజు కాదు, రెండు రోజులు కాదు వారాల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. వర్షం వస్తే నానిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తమ ధాన్యాన్ని సత్వరం కొనుగోలు చేయాలంటూ రోడ్లమీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. విక్రయించడంలోనే కాదు విత్తే దగ్గర నుంచి రైతులు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. ఎరువులు, గిట్టుబాటు ధర, అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో అందించాలి. ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ యేడాది రెండు వారాలముందే నైరుతిరుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. తెలుగురాష్ట్రాలను తాకాయి. అటు ధాన్యాన్ని అమ్ముకోవడం ఒక సమస్య అయితే ఇప్పుడు విత్తనాలు, ఎరువులతో సాగుకు సమాయత్తం కావాల్సిన తరుణం. గత మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ముందస్తు వానలు రావడంతో అందుకు అనుగుణంగా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేయాలని, అలాగే సాగుకు ముందస్తు ప్రణాళికతో అడుగులు వేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. అలాగే నకిలీ విక్రేతలపై కొరడాలు ఝుళిపించాలని, ఏ పరిస్థితుల్లోనూ నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా కాకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడే కాదు గతంలో ఉన్న పాలకులు కూడా ఇలాగే ఎన్నో హెచ్చరికలు, ఆదేశాలు ఇచ్చారు. వందలాది క్వింటాళ్ల నకిలీ, నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు పట్టుబడ్డాయి. కొందరిని జైళ్లకు పంపించారు. అయినా ఇది ఆగడం లేదు. అంతేకాదు రెండేళ్ల క్రితం తెలంగాణ హైకోర్టు కూడా ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విత్తనాల కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సివస్తుందని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదంటూ అందిన ఒక లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై అప్పటి ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవసాయరంగ కార్యదర్శి, రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌తోపాటు మరి కొందరు ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చింది. అప్పట్లో కొంత కలకలం రేపి చర్యలు చేపట్టారు. ఆ తర్వాత మామూలే. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తల తాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చేసమయంలో అవి నాసిరకమో? నకిలీవని తేలితే రైతు కుప్పకూలిపోతున్నాడు. మళ్లీ పెట్టుబడికి డబ్బు తెచ్చే మార్గం లేక, మరో తోవలేక, ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకోలేక అన్నదాతలు బలవర్మణాలకు గురవుతున్నారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు దేశంలో వేలాది మందిని నేల తల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఇప్పుడు ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత ప్రారంభం కాలేదు. మొన్న పొగాకు రైతులు, నిన్నపత్తి రైతులు, మిర్చి రైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్ని రకాల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. వాస్తవంగా ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షిస్తే తప్పవిత్తనాల అక్రమ వ్యాపారం బయటపడే అవకాశం లేదు. ఆ మేరకు ప్రయోగశాలలు లేకపోవడమో, అవినీతి చోటుచేసుకోవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు అదుపు తప్పిపోతున్నాయి. ఇక కేంద్రప్రభుత్వం మొన్న బుధవారం వరితోసహా పధ్నాలుగు పంటలకు మద్దతు ధర ప్రకటించింది. ఇదిసాగులో పెరిగిన పెట్టుబడులకుఏమాత్రం అనుగుణంగా లేదని రైతులు పెదవి విరుస్తున్నారు. వరి పంటకు కేవలం అరవైతొమ్మిది రూపాయలు పెంచారు. మిగిలిన పంటల విషయంలో కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈమద్దతు ధర ఏమాత్రం గిట్టుబాటు కావడంలేదు. కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో రైతులు పెడుతున్న ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకాని నిగూఢరహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్‌సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా'కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ 'సేన్' కమిటీ సూచనల మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటుచేశారు. మద్దతు ధర నిర్ణయించడంలోకీలకపాత్ర వహించేది ఈ కమిషనే. ఏదిఏమైనా విధానాలు అమలులో ఉన్న లోపాలకారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. ఖర్చుపెరిగి, రాబడితగ్గి అన్నదాతలు అప్పులపాలైపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని, గ్రామస్వరాజ్యం సాధించిన రోజే స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసినప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఇప్పుడు రైతులకు కావాల్సింది వాచావాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికున్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

## ఒక్క మాట

# ఉద్యమకారుల త్యాగాలు గుర్తించాలి

ప్రొ. ననుమాస స్వామి

పోరాటమే శ్వాసగా సాధించిన తెలంగాణ నిత్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుంది. విద్యార్థుల బలిదానాల వల్ల, ఉద్యమకారుల త్యాగాల వల్ల ఏర్పడిందే తెలంగాణ రాష్ట్రం. 60 ఏళ్లుగా కంటున్న తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కల 2014లో నెరవేరింది. 2025 జూన్ 2 నాడు యావత్ తెలంగాణ ప్రజలు రాష్ట్రావతరణ పండుగ జరుపు కొనే శుభ సమయమిది. ఇప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా నెరవేరకుండానే మిగిలి ఉన్నాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారతీయులందరూ సంతోష పడ్డట్టుగానే తెలంగాణ ప్రజలు మా రాజ్యం మాకు వచ్చిందని సంతోష పడ్డారు. రాజకీయ పార్టీల పాలన ఎలా ఉన్నప్పటికీ దేశభక్తి ప్రధానంగా సాగినవిధంగానే స్వరాష్ట్రంలోనూ ప్రజలు సాగుతూ వచ్చారు. చూస్తుండగానే దశాబ్ద కాలం గడిచి పోయింది. తొలుత ఒక పార్టీ, మలిత ఒక పార్టీలకు తప్ప తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అమరుల త్యాగాలకు సరియైన న్యాయం జరగలేదు. ఉద్యమకారుల పెన్షన్లు, స్థలాలహామీలు అటకెక్కాయి. తెలంగాణ అమరుల త్యాగాల స్ఫూర్తి, చరిత్రకు అద్దం పట్టే స్మారక భవనం నిరుపయోగంగా ఉంది. 'నానాటికి తీసికట్టు నాగంబొట్టు' నానుడిని జ్ఞాపకం తెప్పిస్తున్నాయి. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుమీద ఇచ్చిన భగవద్గీత లాంటి ఎన్నికల ప్రణాళికలో, తెలంగాణ ఏర్పడాలని సమైక్య రాష్ట్రంలో తొలి, మలి దశ ఉద్యమంలో పోరాడిన యోధుల త్యాగాలను గుర్తించి వారికి గౌరవ వేతనం ఇస్తామని, ఇంటి స్థలం 250 గజాల ఇస్తామని స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రాణాలకు తెగించి పోరాడిన తొలిమలి తెలంగాణ ఉద్యమకారుల అనంత త్యాగాలపై పాలకులు చూపుతున్న వివక్షతను మండలిలో, అసెంబ్లీలోనూ ప్రజా ప్రతినిధులు కొందరు లేవనెత్తారు. పాలకులు ఇప్పటికైనా ఉద్యమకారుల త్యాగాలను గుర్తించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 1969 ఉద్యమకారుల నాయకుడొకరు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని 2015లో కల్సి జైలుపాలైన ఉద్యమకారులకు పెన్షన్లను ఇవ్వాలని కోరారు. ఆయన భూరి మనస్సుతో నూతన తెలంగాణ రెండో అవతరణ(2016) దినోత్సవ వేడుకల్లో 100మంది ఉద్యమకారులకు పెన్షన్ అమలుకు ఒక జాబితా తయారుచేసి ప్రకటించబోయారు. నకిలీ ఉద్యమకారులు ఆ పెన్షన్ జాబితాను వేడుకల సభలోనేతీవ్రంగా అడ్డుకొన్నారు. అంతేగాదు సభ రసాభాసమవుతుందని ముఖ్యమంత్రి ముందే గ్రహించి రాష్ట్రగవర్నర్ మాట్లాడ్డం ఆపగానే తాను ప్రసం గించకుండానే ఆ వేదిక దిగిపోయిన దుర్గతి పట్టింది. అంతే ఆనాటి నుండి ఏ ముఖ్యమంత్రి వచ్చినా ఉద్యమకారుల పెన్షన్ల ఊసేఎత్తలేదు. ఉద్యమకారుల త్యాగాలవల్లే రాష్ట్రం ఏర్పడిందని పెన్షన్లు వారి హక్కు అంటూ అదివారికి గౌరవ వేతనమని కోర్టుచెప్పిన విషయం విస్మరించొద్దు. సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించిన 278 మంది ఉద్యమకారులు ఇటీవల తెలంగాణ హైకోర్టు నుండి పెన్షన్ అర్హత సంపాదించారు. వారి పెన్షన్ల కోసం ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్య మంత్రికి లేఖలురాశారు. ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రెటరీ ఆదేశాలతో ప్రిన్స్ ఫల్ సెక్రటరీరెవిన్యూ శాఖ వారు పెన్షన్ పాలసీ రూపొందించేందుకు అనుమతి ఇవ్వాలిందిగా రెవిన్యూ మంత్రికి రాశారు. ముఖ్యమంత్రి గుర్తింపు పొందిన తొలి ఉద్యమకారులకు 2025 జూన్ 2 నాడు తెలంగాణ 11వ అవతరణోత్సవాన్ని పురస్కరించుకొని పెన్షన్లని ప్రకటిస్తే ప్రతిష్టాత్మకంగా ఉంటుంది. ●

# పొగాకు ఉత్పత్తులను నిషేధించలేమా?

డి. మోహన రావు

రెండువేల ఇరవైఐదులో మనం నిలబడి ఉన్న ఈ తరుణంలో, మన సమాజం ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన, నిశ్శబ్ద హంతకులలో పొగాకు వినియోగం ఒకటి. పొగాకు కోరల్లో చిక్కుకుని వేలాదిమంది మరణిస్తున్నారు. ఆకర్షణీయమైన ప్యాకింగ్లతో, రకరకాల రుచులతో యువతను పొగాకు ఉత్పత్తులకు ఆకర్షించేటట్లు పరిశ్రమలు చేస్తున్నాయి. పొగాకు, నికోటిన్ ఉత్పత్తులపై పరిశ్రమ వ్యూహాలను, మత్తెక్కించే మాయమాటలతో చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, పొగాకు పరిశ్రమ మన భవిష్యత్తును, ముఖ్యంగా యువతను, ఎలా తమ వ్యూహాలతో వలలో వేసుకుంటుందో తెలియజేయాలి. రుచికరమైన ప్లేవర్లు, ఆకర్షణీయమైన డిజైన్లతో పిల్లలను, యువతను ఎలా ఆకర్షిస్తున్నారో మనం తెలుసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ టొబాకో ట్రెండ్స్ రిపోర్ట్ 2000-2030 (2024) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ 125 కోట్ల మందికి పైగా పొగాకును వినియోగిస్తున్నారు. ఇది ప్రతి ఐదుగురిలో ఒకరు పొగాకును వాడుతున్నారని స్పష్టం చేస్తోంది. 2000లో వయోజన జనాభాలో మూడింట ఒక వంతు పొగాకు వాడుతుండగా, 2022 నాటికి ఈ సంఖ్య ఐదింట ఒక వంతుకు తగ్గింది. తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో పొగాకు వినియోగం వేగంగా తగ్గుతున్నప్పటికీ, ఆగ్నేయాసియా ప్రాంతంలో అత్యధికంగా 26.5శాతం పొగాకు వినియోగదారులున్నారు. ఆ తర్వాత యూరోపియన్ ప్రాంతం (25.3శాతం)తో, 2030 నాటికి యూరోపియన్ ప్రాంతంలోనే అత్యధిక రేట్లు ఉంటాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా. 2025 నాటికి పొగాకు వినియోగంలో 30శాతం తగ్గింపు అనే ప్రపంచలక్ష్యాన్ని మనం చేరుకోలేదని, కేవలం 25శాతం తగ్గుదల మాత్రమే ఉంటుందని అంచనా. మరీ ఆందోళనకరమైన విషయమేమిటంటే యువతను ఎలావలలో వేసుకుంటున్నారు అనే పరిశోధన చేసింది. దీని ప్రకారం 3.9కోట్ల మంది 13నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సున్న పిల్లలు పొగాకును ఉపయోగిస్తున్నారు. ఇది పరిశ్రమ ఆకర్షణీయమైన వ్యూహాలకు నిదర్శనం. 2025 నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాజా అంచనాలు హెచ్చరిస్తున్నాయి, ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని పొగాకు పరిశ్రమ అనుసరిస్తున్న మార్కెటింగ్ వ్యూహాల వల ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 80 లక్షల మంది పొగాకు కారణంగా మరణిస్తున్నారు. ఇందులో 70 లక్షల మందికి పైగా ప్రత్యక్ష పొగాకు వాడకం వల్ల, సుమారు 13 లక్షల మంది సెకండ్‌హ్యాండ్ పొగాకుకు గురికావడం వల్ల మరణిస్తున్నారు. ఈ మరణాలలో 80 శాతం అల్ప, మధ్య ఆదాయ దేశాలలోనే సంభవిస్తున్నాయి. ఇది పేదరికం ఆరోగ్య అసమానతలకు అద్దం పడుతోంది. పొగత్రాగే వారికి దగ్గరగా ఉండేవారు పీల్చే





'సెకండ్ హ్యాండ్ పొగ' కూడా అంతే ప్రమాదకరం. దీని వలన ఏటా ప్రపంచవ్యాప్తంగా 13లక్షల మంది మరణిస్తున్నారు. ఈ సెకండ్‌హ్యాండ్ పొగాకుకు గురై ఏడాదికి అరవై ఐదు వేలమంది పిల్లలు మరణిస్తున్నారు, ఇది మన నిర్లక్ష్యానికి నిదర్శనం. నివేదికల ప్రకారం, 2025 నాటికి ఈ సంఖ్యలు పెద్దగా తగ్గలేదు, ఎందుకంటే బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగడం ఇంకా కొనసాగుతోంది. అమాయ కులను విషపు కోరల్లోకి లాగుతోంది. దురదృష్టవశాత్తు, పొగాకు ఉత్పత్తి, వినియోగంలో ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉంది. దేశంలో సిగరెట్, బీడీ, చుట్ట, హుక్కాల రూపంలో పీల్చడం ద్వారా, అలాగే ఖైనీ, గుట్కా వంటి నమిలే పొగాకు రూపంలో వినియోగిస్తున్నారు. భారత ప్రభుత్వ నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ 2024 సర్వే ప్రకారం, 10నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలు రెండు కోట్ల మందికి పైగా పొగాకు వ్యసనానికి గురవుతున్నారు. ప్రతిరోజూ దాదాపు 5500 మంది కొత్తగా ఈ వ్యసనంలోకి అడుగుపెడుతున్నారు. ప్రతి ఏటా సుమారు 13.5 లక్షల మంది మరణాలకు పొగాకు కారణమవుతుంది. భారతదేశ జి.ఎ.టి.ఎస్. (గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే) ఇండియా 2 (2016-17) ప్రకారం, 15 సంవత్సరాలు పైబడిన పెద్దలలో మొత్తం పొగాకు వినియోగం 28.6శాతం (2009-10 లో 34.6శాతం నుండి తగ్గుదల)పురుషులలో ఇది 42.4శాతం కాగా, మహిళలలో 14.2శాతం. ధూమపానం వలన పది లక్షల మంది, నమలడం, పీల్చడంవంటి ఇతర మార్గాల ద్వారా 3.5 లక్షల మంది ప్రజలు చనిపోతున్నారు. గ్లోబల్ యూత్ టొబాకో సర్వే 2024 ప్రకారం, సిగరెట్ తాగే అలవాటు ప్రారంభమయ్యే సగటు వయస్సు 11.5 సంవత్సరాలు కాగా, బీడీకి 10.5 సంవత్సరాలు, పొగరాని పొగాకు వినియోగంలో 9.9 సంవత్సరాలుగా ఉంది. ఈగణాంకాలు పరిశ్రమ వ్యూహాలు ఎంతగా పని చేస్తున్నాయో, మన భవిష్యత్తును ఎలా ప్రశ్నార్థకం చేస్తున్నాయో స్పష్టం చేస్తున్నాయి. దేశంలో 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభాలో 28.6శాతం మంది పొగాకును ఉపయోగిస్తున్నారు. పొగాకు వినియోగం పల్లెలలో కంటే పట్టణాలలో ఎక్కువగా ఉంది. ఇళ్లల్లో 48.8శాతం, పనిచేసే ప్రదేశంలో 26.2శాతం, రెస్టారెంట్లలో 7.4శాతం, బస్సులు, రైళ్లలో 13.3శాతం మంది సెకండ్ హ్యాండ్ పొగాకుకు గురవుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి పీల్చేహక్కు ఉంది. పొగాకు వాడకం ద్వారా ఒక వ్యకి ఆయుః ప్రమాణం 15 సంవత్సరాలు తగ్గిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా సంభవించే క్యాన్సర్ మరణాలలో 25శాతం పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. క్యాన్సర్, క్షయ, ఆస్తమా, సిఒపిడి వంటి శ్వాసకోశ వ్యాధు లతో పాటు గుండెవ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్‌తో సహా మధు మేహం, బి.పి వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు పొగాకు వాడకం ప్రధాన కారకం. దీనిలో ఉండే నికోటిన్ అనారోగ్యం కలిగిస్తుంది. పొగాకు నమలడం వల్ల చిగుళ్ళు, దంత సమస్యలు, నోటి నుండి జీర్ణాశయం వరకూ ఉండే అవయవాల క్యాన్సర్లు, ల్యుకోప్లాకియా లాంటి వ్యాధులు వస్తాయి. పొగాకు వినియోగం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై గణనీయమైన భారాన్ని మోపుతుంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు ఉత్పాదకత కోల్పో వడం వల్ల ఏటా సుమారు 1.4 ట్రిలియన్ల నష్టం అంచనా వేయబడింది. ●

31-5Pg5.qxd:31-5Pg5.qxd 1/1/02 5:50 AM Page 1



# జెకె అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరు..!

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**జమ్ము, మే 30:** జమ్మూకశ్మీర్‌లో ప్రారంభమైన అభివృద్ధి ఎలాంటి అవాంతరాలు ఎదురైనా కొనసాగుతుందని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. భారత్‌కు హాని తలపెట్టాలని చూసిన వారికి తగిన రీతిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఫూంచ్ జిల్లాలో పర్యటించిన అమిత్ షా, పాకిస్థాన్ దాడుల్లో దెబ్బతిన్ని ప్రాంతాలను పరిశీలించారు. ఈ దాడుల్లో మరణించినవారి కుటుంబాలను పరామర్శించిన అమిత్ షా వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం బాధిత కుటుంబాల్లోని యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. పాక్ దాడుల సమయంలో కశ్మీరీ పౌరులు, అధికారులు చూపిన ధైర్యం, దేశభక్తి దేశానికి మరింత బలాన్నిచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలకు కేంద్రం త్వరలోనే పునరావాస ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దాడుల సమయంలో పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రాష్ట్ర అధికార యంత్రాంగం చురుకుగా పనిచేసిందని అమిత్ షా ప్రశంసించారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి ఆగిపోవడం కానీ, నెమ్మదించడం కానీ జరగదు. 2014లో ఎంత వేగంతో అభివృద్ధి ప్రారంభమైందో, అంతే వేగంతో కొనసాగుతుంది. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక బంకర్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 9,500పైగా బంకర్లు నిర్మించాం. బంకర్లు ఆ మూడు రోజుల్లో పౌరుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి. పెద్దసంఖ్యలో మరిన్ని బంకర్లను భారత ప్రభుత్వం నిర్మిస్తుంది. వీటి సాయంతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రజలను కాపాడగలమని హోం మంత్రి అన్నారు. పాక్ దురాక్రమణలను సమర్థవంతంగా అడ్డుకున్న బీఎస్‌ఎఫ్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్‌ఎఫ్ దెబ్బకు జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లోని 118కిపైగా శత్రు స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన అన్నారు. అంతేకాదు పాక్‌కు చెందిన నిఘా నెట్‌వర్క్‌ను బీఎస్‌ఎఫ్ కూల్చేసిందని, దానిని మరమ్మత్తు చేయడానికి చాలా (45) సంవత్సరాలు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అమిత్ షా మొదటి సారిగా జమ్మూకశ్మీర్‌లో రెండు రోజుల పర్యటన చేపట్టారు. జమ్ముకశ్మీర్ భద్రతా పరిస్థితిని, అమర్‌నాథ్ యాత్ర సంసిద్ధతను సమీక్షించారు. పాకిస్థాన్ దాడులకు గురైన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బీఎస్‌ఎఫ్‌ను అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్‌ఎఫ్ భారతదేశపు మొదటి రక్షణ శ్రేణిగా పనిచేస్తుంది. ఎడారులు, పర్వతాలు, అడవులు సహా అత్యంత కఠినమైన భూభాగాల్లో అచంచలమైన అంకిత భావంతో బీఎస్‌ఎఫ్ పనిచేస్తోంది. భారత సరిహద్దులపై ఏ రకమైన దాడి జరిగినా, అది వ్యవస్థీకృతమైనా, అసంఘటితమైనా, రహస్యమైనా, బహిరంగమైనా సరే మొదట దానిని ఎదుర్కొనేది బీఎస్‌ఎఫ్ జవాన్లే. వారి శౌర్యం, త్యాగం ప్రశంసనీయమని అమిత్ షా కొనియాడారు.



### ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులు

## విజిలెన్స్ తనిఖీతో నోట్లకట్టలు బయటకు విసిరిన అధికారి!

**భువనేశ్వర్, మే 30:** ఒక ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులు బయటపడ్డాయి. విజిలెన్స్ అధికారులు రావడంతో కంగుతిన్న అధికారి ఏం చేయాలో పాలుపోక నోట్లను కట్టలను బయటకు విసిరాడు. ప్రత్యక్ష సాక్షుల సమక్షంలో కిటికీ నుంచి విసిరిన నగదును అధికారులు రికవరీ చేశారు. ఈ సోదాల్లో భాగంగా రూ.రెండు కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి చెందిన మొత్తం ఏడు ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో 20 మంది అధికారులు పాల్గొన్నారు. వారు నోట్ల కట్టలు లెక్కపెడుతోన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.

## పాక్‌కు సిమ్‌కార్డులు సరఫరా చేస్తున్న రాజస్థాన్ వాసి అరెస్టు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ భారత్‌లో చేస్తున్న గూఢచర్యం తవ్వేకొద్దీ బయట కొస్తోంది. దేశంలో విధ్వంసం సృష్టించడమే లక్ష్యంగా భారత పౌరులనే టార్గెట్ చేసుకుని నెట్‌వర్క్ నడుపుతున్నది. వివిధ ప్రలోభాలకు గురిచేసి తన దారిలోకి తెచ్చుకుని ఇండియన్ ఆర్మీ, సైనిక స్థావరాల రహస్యాలను చేజిక్కించుకుంటున్నది. 'పహల్గామ్' ఉగ్రదాడి తర్వాత భారత్‌లో ఉంటూ పాక్‌కు సహకరిస్తున్నవారిపై ప్రభుత్వం నిఘా సారించింది. ఇలా దాయాది వలలో చిక్కుకున్న వాళ్లు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. తాజాగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ (ఐఎస్ఐ)కు అక్రమంగా భారత సంస్థలకు మొబైల్ సిమ్ కార్డులను సరఫరా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన కాసిమ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. డీగ్ జిల్లాలోని గంగోరా గ్రామానికి చెందిన కాసిమ్ (34) రెండుసార్లు పాకిస్తాన్‌కు వెళ్లాడని దాదాపు 90 రోజులపాటు అక్కడే ఉన్నాడని అధికారులు తెలిపారు. మొదట 2024 ఆగస్టులో, అనంతరం 2025 మార్చిలో పాక్‌కు వెళ్లాడని చెప్పారు. ఈ సందర్భంగా పాక్ గూఢచారి సంస్థ ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ISI) అధికారులను కలిసినట్లు అనుమాలున్నాయని ఒక సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. భారత సైన్యంతోపాటు ప్రభుత్వ సంస్థలకు చెందిన కీలక సమాచారాన్ని సేకరించడానికి భారత మొబైల్ నంబర్లను దుర్వినియోగం చేస్తున్నాడని స్పెషల్ సెల్‌కు నిఘా సమాచారం అందింది. ఆయన మొబైల్ సిమ్ కార్డులను భారత్‌లో కొనుగోలు చేసి, ఇక్కడి పౌరుల సహాయంతో సరిహద్దు మీదుగా పాక్‌కు పంపాడనే ఆరోపణలున్నాయని తెలిపారు. తమకు అందిన ఇన్‌పుట్ మేరకు చట్టప్రకారం కాసిమ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# పార్లమెంటులో తమిళ ప్రజల వాణి వినిపిస్తా

## స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమల్‌హాసన్



**చెన్నై, మే 30:** మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత పార్టీ నేత కమల్ హాసన్ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయంలో వీరిద్దరూ సమావేశమయ్యారు. తన పార్టీకి రాజ్యసభ సీటు కేటాయించడం పట్ల కమల్ హాసన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన దేశానికి డీఎంకే పొత్తు అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. స్టాలిన్ ఆహ్వానం మేరకు కమల్ ఆయనను కలిశాను. రాజ్యసభ నామినేషన్ కోసం సలహాలు ఇచ్చారు. త్వరలోనే నామినేషన్ కోసం ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. నా గొంతు తొలిసారిగా రాజ్యసభలో వినిపించబోతుంది. తమిళనాడు హక్కుల కోసం రాజ్యసభలో నా గొంతును వినిపిస్తాను. వివాదస్పద కన్నడ వ్యాఖ్యలపై తాను క్షమాపణలు చెప్పబోనని మరోసారి స్పష్టం చేశారు. తాను చెప్పినదాంట్లో తప్పు లేదని వాస్తవమేనన్నారు. కావాలనే దీనిని రాజకీయం చేస్తున్నారని తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ ప్రజలు తన ప్రేమను అర్థం చేసుకుంటారని చెప్పారు. ఇప్పటికే తాను అనేక బెదిరింపులను ఎదుర్కొన్నానని, ప్రజాస్వామ్య దేశంలో చట్టంపై నమ్మకం ఉందన్నారు. త్వరలో తమిళనాడులో ఖాళీ కానున్న ఆరు రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఆరుగురు రాజ్యసభ సభ్యుల పదవీలం 2025 జూలై 25న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 2న ప్రారంభమవుతుంది.

ఆరు సీట్లకు గానూ 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే డీఎంకే ప్రకటించింది. అందులోనే ఒక స్థానానికి మిత్రపక్షమైన ఎంఎన్‌ఎంకు కేటాయించింది. ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్‌కు డీఎంకే మరోసారి అవకాశం ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాలకు ఎస్ఆర్ శివలింగం, రుక్కయ్య మాలిక్ అలియాస్ కవిగ్నార్ సల్మాను కేటాయించినట్లు ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన మక్కల్ నీది మయ్యం పార్టీ కమల్ హాసన్‌ను రాజ్యసభకు ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## రాజ్యసభ సభ్యులకు 'స్మార్ట్' కంప్యూటర్లు!

**న్యూఢిల్లీ, మే 30:** రాజ్యసభ సభ్యులకు కంప్యూటర్ పరిజ్ఞానం మరింత పెంపొందించేదిశగా సెక్రటేరియట్ చర్యలుచేపట్టింది. ఛైర్మన్‌జ గదీప్ ధన్‌ఖడ్‌సూచనలమేరకు కేంద్రం కొత్త ప్రతిపాదనలు మంజూరు చేసింది. వీటివల్ల ఇపుడు రాజ్యసభ సభ్యులు తమ విధులు మరింత వేగంగా నిర్వర్తించుకునేందుకువీలుగా వారికి స్మార్ట్ గాడ్జెట్లు అందుతున్నాయి. వీటితోపాటు స్మార్ట్ టివిలు, స్మార్ట్ ప్రొజెక్టర్లు వేరబుల్స్ ఇతర గాడ్జెట్లు కూడా వారికి సమకూరుతున్నాయి. కంప్యూటర్ సామగ్రి కొనుగోలుకోసం ప్రత్యేకించి ఏర్పాటుచేసిన ప్రత్యేకపథకం కింద వీరికి ఈసామగ్రిని అందిస్తున్నారు. ఈనెల 23వ తేదీనే ఇందుకు సంబంధించిన సమావేశం జరి గింది. కంప్యూటర్ సామగ్రి మొత్తం రాజ్యసభ సభ్యులకు



అందుబాటులోకి వస్తుంది. ఎన్నిక ైయిన, నామినేటెడ్ రాజ్యసభసభ్యులు మూడే ళ్లకు మించి కొనసాగేవారికి రెండులక్షల రూపా యలు కేటాయిస్తారు. అలాగే రాజ్యసభ ద్వైవా ర్షిక ఎన్నికల్లో వచ్చిన ఎంపిలకు రూ.1.50 లక్షలు కేటాయిస్తారు. అదనంగా మూడేళ్లపాటు ఎంపిలకు లక్షరూపాయలు చొప్పున అందు బాటులోకి వస్తాయి. రాజ్యసభ సభ్యులకు ఇప్పటికే డెస్క్‌టాప్ కంప్యూటర్, లాప్‌టాప్, పెన్‌డ్రైవ్, ప్రింటర్, స్కానర్, యుపిఎస్, స్మార్ట్‌ఫోన్ వంటివి అందుతున్నాయి. ఇపుడు కొత్తగా స్మార్ట్ టివిలు, స్మార్ట్ డిస్‌ప్లేలు, స్మార్ట్ ప్రొజెక్టర్లు, పోర్టబుల్‌ప్రొజెక్టర్‌స్క్రీన్‌లు కూడా ఇస్తారు. టాబ్ కంప్యూటర్లు, కీబోర్డులు, స్మార్ట్ స్పీకర్లు, వేరబుల్స్ అంటే స్మార్ట్ వాచ్‌లు వంటివి అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటే యాంటివైరస్ సాఫ్ట్‌వేర్, స్పీకర్లు, హెడ్‌ఫోన్, మైక్రోఫోన్, వెబ్‌కామ్, బ్లూటూత్ హెడ్‌సెట్, ఎయిర్‌పాడ్స్ వంటివికూడా అందిస్తారు.

### పంజాబ్‌లో బాణాసంచా తయారీ యూనిట్‌లో పేలుడు

# 5గురు మృతి, 25 మందికి గాయాలు

**అమృత్‌సర్, మే 30:** పంజాబ్‌లో రాష్ట్రంలోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు జరిగింది. ఈ పేలుడులో 5 మంది మృతి చెందగా, 25 మందికి పైగా కార్మికులు గాయపడ్డారు. ముక్తసర్ సాహిబ్ జిల్లాలోని లంబి నియోజకవర్గం పరిధిలోని సింఘే వాలాఫరీద కోట్ కోట్లిలో ఈప్రమాదం జరిగింది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం, ఈ పేలుడు జరిగిన చోట అక్కడ రెండు క్రాకర్ యూనిట్లు ఏర్పాటు చేశారు. ఒక యూనిట్‌లో క్రాకర్లు తయారు చేసి, మరో యూనిట్‌లో క్రాకర్లు ప్యాక్ చేస్తారు. అయితే క్రాకర్లు తయారు చేసే చోట ఈ పేలుడు జరిగింది. పేలుడు కారణంగా భవనం కూలిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు మృతి చెందారు. కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. అనంతరం కొందరిని సివిల్ ఆసుపత్రికి, మరికొందరిని ఎయిమ్స్‌కి తరలించారు. ఎస్ఎస్‌పి అఖిల్ చౌదరి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాణసంచా కర్మాగారంలో అర్ధరాత్రి 1 గంటల సమయంలో పేలుడు జరిగింది. ఈ ఫ్యాక్టరీలో 4550 మంది వరకు వలస కార్మికులు పనిచేస్తున్నారు. వారందరికీ ఆ ఫ్యాక్టరీ లోపల వసతి ఉంది.



పేలుడులో ఐదుగురు కార్మికులు మృతి చెందారు. గాయపడిన 2025 మంది కార్మికులను బయటికి తీసుకువచ్చి ఆసుపత్రికి తరలించాం. ఇంకా కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిని బయటకు తీసుకురావడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయని డిఎస్‌పి జస్పాల్ సింగ్ చెప్పారు. నేను ప్యాకింగ్ పని చేస్తాను. మేము ప్యాకింగ్ చేసిన తర్వాత నిద్రపోయాము. అకస్మాత్తుగా వెనుక నుంచి పెద్ద శబ్దం వినిపించింది. వెంటనే పరిగెత్తి బయటకు వెళ్లి చూసే సరికి భవనం కూలిపోయింది. ఆ సమయంలో చాలా మంది కార్మికులు శిథిలాల చిక్కుకున్నారు. 25 మందికి పైగా కార్మికులు లోపల పనిచేస్తున్నారు. ఆ కార్మికులందరూ వలస వచ్చిన వారేనని కార్మికుల్లో కొందరు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఫ్యాక్టరీ యజమాని టార్సేమ్ సింగ్ తన భార్య పేరుతో ఫ్యాక్టరీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇంకా లైసెన్స్ రాలేదు. అతను అనధికారికంగా ఫ్యాక్టరీని ప్రారంభించారు. దీనితో అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# భారత్‌దాడులు ఆపాలని ప్రపంచదేశాలకు మొరపెట్టుకున్న పాక్

### ఐఎన్ఎస్ విక్రాంత్ వద్ద రక్షణమంత్రి రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, మే 30:** భారత నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను శుక్రవారం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సందర్శించారు. అక్కడి అధికారులతో మాట్లాడిన తర్వాత మంత్రి మాట్లాడుతూ మనదేశం శక్తివంతమైన దాడులుచేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్‌ప్రపంచదేశాలను వేడుకుంది. మనం నంబందనలప్రకారం సైనిక చర్యలను ఆపేశామని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సమయంలో నావికాదళం పాత్ర అమోఘమని అన్నారు. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను వైమానిక దళం నేటమట్టంచేసింది. అదే సమయంలో నావికా దళం సముద్రంలో చూపిం చిన సంసిద్ధత పాక్ నావికా దళాన్ని ఎక్కడికీ కదలనీయకుండా చేసిం దన్నారు. మీ ముందస్తు మోహరింపుతో పాక్ ధైర్యంపై దెబ్బకొట్టారని మీరు పాక్‌పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని, మీ సన్నద్ధతే దాయాదికి గట్టి హెచ్చరిక అన్నారు. భారత నావికాదళ శక్తిని సైనిక చర్యలను సామర్థ్యాలను చూసి శతృదేశం భయాందోళనకు గురయిందన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని ఇచ్చింది విరామం మాత్రమేనన్నారు. పాక్ మరో తప్పుచేస్తే ఈసారి కోలుకునే అవకాశమే లేకుండా గట్టిగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని కరాచి పోర్టు లక్ష్యంగా ఐఎన్ఎస్ విక్రాంత్ బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధనౌకలు జలాంతర్గాములను మోహరించిన సంగతి తెలిసిందే.




### జిన్‌పింగ్ కుమార్తె యుఎస్‌లో

# రహస్యంగా అధ్యయనం

### ట్రంప్ విధానాలపై చైనాలో ఆందోళనలు



**వాషింగ్టన్, మే 30:** అమెరికాలోని చైనీయుల వీసాలను రద్దు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా నిర్ణయంపై చైనా విద్యార్థుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో అమెరికాకు చెందిన రాజకీయ కార్యకర్త లారా లూమర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి మసాచుసెట్స్‌లో నివసిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మింగ్జిను కెమెరా ముందుకు తీసుకొచ్చి ఆమె తండ్రి విధానాల గురించి ప్రశ్నిస్తానంటూ లూమర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టులు తమ దేశానికి చెందిన వారు కాదని ఆమె వ్యాఖ్యానించారు. లూమర్ వ్యాఖ్యలతో జి మింగ్జి అంశం తెరపైకి వచ్చింది. దీంతో ఆమె గురించి తెలుసుకునేందుకు నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు.

**అంత్యంత రహస్యంగా జీవనం..** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి. ఆమె జీవితం అత్యంత రహస్యంగా కొనసాగుతోంది. చైనాలోని బెజియాంగ్ యూనివర్సిటీలో చదువుకున్నారు. ఈ తర్వాత వేరే పేరుతో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సైకాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆమె తిరిగి చైనాకు వెళ్లిపోయారు. అయితే, తన చదువును కొనసాగించేందుకు ఆమె తిరిగి హార్వర్డ్‌కు వచ్చి ఉండవచ్చుని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మింగ్జి ఉంటున్న ప్రాంతం, ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అన్ని విషయాలను చైనా అధికారులు ఎప్పటికప్పుడు ఎవరికీ తెలియకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో ఆమె ఎక్కడ ఉంటుంది, ఏం చేస్తుంది అనే దానిపై కచ్చితమైన సమాచారం లేదు. కాగా ఆమె ప్రభుత్వ భద్రతలో మసాచుసెట్స్ లో ఉంటున్నట్లు పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. యుఎస్‌లో చదువుతున్న చైనా విద్యార్థుల్లో కొందరి వీసాలు రద్దు చేయనున్నట్లు రూబియో ప్రకటించారు. వారిలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్న వారు కూడా ఉంటారన్నారు. అయితే దీని బీజింగ్ తీవ్రంగా ఖండించింది. ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ యుఎస్ చర్య రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. జాతీయ భద్రత ముసుగులో అమెరికా భావజాలాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా యుఎస్‌లోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి ట్రంప్ సర్కారుకు మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జి మింగ్జి గురించి బయటకు రావడం గమనార్హం.

### కెనడాలోని రెండు ప్రావిన్స్‌ల్లో భీకర కార్చిచ్చు..

## సురక్షిత ప్రాంతాలకు వేలాదిమంది తరలింపు!



**ఒట్టావా, మే 30:** కెనడా పశ్చిమాన సెస్కెట్చివాన్ ప్రావిన్స్‌లో కార్చిచ్చు వ్యాపించడంతో అత్యవసర పరిస్థితి విధించారు. ఇప్పటికే మాంటోబా ప్రావిన్స్‌లో దీని కారణంగా దాదాపు 17,000 మందిని ఇళ్లు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తాము తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నామని సస్కట్చెవాన్ ప్రావిన్స్ ప్రీమియర్ స్కాట్‌మో పేర్కొన్నారు. విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా అన్ని చర్యలూ తీసుకొన్నామన్నారు. ఈ ప్రావిన్స్ నుంచి 4,000మందిని తరలించారు. 6,69,000 ఎకరాల్లో కార్చిచ్చు వ్యాపించింది. పరిస్థితి ఏమాత్రం అనుకూలంగా లేదని రానురాను సంకిష్టంగా మారే అవకాశముందని సిబ్బంది చెబుతున్నారు. ఇక బుధవారం మాంటోబా ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి విధించారు. చిన్నచిన్న ఊళ్లను ఖాళీ చేయిస్తున్నారు. ఇటీవల కాలంలో ఎన్నడూ ఈ స్థాయి కార్చిచ్చుచూడలేదని అధికారులు అంటున్నారు. ప్రజలను తరలించేందుకు కెనడా వైమానిక దళం రంగంలోకి దిగింది. ఈ ప్రావిన్స్‌లో 1,73,000 ఎకరాలు కాలి బూడిదయ్యాయి. రెండు లేదా మూడు రోజులు వర్షం పడితేగానీ ఈ కార్చిచ్చు అదుపులోకి రాదని భావిస్తున్నారు. ఇక్కడి నుంచి వస్తున్న పొగ అమెరికాలోని మెన్నెసోటా, మిషిగాన్ తదితర రాష్ట్రాల వైపు వెళుతోంది. ఈ రెండు ప్రావిన్సుల్లోనే 2025లో 15 లక్షల ఎకరాలు దగ్ధమయ్యాయి. కెనడా సహజ వనరుల విభాగం లెక్కల ప్రకారం మొత్తం 6,000 కార్చిచ్చులు కలిపి 3.7కోట్ల ఎకరాలను కాల్చేసినట్లు తెలుస్తోంది. కెనడా కార్చిచ్చుల వల్ల అమెరికాలో ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులు పడుతున్నట్లు ది అమెరికన్ లంగ్ అసోసియేషన్ 2025లో ఇచ్చిన స్టేట్ ఆఫ్ ది ఎయిర్ రిపోర్టు పేర్కొంది.



## అమెరికా కాల్పుల విరమణ ప్రతిపాదనకు హామాస్ తిరస్కృతి

**గాజాసిటీ, మే 30:** గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం అమెరికా ప్రతిపాదనలను హామాస్ తిరస్కరించింది. ఈ విషయాన్ని బిబిసికి ఆ సంస్థ నాయకుడు తెలిపారు. అంతకుముందు అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో జరిపిన చర్చల్లోని అంశాలకు.. ఈ ప్రతిపాదనలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఇక అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ ఇటీవల ఓ కాల్పుల విరమణ ప్రతిపాదనను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం హామాస్ సజీవంగా ఉన్న 10 మంది బందీలను అప్పగించడంతోపాటు 18 మంది మృతదేహాలను కూడా ఇవ్వాలి. రెండు దశల్లో ఇది జరగాలి. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ 60 రోజులు కాల్పుల విరమణను పాటించడంతోపాటు తమ బందీలుగా ఉన్న పాలస్తీనా ఖైదీలను అప్పగించాల్సి ఉంటుంది. వాస్తవానికి హామాస్ వద్ద 58 మంది బందీలు ఉన్నారు. వారిలో కనీసం 20 మంది సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ బలంగా నమ్ముతోంది. అయితే దీనిపై ఇజ్రాయెల్ ప్రభుత్వం అధికారికంగా స్పందించలేదు. కానీ, ప్రధాని నెతన్యాహూ మాత్రం బాధిత కుటుంబాలతో మాట్లాడుతూ తాను ఆ ఒప్పందానికి అంగీకరిస్తానని చెప్పారు. ప్రస్తుతం గాజాను పూర్తిగా మూసేసిన ఇజ్రాయెల్ మార్చి 18 నుంచి ఎదురుదాడులు కొనసాగిస్తోంది. దీంతో అప్పటివరకు అమెరికా, ఖతార్, ఈజిప్టు సంయుక్తంగా కుదిర్చిన కాల్పుల విరమణ ఒప్పందం నీరుగారిపోయింది. ఇటీవల మే 19 నుంచి మరింత విస్తృతంగా ఇజ్రాయెల్ దళాలు ఆపరేషన్ చేపట్టాయి. అవి గాజాను పూర్తిగా అధీనంలోకి తీసుకొంటాయని నాడు నెతన్యాహూ వెల్లడించారు. గత 10 వారాల్లో దాదాపు 4,000 మంది ప్రజలు గాజాలో మరణించినట్లు హామాస్ ఆధ్వర్యంలోని ఆరోగ్య శాఖ లెక్కలు చెబుతున్నాయి.

ఇక ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 22 కొత్త యూదు ఆవాసాల ఏర్పాటుకు ఇజ్రాయెల్ పచ్చజెండా ఊపింది. అంతేకాదు ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్మించిన అవుట్ పోస్టులకూ చట్టబద్ధత కల్పించనుంది. ఈ మేరకు గురువారం ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ కీలక నిర్ణయం పాలస్తీనా దేశం ఏర్పడకుండా అడ్డుకుంటుందని ఇజ్రాయెల్ రక్షణమంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ పేర్కొనడం గమనార్హం. 1967 యుద్ధంలో ఇజ్రాయెల్ వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించింది. అప్పటి నుంచి అక్కడికి ఇజ్రాయెలీ పౌరులను భారీగా తరలిస్తూనే ఉంది. వారికోసం వందల సంఖ్యలో అపార్టుమెంట్లు నిర్మించింది. సకల సదుపాయాలూ కల్పించింది. ఈ తలరింపును వెస్ట్‌బ్యాంక్‌లోని 30లక్షల మంది పాలస్తీనియన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## భారత్‌తో సత్సంబంధాల దిశగా అడుగులు

### కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్



**ఒట్టావా, మే 30:** భారత్, కెనడాల మధ్య సంబంధాలను పునర్ నిర్మించుకోవడంపై దృష్టి సారించామని కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి అనితా ఆనంద్ పేర్కొన్నారు. ఇటీవల ఆమె విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఆమెతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు దౌత్యపరమైన విషయాల గురించి కూడా వీరు చర్చించారు. ఈ నేపథ్యంలోనే అనిత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ న్యూఢిల్లీతో సంబంధాలు మెరుగుపరుచుకోవడం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఇందుకు ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నట్లు తెలిపారు. నిజ్జర్ హత్య కేసును అనిత ప్రస్తావిస్తూ చట్టబద్ధమైన పాలనపై ఎప్పటికీ రాజీపడదన్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోందన్నారు. ఇదే సమయంలో భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకోవడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలతో సత్సంబంధాలు ఏర్పచుకోవడంలో ఇది ఒకభాగమని ఆమె వెల్లడించారు. ఇక ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబం ధాలను తిరిగి పునరుద్ధరిస్తామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే అనేకసార్లు పేర్కొన్నారు. కెనడియన్లు వ్యక్తిగతంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత్‌తో సంబంధాలు కలిగి ఉంటారన్నారు. సంబంధాలు తెగిపోవడానికి కారణమైన విభేదాలను పరిష్కరించడానికి తాము కృషి చేస్తామన్నారు. దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి.

కెనడా మాజీ ప్రధాని ట్రూ డో గతంలో ఖలిస్థానీ ఉగ్రవాది హారీదీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉం డొచ్చని చేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలు నెలకొన్నా యి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్యసంబంధాలు క్షీణించాయి.



రైల్వే డీజిల్ షెడ్డులో విరిగి పడిన పైకప్పు పెచ్చులు

## రైల్వే డీజిల్ షెడ్డులో విరిగిపడిన పైకప్పు పెచ్చులు

### - ఆందోళన చెందుతున్న కార్మికులు

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్డులో మరోసారి పైకప్పు పెచ్చులు విరిగిపడిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్డులో సీనియర్ డిఎంఇ మంగాచార్యులు ఛాంబర్ బయట ఆఫీస్ సహాయకుడు కూర్చునే ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. భోజన విరామం కావడంతో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో అదృష్టవశాత్తు ప్రమాదం తప్పింది. స్థానిక రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నెంబర్ 6-7లో గత శుక్రవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో కర్నూలుకు చెందిన మణికంఠ అనే బాలుడిపై స్టేషన్‌లో పైకప్పు పెచ్చులు విరిగిపడి తీవ్ర రక్తస్రావంతో మృతిచెందిన సంఘటన మరువక ముందే తాజాగా శుక్రవారం మధ్యాహ్నం డీజిల్ షెడ్డులో పైకప్పు పెచ్చులు విరిగిపడటంతో షెడ్డులో పనిచేసే సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. గతంలో కూడా సీనియర్ డిఎంఇ కార్యాలయంతో పాటు పలు చోట్ల పైకప్పు పెచ్చులు విరిగిపడుతున్నాయని పలువురు కార్మికులు తెలిపారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండ తగు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

## కడప-గుంతకల్లు మధ్య ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వేసే 30,ప్రభాతవార్త** రాయలసీమలోని కడప,అనంతపురం జిల్లాల్లో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జూన్ 2నుంచి కొత్తగా ప్రత్యేక రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. కడప నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07521ప్రత్యేక రైలు జూన్ 2నుంచి ప్రతిరోజు ఉదయం 7.45గంటలకు కడప నుంచి బయలుదేరి ఎర్రగుంట్ల 8.13/15,కొండాపురం 8.39/40,తాడిపత్రి 9.13/15, గుత్తి 10.03/05,గుంతకల్లుకు 11.15గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంతకల్లు నుంచి కడప వెళ్లే నెంబర్ 07522ప్రత్యేక రైలు జూన్ 2నుంచి గుంతకల్లు నుండి మధ్యాహ్నం 1.30గంటలకు బయలుదేరి గుత్తి 1.55/57, తాడిపత్రి 2.40/42,కొండాపురం 3.13/15,ఎర్రగుంట్ల 3.43/45,కడపకు సాయంత్రం 5.15గంటలకు చేరుకుంటుంది.

## మరికొన్ని ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి తిరుపతి,మధురై,నాగర్ కోయిల్ మధ్య ప్రస్తుతం నడుపుతున్న రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి ఆది,శుక్రవారాల్లో చర్లపల్లి నుంచి తిరుపతికి బయలుదేరే నెంబర్ 07017బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 1నుంచి 29వరకు ప్రతి సోమ, శనివారాల్లో తిరుపతి నుంచి చర్లపల్లికి బయలుదేరే నెంబర్ 07018బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 2నుంచి 30వరకు పొడిగించారు. అలాగే ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరి వెళ్లే నెంబర్ 07191రైలును జూన్ 9నుంచి జూలై 28వరకు పొడిగించడంతో పాటు ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07192రైలు జూన్ 11నుంచి జూలై 30వరకు ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్ కోయిల్‌కు బయలుదేరే నెంబర్ 07435రైలును జూన్ 13నుంచి జూలై 11వరకు ప్రతి ఆదివారం నాగర్ కోయిల్ నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07436రైలును జూన్ 15నుంచి జూలై 13వరకు పొడిగించారు.

## కదిరిదేవరపల్లి పాసింజర్ పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని అనంతపురం జిల్లా రాయదుర్గం-కదిరిదేవరపల్లి స్టేషన్ల మధ్య జరుగుతున్న రైలుమార్గం భద్రతా పనుల కారణంగా గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసిన తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి పాసింజర్ రైలు సర్వీసులను జూన్ 1నుంచి పునరుద్ధరిస్తు సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 57405పాసింజర్‌ను జూన్ 1నుంచి,కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 57406పాసింజర్ రైలును జూన్ 2 నుంచి పునరుద్ధరించారు. ఈ రైళ్లు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య నిర్ణీత వేళల్లో యధావిధిగా నడుపుతున్నట్లు తెలిపారు.

## మార్కెట్ అవసరాలకు అనుగుణంగా..విద్యార్థులకు టెక్నాలజీలో ప్రావీణ్యత : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త :** సమకాలీన ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు టెక్నాలజీలో ప్రావీణ్యత అందించే దిశగా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఏపిఎస్‌ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు సందర్శించారు. ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ లిమిటెడ్ -హైదరాబాద్ సంయుక్తంగా రూపొందించిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను జెఆర్‌సి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్‌హబ్ వారి సమన్వయంతో ఏర్పాటుచేసిన ఈబస్సును ఎమె ్మల్యే రాజగోపాల్, ఛైర్మన్ రాఘవేంద్ర పరిశీలించారు. విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్, వెబ్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో శిక్షణిస్తున్న నేపథ్యంలో ఈశిక్షణలు ఇన్ఫోసిస్ కంపెనీకి చెందినప్రత్యేక నిపుణులచే వ్యాప్తిగా ప్రాక్టికల్ పద్ధతిలో చేవడంతున్నారు. దీనిద్వారా విద్యార్థులు ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా టెక్నాలజీలో ప్రావీణ్యత సాధించగలుగు తున్నట్లు జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు వెల్లడించారు. కాగా కార్యక్రమంలో జెఆర్‌సి విద్యాసంస్థల ఛైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి-కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, జెఆర్‌సి ప్రిన్సిపాల్ జూటూరి వెంకటేశ్వర్లు, వైస్-ప్రిన్సిపాల్ కెవెన్ రమేష్, అమ్మాణి కళాశాల ప్రిన్సిపాల్ డి సుధీర్‌కుమార్, లైఫ్‌స్కిల్స్ కాలేజీప్రిన్సిపాల్ తంగెళ్ళ వెంకటేశ్వరరాజు, కళాశాల ప్రతినిధి కొత్తమాసు మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను సందర్శించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు.

## అర్హులైన ఎస్‌హెచ్‌జి మహిళలకు సకాలంలో అవసరమైన రుణాలు ఇవ్వాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,మే 30,ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాలకు డిజిటల్ వార్షిక రుణ ప్రణాళిక ద్వారా నమోదు చేసుకున్న రుణాలను కావలసిన వారికి ఇవ్వాలని రుణులుమంజూరు చేసేటప్పుడు ఆ సంఘానికి ఉన్న గుర్తింపు,అర్హతను బట్టి రుణాలు ఇవ్వాలని రాష్ట్ర సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారిత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వార్షిక రుణ ప్రణాళిక,మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణాల మంజూరుపై సెర్ప్ కార్యాలయంలో సీఈఓ వాకాటి కరుణ అధ్యక్షతన బ్యాంకర్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వర్చువల్ గా పాల్గొన్న ముఖ్యఅతిధి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణమొత్తం రెండు లక్షలు దాటినట్లయితే వారికి అవసరమైన రుణలు ముద్ర,పిఎంఈజిపి,పిఎంఎఫ్ఎంఈ లేదా ఇతర స్కీమ్‌ల ద్వారా వారికి కావలిసన రుణాలు పొందే విధంగా బ్యాంక్ మేనేజర్లు సభ్యులకు సహకరించాలని కోరారు. విశ్వాస్ స్కీమ్ ద్వారా ఎక్కువ మంది లబ్ది పొందే విధంగా బ్యాంకర్స్ సహకరించాలని ఎస్‌హెచ్‌జి సభ్యుల కుల,ఆదాయ వివరాలను సెర్ప్ అధికారులు బ్యాంక్‌లకు ఇవ్వాలని కోరారు. సెర్ప్ ముఖ్య కార్యనిరా ్వహణాధికారి వాకాటి కరుణ మాట్లాడుతూ మహిళలు పొదుపు చేసుకున్న రూ.22వేల కోట్లలో సగం మొత్తం 50శాతం వారికి కావలసినప్పుడు అంతర్గత రుణాలుగా ఉపయోగించుకునే విధంగా బ్యాంకర్స్ సహకరించాలన్నారు. మిగిలిన సగం 50శాతం వారికి అధికమొత్తంలో వడ్డీ వచ్చే విధంగా ఫిక్స్‌డ్ డిపాజిట్స్ చేయడం ద్వారా సంఘ సభ్యులకు అధికవడ్డీ వచ్చే విధంగా బ్యాంకర్లు సహకరించాలని కోరారు. ప్రతినెలా 10వ తేది లోపు బ్యాంకుల ద్వారా మంజూరు చేసిన రుణాల వివరాలను సెర్ప్ ఆఫీసుకు పంపించాలని బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ కన్వీనర్ భాస్కరరావు మాట్లాడుతూ అన్ని బ్యాంకుల వారు డిజిటల్ ఎంసిపి ద్వారా వచ్చిన రుణ ప్రతిపాదనలు మాత్రమే అంగీకరించాలని,సంఘ సభ్యులకు అవసరమైన రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. బ్యాంకర్ లాగిన్‌లో ఉన్న రుణ ప్రతిపాదనలు త్వరితగతిన క్లియర్ చేయాలని ఆయన ఆదేశించటమైంది. ఈ సమావేశంలో స్త్రీనిధి బ్యాంక్ ఎండి ప్రసాదరావు పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

## యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సచివాలయం,మే 30,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈనెల 21నుంచి నెలరోజులపాటు నిర్వహించే యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన ్ఫరెన్స్ నిర్వహిస్తు ఈ నెల 21నుంచి జరుగుతున్న యోగాంధ్ర-2025 కార్యక్రమాల ప్రగతిని సమీక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికై ఈనెల 21న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీస్కెళ్ళేందుకు అధికారులు,ఉద్యోగులంతా సమిష్టిగా ముందుకు అడుగులు వేయాలన్నారు. విశాఖపట్నం వేదికగా జూన్ 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగా విశిష్టతను తెలియపర్చే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రజలు అందరూ యోగా అనేది ఒక జీవిత విధానంగా అనుసరించేలా ఈ శిక్షణా కార్యక్రమాలు జరిగే విధంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లును ఆదేశించారు. ఒక్కొక్క జిల్లాలో ఒకొ ్కక్క థీమ్‌తో 26జిల్లాలో 26థీమ్‌లతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి జిల్లా కలెక్టర్ అందరికి కమ్యూనికే చేయడం జరిగిందని,ఆ కార్యాచరణ ప్రణళికను పటిష్టంగా అమలు పరచాలని ఆదేశించారు. రాష్ట్ర వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి.కృష్ణబాబు,సాధారణ పరిపాలనా శాఖ (పొలిటికల్) ప్రిన్సిపాల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా,

రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార ్యదర్శి సురేష్‌కుమార్,రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా,రాష్ట్ర వైద్య,

ఆరోగ్య,కుటుంబ సంక్షేమం కమిషనర్ వీరపాండ్యన్,ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్‌కుమార్ తదితరులతోపాటు అన్ని జిల్లాల కలెక ్టర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## తిరుమలచరిత్ర ప్రతిబింబించేలా ఎస్వీ మ్యూజియం అభివృద్ధి -టిటిడి ఛైర్మన్ నాయుడు

**తిరుమల,మే 30ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ వైకుం ఠం తిరుమల కొండ, శేషా చలం, శ్రీనివాసుడు శ్రీవేంక టేశ్వరస్వామిగా ఆవిర్భ వించిన అంశాలపై తిరుమలలోని మ్యూజియంలో చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి జరగాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధికారులకు ఆదేశాలిచ్చారు. టిసిఎస్‌సంస్థ సిఎస్ఆర్ క్రింద రూపొం దిస్తున్న గ్యాలరీలను ఆయన శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. తిరుమల క్షేత్ర వైభవం, పురాణాల విశిష్టత ప్రతిబింబించేలా భక్తులకు ఆధ్యాత్మిక జ్ఞానం అందించేలా మ్యూజియాన్ని అభివృద్ధిచేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలన్నారు .శుక్రవారం సాయంత్రం ఛైర్మన్ బిఆర్‌నాయుడు డిప్యూటీ ఇఒ,ఇన్‌ఛార్జి చీప్ మ్యూజియం అధికారి

సోమన్నారాయన, ఆరోగ్యఅధికారి మధుసూదన్,ఏవిఎస్ఒ విశ్వనాథ్, మ్యూజియం క్యూరేటర్ శివకుమార్‌తో కలసి ఆయన సందర్శించారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా గ్వాలియర్-బెంగళూరు మధ్య కొత్త రైలు - రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్



**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా త్వరలో గ్వాలియర్-బెంగళూరు-గ్వాలియర్ మధ్య కొత్త రైలు సర్వీసులను నడిపేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాయలసీమ, తెలంగాణ మీదుగా త్వరలో ప్రారంభం కాబోతున్న ఈ రైళ్ల నిర్వహణకు సంబంధించి రైల్వే బోర్డు కోచింగ్ విభాగం సంచాలకులు సంజయ్,ఆర్ నీలం ఆదేశాలు జారీ చేశారు. గ్వాలియర్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 11086వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు గాల్వియర్ నుంచి బయలుదేరి కాచిగూడ శనివారం సాయంత్రం 5.20/30,ధర్మవరం తెల్లవారుజామున 2.50/55,బెంగళూరుకు ఆదివారం ఉదయం 7.35గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి గ్వాలియర్ వెళ్లే నెంబర్ 11085వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఆదివారం మధ్యాహ్నం 3.50గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి ధర్మవరం 7.45/50,కాచిగూడ సోమవారం తెల్లవారుజామున 3.25/35,గాల్వియర్‌కు మంగళవారం ఉదయం 10.25గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో శివపూరి,గుణ,అశోక్ నగర్,బినా,విధిష,బేతుల్,నాగ్‌పూర్,సేవగ్రామ్,చంద్రాపూర్,బల్హార్షా ,సిర్పూర్ కాగజ్ నగర్, బెల్లంపల్లి,కాజీపేట్,మహబూబ్ నగర్,గద్వాల,కర్నూలు,డోన్,అనంతపురం, హిందూపురం,యలహాంక స్టేషన్లలో నిలుస్తాయి.

# తిరుమల సమాచారం

## మెరుగైన భద్రతా వ్యవస్థ అవసరం

### అలిపిరిలో బహుళ స్థాయి వాహనతనిఖీ సాంకేతికత : డిజిపి హరీష్‌కుమార్‌గుప్త

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయంతోబాటు లక్షలాదిమంది భక్తుల భద్రతకు ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాట్లు అవసరం ఉందని రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్త ఉద్ఘాటించారు. తిరుమల ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని నిరంతరం ఇప్పుడున్న భద్రతకు అదనంగా అన్ని రకాల సాంకేతిక పరిజ్ఞానంతోబాటు అలిపిరి వద్ద బహుళస్థాయి వాహనతనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలసి సెన్సార్ సిస్టమ్,ఆధునిక భద్రత పరికరాలు,సైబర్‌భద్రత బలోపేతం చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ డిజిపిగా పూర్తిస్థాయిలో నియమితులైన హరీష్‌కుమార్‌గుప్త శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, అదనపుడిజి శాంతిభద్రతలు మధుసూదన్‌రెడ్డి,ఇంటెలిజెన్స్ అదనపు డిజి మహేశచంద్రలడ్డా, అనంతపురం రేంజి డిఐజి షిమోషిబాజ్‌పేయి, ఐఎస్‌డబ్ల్యు ఎస్‌పి ఆరిఫ్‌హాఫీజ్, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, టిటిడి విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, తిరుమల డిఎస్పీ విజయశేఖర్‌తో కలసి సుదీర్ఘసమీక్ష నిర్వహించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో భద్రతను మరింత బలోపేతం చేయాలన్నారు. అంతర్జాతీయస్థాయిలో తిరుమల ప్రాధాన్యతతో ఇక్కడ హైసెక్యూరిటీ అమలుకావాలన్నారు. అదనంగా భద్రత సిబ్బంది నియామకం, అత్యాధునిక పరికరాలు, అలిపిరి తనిఖీ కేంద్రంలో సెన్సార్ పరికరాలు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించి కొన్ని అంశాలు అమలుకు ఆమోదం తెలిపారు.



## నాణ్యమైన ప్రమాణాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

### - ఎస్వీబిసి అభివృద్ధిపై టిటిడి ఛైర్మన్ నాయుడు

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఎస్వీబిసిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నాణ్యమైన ప్రమాణాలతో రూపొం దించడంతో బాటు యువతకు చేరువయ్యేలా కార్యక్రమాలు ప్రసారం జరగాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సూచించారు. ఎస్వీబిసిలో ప్రసారమవు తున్న కార్యక్రమాలు నాణ్యత, అభివృద్ధిపై శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి సమీక్షించారు.







# మహానాడులో అధినేతలతో హోంమంత్రి వంగలపూడి అనిత

(నక్కపల్లి, ప్రభాతవార్త)

కడపలో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన టిడిపి మహానాడు సందర్భంగా చివరి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ,టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లతో కలిసి పలు విషయాలు మాట్లాడారు. ఈ సందర్భంగా 14వ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అనిత కృతజ్ఞతలు తెలిపారు.



# ధియేటర్లలో తనిఖీలు నిరంతర తనిఖీల్లో భాగమే

## ఏపీ ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు





విశాఖపట్నం, మే 30, ప్రభాత వార్త :

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ధియేటర్ల తనిఖీ నిరంతర తనిఖీల్లో భాగమే అని ఏపీ ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు స్పష్టం చేశారు. విశాఖ లో ఏపీ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కార్యాలయంలో ఎపి ఫిలిం డిస్టిబ్యూటర్స్, ఏగ్జిబిటర్లు, నిర్మాతల సమావేశం జరిగింది. రాష్ట్రంలో జరుగుతున్న సినీ ధియేటర్ల తనిఖీలు, పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. సమావేశంలో సినీ నిర్మాతల సంఘం మాజీ అధ్యక్షులు సి. కళ్యాణ్ థియేటర్ నిర్వహణ, పర్సంటేజీ లపై మాట్లాడారు. డిస్టిబ్యూటర్స్ ఏక్సిబిటర్లు,నిర్మాతలు

ఈ మూడు అసోసియేషన్ నుంచి ఒక్కో అసోసియేషన్ నుంచి 9 మందితో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయం తీసుకుంది. వారి పేర్లు ప్రభుత్వానికి అందజేసి ఆదివారం మీడియా కి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు ఇప్పుడు థియేటర్లపై జరుగుతున్న తనిఖీలు నిరంతర తనిఖీ లో భాగంగా జరుగుతున్నాయని, ప్రతి నెల మా ఈసి మీటింగ్ జరుగుతూ ఉంటుందని, దానిలో భాగమే ఈరోజు సమావేశం అని తెలిపారు. ఈ సమావేశంలో నిర్మాతలు స్రవంతి కిషోర్, సుధాకర్ రెడ్డి, అశోక్ కుమార్, భరత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో కాయ్ రాజా కాయ్ గ్యాంగ్‌లు

- క్రికెట్ బెట్టింగ్ లపై పోలీసుల ప్రత్యేక నిఘా
- సీపీ శంఖబ్రత ఆదేశాలతో క్రికెట్ జుదరులపై ఉక్కుపాదం మోపిన వైనం
- మరో ముగ్గురు క్రికెట్ బుకీలు అరెస్ట్

**విశాఖ నగరంలో క్రికెట్ బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలు పెరుగుతున్నాయి. వీరి ఉచ్చులో చిక్కుకొని ఎంతో మంది పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి,ఆత్మహత్యలకు పాల్పడుతున్న బాధితులెందరో. బెట్టింగ్‌ల కోసం బ్యాంకుల్లో బంగారాన్ని సైతం కుదువపెట్టేవారు కొందరైతే, లోన్ యాప్‌లు, ప్రైవేట్ ఫైనాన్షియర్ల వద్ద వడ్డీలకు కాసే వారు మరికొందరు. ఈజీ మనీకోసం అత్యాశతో క్రికెట్ బెట్టింగ్ ముఠా వలలో ప్రధానంగా యువత చిక్కుకుంటున్నారు.ఈ నేపథ్యంలో విశాఖ నగర పోలీసులు క్రికెట్ బెట్టింగ్ నిర్వహణలపై ఉక్కుపాదం మోపారు.. తాజాగా మరో ముగ్గురు క్రికెట్ బుకీలను విశాఖ నగర పోలీసులు అరెస్ట్ చేశారు..**

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

క్రికెట్ బెట్టింగ్ మాఫియా కొంపల్ని కూల్చేస్తుంది. ప్రధాన బుకీలు నగరాలు, పట్టణాల్లో ఉండి బెట్టింగ్ దందా నిర్వహిస్తున్నారు. బెట్టింగ్ కట్టేవారిని గుర్తించి వారితో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేస్తున్నారు. బంతి బంతికీ పందెం వివరాలను ప్రధాన బుకీ ఏజెంట్లు పంపిస్తారు. వారు వాట్సాప్ గ్రూపుల్లోకి పంపిస్తారు. తద్వారా బెట్టింగ్లు నిర్వహిస్తారు. ప్రధాన బుకీలు ఏజెంట్లకు భారీ కమీషన్లు ఇస్తున్నారు. మరికొందరు నేరుగా కొన్ని కంపెనీలు నిర్వహించే బెట్టింగ్ యాప్లలో పందేలు కాస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ తరహా క్రికెట్ బెట్టింగ్ నిర్వహణలపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు.. ఇప్పటికే క్రికెట్ బెట్టింగ్ కేసులో పలువురు బుకీలను అరెస్ట్ చేశారు.. తాజాగా మరో ముగ్గురు క్రికెట్ బెట్టింగ్ బుకీలను విశాఖ నగర పోలీసులు అరెస్ట్ చేశారు..క్రికెట్ బుకీల ఏరువేతలో భాగంగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో గాజువాకకు చెందిన ఒక బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా క్రికెట్ బెట్టింగ్ ఊబిలో దింపి దాని ద్వారా అమాయకులైన ప్రజల దగ్గర నుంచి డబ్బులు దండుకొని వారికి మాయ మాటలు చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని ఆశ చూపించి వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంత కాళీ చేసి క్రికెట్ బెట్టింగ్లకి అలవాటు చేస్తున్న విజయనగరం కు చెందిన ముఠాలోని ఇద్దరు క్రికెట్

తరువాయి 8లో..



# రాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

గిరిజన విశ్వవిద్యాలయం వీసీతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

8 లో

# అల్లూరి పార్కు అభివృద్ధికి నిధులు

## ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపిన స్పీకర్ అయ్యన్న



నర్సీపట్నం (అనకాపల్లి), మే 30, ప్రభాత వార్త :

అల్లూరు పార్కు అభివృద్ధికి నిధులు సమకూర్చిన ఎంపీలకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ధన్యవాదాలు తెలిపారు. గోలుగొండ మండల ప్రజలకు మేలు కలిగించే అభివృద్ధి పనులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిరంతర కృషి చేస్తున్న విషయం తెలిసిందే. కృష్ణాదేవి పేట అల్లూరి పార్క్ అభివృద్ధి కోసం తాను చేసిన అభ్యర్థనపై వెంటనే స్పందించిన రాజ్యసభ సభ్యులు మస్తాన్ రావు యాదవ్ కి, లోక్‌సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు కి స్పీకర్ అయ్యన్న శుక్రవారం కృతజ్ఞతలతో కూడిన లేఖ రాశారు. ఈ అభివృద్ధి పనులకు మస్తాన్ రావు



# వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆవిష్కరించిన కె.కె. రాజు

- వార్త 8లో..



# గీతంలో ఆఫ్రికాతో పెట్టుబడి సదస్సు

- వార్త 8లో..

# బీజేపీ మహిళా శ్రేణుల హ్యాండ్లూమ్ వాక్



వివరాలు 8లో..





# అల్లూరి పార్కును సందర్శించిన స్పీకర్ అయ్యన్న, చిన జీయర్ స్వామి

8 లో



ట్రాఫిక్ అంతరాయం.. పార్కింగ్ ఇబ్బందులు లేకుండా

# యోగా డే నిర్వహించాలి

ప్రధాన వేదికతో పాటు, అదనపు వేదికల వారీగా సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

8 లో..

# నెత్తురోడిన విశాఖ రహదారులు

అర్ధరాత్రి రెండు చోట్ల రోడ్డు ప్రమాదాలు

తెలుగు తల్లి ఫ్లై ఓవర్ పై ఘటనలో ఇద్దరు మృతి

ఇసుకతోట జాతీయ రహదారిపై ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు

శోకసంద్రం లో మృతుల కుటుంబీకులు

8 లో





# ఏసీబీ వలలో స్టేట్ ట్యాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ జయలక్ష్మి

క్యారింగ్ ఇన్వాయిస్ లేకుండా సరఫరా కాబడిన మెటీరియల్ ను రిలీజ్ చేసేందుకు డబ్బులు డిమాండ్

రూ.25 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన వైనం

లంచం కేసులో ఇద్దరు అరెస్టు.. రిమాండ్ కు తరలింపు

8 లో..







# జూలై 9న గిరిప్రదక్షిణ

స్వామి వారి గిరి ప్రదక్షణ విజయవంతం చేద్దాం.

ఇఒ వేంద్ర త్రినాధరావు

లక్షలాది మంది భక్తుల రాక .. భారీగా ఏర్పాట్లు

కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆద్వర్యములో ఆలయ అధికారులతో, సమావేశం

భక్తుల సౌకర్యార్థం కొండ చుట్టూ స్టాల్స్ మొబైల్ టాయిలెట్లు. ఏర్పాటు

వివరాలు 8లో..

# జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాల కల్పన

నూతన పరిశ్రమలు నెలకొల్పే పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారం

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

వివరాలు 8లో..



## ఏసీబీ వలలో స్టేట్ ట్యాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ జయలక్ష్మి

**క్యారింగ్ ఇన్వాయిస్ లేకుండా సరఫరా కాబడిన మెటీరియల్ ను రిలీజ్ చేసేందుకు డబ్బులు డిమాండ్**

**రూ.25 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన వైనం**

**లంచం కేసులో ఇద్దరు అరెస్టు.. రిమాండ్ కు తరలింపు**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగలం చిక్కింది.లంచం తీసుకుంటూ స్టేట్ ట్యాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.. ఏసీబీ అధికారుల సమాచారం మేరకు హైదారాబాద్ కు చెందిన ఇంటీరియర్ డిజైన్స్ వర్క్ వ్యాపారి విశ్వేశ్వర్ విశ్వనాథ్ ఇటీవల హైదరాబాద్ నుండి విశాఖపట్నం నకు ప్లేవుడ్ షీట్స్ ను సరఫరా చేశారు. అయితే, స్టేట్ ట్యాక్స్ డిపార్ట్ మెంట్, అచ్యుతాపురం సర్కిల్, డివిజన్ 2, విశాఖపట్నంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేయుచున్న కిముడు జయలక్ష్మి, సదరు మెటీరియల్ ను క్యారింగ్ ఇన్వాయిస్ లేకుండా సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తూ విశాఖలో వాటిని స్వాధీన పరచుకొన్నారు. అనంతరం ఆ మెటీరియల్ ను విశాఖలోని శ్రీ కాళేశ్వరి పార్సిల్ సర్వీసు ఆఫీసులో ఉంచారు. సదరు వ్యాపారిని స్వాధీనం చేసుకొన్న మెటీరియల్ మీద ఎలాంటి తదుపరి చర్య తీసుకొనకుండా, రిలీజ్ చేయడానికి గాను రూ.25 వేలు లంచంగా డిమాండు చేశారు.. అయితే బాధితుడు విశ్వేశ్వర విశ్వనాథ్ కు ఆ లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఎ.సి.బి అధికారులకు ఫిర్యాదు చేశారు.దీంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి వలపన్నారు ఈ మేరకు శుక్రవారం శ్రీ కాళేశ్వరి పార్సిల్ సర్వీసు ఇంచార్జ్ మామిడిపాక సన్యాసి రాజు ద్వారా, బాధితుని వద్ద నుండి లంచం తీసుకుంటుండగా డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కిముడు జయలక్ష్మి తో పాటుగా మరొకరిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.. వారిని అరెస్ట్ చేసి శనివారం విశాఖపట్నం లోని ఎ.సి.బి. ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు లంచం డబ్బుల కొరకు ఎవరినైనా వేధించినట్లయితే, సంబంధిత స్థానిక ఏసీబీ అధికారులకు గాని లేదా ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు గాని లేదా ఏసీబీ మొబైల్ నంబర్ 94404 40057 కు తెలియపరచవచ్చని అధికారులు సూచించారు

## జూలై 9న గిరిప్రదక్షిణ

**స్వామి వారి గిరి ప్రదక్షణ విజయవంతం చేద్దాం.**

**ఇఓ వేంద్ర త్రినాధరావు**

**లక్షలాది మంది భక్తుల రాక .. భారీగా ఏర్పాట్లు**

**కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆద్వర్యములో**

**ఆలయ అధికారులతో, సమావేశం**

**భక్తుల సౌకర్యార్థం కొండ చుట్టూ స్టాల్స్ మొబైల్ టాయిలెట్లు. ఏర్పాటు**

సింహాచలం ప్రభాతవార్త 30 మే 25.....

శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో జూలై 9 వ తేదీన జరిగే గిరిప్రదక్షిణ విజయవంతం చేయాలనీ ఈవో వేంద్ర త్రినాధరావు పిలుపునిచ్చారు. స్వామివారి సింహగిరి ప్రదక్షణ కు లక్షలాది మంది భక్తుల తరలి వచ్చే అవకాశం ఉన్నందున. . ఈ నేపథ్యంలోనే భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలకు సంబంధించి శుక్రవారం ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్ ప్రధాన అర్చక సీతారామాచార్యులు ఆలయం అధికారులతో కొండపైన ఆనంద నిలయంలో, ఆలయ అధికారులతో ఈఓ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు గిరిప్రదక్షిణ కు హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాల్సిన ఉందన్నారు.. సింహ గిరిప్రదక్షిణ 32 కిలోమీటర్ల పొడవునా కాలినడకన నగరమంతాజరగనున్నందున సంబంధిత అన్ని విభాగాలు ఈ ఉత్సవము లో భాగస్వాములు చేసే విధంగా వినతి పత్రాలు వ్రాయాలని తెలియపరిచారు.. ప్రధానంగా జీవీఎంసీ, పోలీస్, వైద్య విభాగం, తో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ప్రతి ఒక్కరూ తమ వంతు చేయూతను అందుచే విధముగా చర్యలు తీసుకోవాలని ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు కు తెలియు చేశారు ..సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల కోసం కొండ చుట్టూ స్టాల్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈవో తెలిపారు.. వీటితో పాటు వివిధ ప్రాంతాల్లో మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసేందుకు. పారిశుద్ధ్యానికి సంబంధించి జీవీఎంసీ సహకారం తీసుకుంటున్నామన్నారు.. విద్యుత్ దీపాలు, మంచినీటి సదుపాయంకు సంబంధించి కూడా సంబంధిత జివిఎంసి అధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు..భక్తులకు కల్పించాల్సిన మెరుగైన ఏర్పాట్లకు సంబంధించి వివిధ డిపార్ట్మెంట్ల వారిచే. ప్రత్యేక సమన్వయ సమావేశం జరుగుతుందనీ ఈఓ తెలిపారు... ఈ సమావేశంలో.. కొండ దిగువన తొలి పావంచ నుంచి ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఉత్సవం పాతఅడవివరం,ముడసర్లోవ,హనుమంతవాక,జోడుగుల్ల పాలెం ప్రాంతాల మీదుగా సింహాచలం చేరుకుంటుందని తెలియజేశారు గిరిప్రదక్షిణ ఏర్పాట్లు కు సంబంధించిన వివరాలను ..పోలీస్ విభాగానికి చెందిన క్రైమ్,ట్రాఫిక్ ఎసిపి లు కంచరపాలెం, గోపాలపట్నం సి ఐ లు ఇతర ఉన్నతాధికారులు, ఇతర విభాగాల అధికారులతో త్వరలోనే సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని తెలిపారు, ఈ సమావేశంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు డిఈఓ,ఎస్. రాధా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి సహాయ కార్య నిర్వహణ అధికారులు పాల్గొన్నారు

## జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాల కల్పన

**నూతన పరిశ్రమలు నెలకొల్పే పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారం**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, మే 30, ప్రభాత వార్త :

పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా పూర్తి సహకారం అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. ఔత్సాహికులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి, వీలైనన్ని పారిశ్రామిక యూనిట్లు జిల్లాలో నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే నడుస్తున్న పారిశ్రామిక కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని, అక్కడ నుంచి వచ్చే వినతులపై వేగంగా స్పందించి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంగవరం పోర్టు నుండి నేషనల్ హైవే రోడ్డు కనెక్టివిటీ, ఏపీఐఐసీ ఇండస్ట్రీస్ నందు 30 వ్యక్తిగత యూనిట్లకు వాటర్ టాక్స్ , ఏపీఐఐసీ ఐలా, ఆటోనగర్ మరియు మధురవాడ ఐటి పార్క్ వద్ద బస్టాప్ ల ఏర్పాటు, ఏపీఐఐసీ ఐలా, ఆటోనగర్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రైవేటు వ్యక్తుల భారీ వాహనాల పార్కింగ్, పీఎం విశ్వకర్మ యోజన పథకం, సింగిల్ విండో క్లియరెన్స్ తదితర అంశాలపై చర్చించిన జిల్లా కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం., వి. ఆదిశేషు, వివిధ పరిశ్రమల నిర్వాహకులు, ఐలా ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా శ్రేణుల హ్యాండ్లూమ్ వాక్

విశాఖపట్నం, మే 30, ప్రభాత వార్త :

పుణ్యశ్లోక అహిల్యాబాయి హోల్కర్ జయంతిని పురస్కరించుకొని బీజేపీ మహిళా శ్రేణులతో (చేనేత నడక) హ్యాండ్లూమ్ వాక్ శుక్రవారం ఉదయం జరిగింది. పుణ్యశ్లోక అహిల్యబాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలు లో భాగంగా బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు ఆధ్వర్యంలో సింహాచలం దేవస్థానం తొలిపావంచా వద్ద నుండి బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత మరియు మహిళా శ్రేణులతో (చేనేత నడక) హ్యాండ్లూమ్ వాక్ సింహాచలం బస్సు కాంప్లెక్స్ వరకు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి ఎన్. మధుకర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీవీఎన్ మాధవ్ విచ్చేసారు. ఈ హ్యాండ్లూమ్ వాక్ అనంతరం సింహాచలం కాంప్లెక్స్ హాల్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ పుణ్యశ్లోకా అహిల్యాబాయి ప్రజలకు చేసిన ఎన్నో సేవల గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి ఎ. కేశవకాంత్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. కె. సుహాసిని ఆనంద్, బుద్ధ లక్ష్మీనారాయణ, బీజేపీ విశాఖ పార్లమెంట్ కన్వీనర్ ఎస్.ఎ. రామ్మోహన్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వత్సవాయి రోహిణి, కట్ట పద్మ, కామేష్ అయ్యగారి, కార్పొరేటర్ ముమ్మన దేముడు మరియు అధిక సంఖ్యలో మహిళామణులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆవిష్కరించిన కె.కె. రాజు

విశాఖపట్నం, మే 30, ప్రభాత వార్త :

హామీలు నెరవేర్చకుండా ఏడాదిగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాన్ని ప్రజలకి గుర్తు చేస్తూ, జూన్ 4న వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నామని వైసీపీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు అన్నారు. వై.యస్.ఆర్.సీ.పీ. విశాఖపట్నం మద్దిలపాలెంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి 'వెన్నుపోటు దినం' పోస్టర్‌ను ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నగర మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు %ు% సభ్యులు, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, మహిళా విభాగం నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నెత్తురోడిన విశాఖ రహదారులు

**అర్ధరాత్రి రెండు చోట్ల రోడ్డు ప్రమాదాలు**

**తెలుగు తల్లి ఫ్లై ఓవర్ పై ఘటనలో ఇద్దరు మృతి**

**ఇసుకతోట జాతీయ రహదారిపై ఘటనలో**

**ఒకరికి తీవ్ర గాయాలు**

**శోకసంద్రం లో మృతుల కుటుంబీకులు**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో మళ్లీ రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రతిరోజూ ఎవరో ఒకరు ప్రాణాలు కోల్పోతుండడం ఆందోళనకు గురిచేస్తోంది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా రహదారుల విస్తరణ జరగకపోవడం, వాహన చోదకుల నిర్లక్ష్యం... ప్రమాదాలకు కారణమవుతున్నాయి. తాజాగా విశాఖలో అర్ధరాత్రి వేర్వేరు ఘటనలో ముగ్గురు రోడ్డు ప్రమాదానికి గురవ్వగా వారిలో ఇద్దరు మృతి చెందారు.. ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి..

**తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద ఇద్దరు దుర్మరణం..**

ఒక చిన్న నిర్లక్ష్యం రెండు నిండు ప్రాణాల్ని బలిగొంది. ప్రమాదాల నియంత్రణకు తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద రెండు వైపులా ట్రాఫిక్ పోలీసులు స్టాపర్ బోర్డులేర్పాటు చేశారు. రాత్రి వేళ ఫ్లై ఓవర్పైకి ప్రయాణాల్ని అనుమతించడం లేదు. అయినా జనం పట్టించుకోవడం లేదు. రాత్రి వేళ ట్రాఫిక్ తక్కువగానే ఉంటున్నా ఆ స్టాపర్ బోర్డుల్ని పక్కకు తీసేసి మరీ ఫ్లై ఓవర్ పైనే ప్రయాణాలు చేస్తున్నారు. అదే నిర్లక్ష్యం గురువారం అర్ధరాత్రి దాటాకా రెండు నిండు ప్రాణాల్ని తీసేసింది. ఫ్లైఓవర్పై జరిగిన రోడ్డు ప్రమాదంలో (సెల్ఫ్ యాక్సిడెంట్) ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన టూటౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ లక్ష్మి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. డీఆర్ఎం ఆఫీస్ సమీపంలోని రోడ్డుపై ఓ ద్విచక్ర వాహనంపై జక్కంపూడి సాయికిరణ్ (29), సావిటిని పురుషోత్తమ ప్రసన్న కుమార్ (28) అనే ఇద్దరు వ్యక్తులు ప్రయాణించారు. సాయి బండి నడుపుతుండగా, ప్రసన్న వెనుక కూర్చున్నాడు. వేమన మందిరం వైపు నుంచి డి ఆర్ ఎం కార్యాలయం వైపు వస్తున్నారు. ఈ లోగా అదుపు తప్పి సెంటర్ డివైడర్ పై ఉన్న పూల కుండీని సాయి ఢీకొట్టాడు. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు. ప్రమాదం జరిగింది రాత్రి ఒంటిగంట సమయంలో కాబట్టి ఇంకేమైనా కారణాలున్నాయా అని విచారిస్తున్నారు. ఓలా ఎలక్ట్రికల్ స్కూటీపై వస్తుండగా అదుపు తప్పడంతో ఫ్లైఓవర్ చివరకు వచ్చేసరికి వాహనదారుడు అక్కడి పూలకుండీని ఢీకొట్టాడని ప్రాథమికంగా తేల్చారు. మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్కు తరలించారు. టూ టౌన్ ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**ఇసుక తోట వద్ద రోడ్డు ప్రమాదం..వ్యక్తికి తీవ్ర గాయాలు**

ఇసుకతోట ,పెట్రోల్ బంకు జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.. వెంకటరమణ అనే వ్యక్తి సొంట్యాంలో పనిచేస్తున్నాడు.. ఏమి మేరకు తెల్లవారుజామున ఉద్యోగానికని బస్ స్టాప్ కు నడిచి వెళుతున్న సమయంలో గుర్తుతెలియని వాహనం అతన్ని బలంగా ఢీ కొట్టి పరారైంది.. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వెంకటరమణ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.. అదృష్టవశాత్తు వెంకటరమణ నృత్యం నుండి బయటపడ్డాడు.. ఎంవిపి ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## అల్లూరి పార్కును సందర్శించిన స్పీకర్ అయ్యన్న, చిన జీయర్ స్వామి

గొలుగొండ (అనకాపల్లి), మే 30, ప్రభాత వార్త :

గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు స్మారక పార్కును శుక్రవారం త్రిదండి చిన్న జీయర్ స్వామి స్పీకర్ అయ్యన్నపాత్రుడు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అల్లూరి సమాధులు వద్ద పుష్పాంజలి ఘటించి, స్వాతంత్ర్య సమరయోధుడైన అల్లూరి సీతారామరాజు గారి త్యాగాలను స్మరించుకున్నారు. పార్కులో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆసక్తితో చదివిన చిన్న జీయర్ స్వామి గారు, అల్లూరి చరిత్ర, ఉద్యమ ప్రాముఖ్యతను స్థానికులచే అడిగి తెలుసుకున్నారు. ఇతిహాస ఘట్టాలను మన పిల్లలకు పరిచయం చేయడం ద్వారా పౌర సమాజంలో చైతన్యం నెలకొంటుంది" అని పేర్కొన్నారు. అంతేకాకుండా అదే రోజు కృష్ణదేవిపేట గ్రామంలో వికాస తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 108 జంటల సామూహిక వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా త్రిదండి చిన్న జీయర్ స్వామి, స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు. వివాహ బంధంలో అడుగుపెడుతున్న నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ %-% "వివాహ బంధం అనేది రెండు కుటుంబాల మధ్య ఒక పవిత్రమైన ఒప్పందం. సద్గుణాలతో కూడిన నూతన తరం ఎదగాలంటే, మన సంస్కృతి విలువలను నేటి యువతకు బోధించాలి. సమాజానికి దోహదపడే మనస్తత్వం కలిగిన పిల్లలు పుట్టాలని ఆశీర్వదిస్తున్నాం" అని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ %-% "వికాస తరంగిణి సంస్థ చేస్తున్న సామాజిక కార్యక్రమాలు ప్రశంసనీయమైనవి. సామూహిక వివాహాలు పేదలపై ఆర్థిక భారం తగ్గించడంతోపాటు సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇస్తున్నాయి" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు వర్క్ షాప్



విశాఖపట్నం, మే 30, ప్రభాత వార్త :

పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో వివిధ స్వయం శక్తి ఉపాధి మార్గాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించిన పంచాయతీలు, మండల పరిషత్ ప్రతినిధులతో ర్యాడిసన్ బ్లూలో వర్క్ షాప్ నిర్వహించారు. వర్క్ షాప్ లో దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వంతో కూడిన లాభదాయకమైన ప్రాజెక్టుల రూపకల్పన, స్వయం శక్తి సంఘాల ఆర్థిక స్వావలంబన, వార్షిక ప్రణాళికలు తదితర అంశాలపై కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 88 మంది సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక ముఖాముఖి సంభాషణ సమావేశం నిర్వహించారు. వర్క్ షాప్ లో పాల్గొన్న జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, రూ.50 లక్షలకు పైగా సొంత ఆదాయం కలిగిన రాష్ట్రంలోని ఎన్నికైన పంచాయతీల ప్రతినిధులు, రూ.1 కోటి కంటే ఎక్కువ ఆర్థిక స్వావలంబన సాధించిన బ్లాక్ పంచాయతీల (మండల ప్రజా పరిషత్‌లు) ప్రతినిధులు, జిల్లా పరిషత్ సీఈవోలు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేక్షకులను దోపిడీ చేస్తున్న థియేటర్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పోరాట సమితి (ఏ ఏ పీ ఎస్)**




విశాఖపట్నం , మే 30 ప్రభాతవార్త

వినోదం పేరుతో ప్రేక్షకులను దోపిడీ చేస్తున్న సినిమా థియేటర్ల యాజమాన్యాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పోరాట సమితి అధ్యక్షులు జిపి నారాయణరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ థియేటర్ల యాజమాన్యాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా థియేటర్లలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. తిరబండారాల ధరలను ఇష్టానుసారంగా పెంచి ప్రేక్షకులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. సినిమా థియేటర్ల మాఫియా పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని నారాయణరావు కోరారు. మన రాష్ట్రంలో ఫిలిం ఛాంబర్ పెట్టాలని రాష్ట్రంలోని ప్రముఖుల పేర్లతో సినిమా అవార్డులను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## విశాఖలో కాయ్ రాజా కాయ్ గ్యాంగ్‌లు

(7వ పేజీ నుంచి తరువాయి)

బుకీలను ఇది వరకే అరెస్టు చేసిన విషయం తెలిసిందే..ఈ కేసులో ప్రధాన నేరస్తుడు కోసం గాలించగా వీరికి సహకరిస్తున్న మరో ఇద్దరు బుకీలను పోలీసులు అరెస్ట్ చేశారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం ఇప్పవలసకు చెందిన పెనుమజ్జి శ్రీనివాసరావు (45), విజయనగరం జిల్లా గరివిడి మండలం రేగటి అగ్రహారం కి చెందిన మోదుల అరవింద్(26) అనే వ్యక్తులు నేషనల్ 999 డాట్ కామ్ అనే వెబ్ సైట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించినట్టు గుర్తించారు..కాగా వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. మరో కేసులో ప్రధాన ముద్దాయి రాయిపోడు పాలెం విలేజ్, రాంబిల్లి మండలం అనకాపల్లి జిల్లాకు చెందిన ఆడాది సురేష్ (34) క్రికెట్ బెట్టింగ్ యాప్స్ గోపిన్, కింగ్ ఎక్స్చేంజ్ అనే యాప్ ల ద్వారా అమాయక ప్రజలతో క్రికెట్ బెట్టింగ్ మత్తులో దించినట్లు పోలీసులు గుర్తించారు, సాంకేతిక సహాయంతో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న క్రికెట్ బుకీలను చాకచక్యంగా పట్టుకొని రిమాండ్ కి తరలించారు. ఈ నేరస్తుల ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బూకీ ల గురుంచి సమాచారం వెలుగులోకి వచ్చింది, వారిని బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాలను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు..

## గీతంలో ఆఫ్రికాతో పెట్టుబడి సదస్సు

విశాఖపట్నం, మే 30, ప్రభాత వార్త

: జిగావా స్టేట్ డెలిగేషన్, ఆఫ్రికాతో పెట్టుబడి సదస్సు శుక్రవారం స్కూల్ ఆఫ్ బిజినెస్, గీతం విశ్వవిద్యాలయంలో జరిగింది . ఏపీ ఛాంబర్స్ నైజీరియాలోని జిగావా స్టేట్‌లో అవకాశాలపై పెట్టుబడి సదస్సును విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో నిర్వహించింది. ఈ సదస్సులో పరిశ్రమ ప్రతినిధులు మరియు కాబోయే పెట్టుబడిదారుల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. జిగావా స్టేట్ ఎగ్జిక్యూటివ్ గవర్నర్ హిస్ ఎక్సలెన్సీ మల్లం ఉమర్ ఎ. నామడి నేతృత్వంలో ఆఫ్రికాలోని జిగావా స్టేట్ నుండి అధికారిక ప్రతినిధి బృందం ఈ సదస్సులో పాల్గొంది. గౌరవనీయులైన గవర్నర్ నైజీరియాలోని జిగావా స్టేట్‌లో, ముఖ్యంగా ఈ రంగాలలో విస్తృతమైన పెట్టుబడి అవకాశాల గురించి సమగ్ర అవలోకనాన్ని అందించారు. వ్యవసాయం, నీటిపారుదల, ఫుడ్ ప్రాసెసింగ్, డైరీ %ు% పశువులు, పౌల్ట్రీ, ఆక్వాకల్చర్, ఆరోగ్య సంరక్షణ తదితర రంగాలపై చర్చించారు. ఏపీ చాంబర్స్ - విశాఖపట్నం జోన్ వైస్-చైర్‌పర్సన్ ఎ. లీలా రాణి నైజీరియాతో సహకారం కోసం ఉన్న అవకాశాల గురించి మాట్లాడారు. మహిళల విభాగం చైర్‌పర్సన్ డాక్టర్ వై. గీతా శ్రీకాంత్, ఏపీ చాంబర్స్ కార్యకలాపాలను మరియు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంపొందించడంలో దాని పాత్రను వివరించారు.గీతం విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వై. గౌతమ్ రావు కూడా మాట్లాడారు. గౌరవ గవర్నర్ సన్మానంతో శిఖరాగ్ర సమావేశం ముగిసింది.

## రాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**గిరిజన విశ్వవిద్యాలయం వీసీతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

విశాఖపట్టణం, మే 30, ప్రభాత వార్త :

జూన్ 10వ తేదీన విశాఖపట్టణంలో జరగనున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపదీముర్ము విచ్చేస్తున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం ఉదయం వీసీ టి.వి. కట్టిమణితో కలిసి వివిధ అంశాలపై సమీక్షించిన ఆయన అధికారులకు కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. జూన్ 10వ తేదీ ఉదయం 11.30 గంటలకు విశాఖపట్టణం అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటారని, అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలుకు విచ్చేస్తారని పేర్కొన్నారు. అక్కడ జరిగే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవంలో పాల్గొంటారని చెప్పారు. 12.00 నుంచి 01.00 గంటల వరకు జరిగే కార్యక్రమ అనంతరం ఆమె రోడ్డు మార్గం ద్వారా విమానాశ్రయానికి చేరుకొని తిరుగు పయనమవుతారని వివరించారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు మార్గం ద్వారా రానున్న నేపథ్యంలో సుందరీకరణ పనులు, మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. జ్ఞానాపురం రేల్వే అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని, ఒకవేళ వర్షం పడినట్లయితే మోటార్ల ద్వారా నీటిని తొలగించాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఐఎన్ఎస్ డేగా నుంచి కన్వెన్షన్ హాలు వరకు ఎలాంటి హోర్డింగులు, విద్యుత్ తీగలు, ఇతర అడ్డంకులు లేకుండా తొలగించాలని సూచించారు. ఏయూ కన్వెన్షన్ హాలు వద్ద సీటింగ్ ఏర్పాట్లు, ప్రోటకాల్ నిబంధనలు పక్కాగా ఉండేలా చూసుకోవాలన్నారు. రాష్ట్రపతితో పాటు, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రానున్న క్రమంలో ప్రత్యేక గ్రీన్ రూమ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు మార్గంలో, ఏయూ కన్వెన్షన్ హాలు వద్ద పారిశుద్ధ్య పరమైన ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. నిపుణులతో కూడిన వైద్య బృందం, అత్యంత ఆధునిక వసతులు కలిగిన అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వీసీ టి.వి. కట్టిమణి, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అంతరాయం.. పార్కింగ్ ఇబ్బందులు లేకుండా యోగా డే నిర్వహించాలి

**ప్రధాన వేదికతో పాటు, అదనపు వేదికల వారీగా సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

విశాఖపట్టణం, మే 30, ప్రభాత వార్త :

జూన్ 21న విశాఖపట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే ప్రజలు ఆయా వేదిక వద్దకు సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ అంతరాయం, పార్కింగ్ ఇబ్బందులు లేకుండా ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఆ రోజు కాళీమాత టెంపుల్ నుంచి భీమిలి వరకు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసే వేదికలతో పాటు, అనువైన ప్రాంతాల్లో మరొక 25 అదనపు వేదికలు ఏర్పాటు చేస్తున్నామని అక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ పక్కా ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. ఏ ప్రాంతం వారు ఏ కంపార్ట్మెంట్ కు చేరుకోవాలి.. ఏ వాహనం ఎక్కడికి చేరుకోవాలి అనే అంశాలపై అందరికీ అవగాహన ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రధాన వేదికతో పాటు ఎంజీఎం గ్రౌండ్, వీఎంఆర్డీఏ పార్కు, అప్పూఘర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్, విశాఖ వ్యాలీ రోడ్డు, రుషికొండ, గీతం కళాశాల, సాయిప్రియ రిసార్ట్స్, ప్రేమ సమాజం, రామానాయుడు స్టూడియో కింది భాగంలో, కాపులుప్పాడ, చేపలుప్పాడ, భీమిలి హౌసింగ్ బోర్డు లేఅవుట్లో, ఐఎన్ఎస్ కళింగ సమీపంలోని మైదానంలో యోగాసనాలు వేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లోని కార్యక్రమాలను ప్రధాన కార్యక్రమానికి అనుసంధానం చేస్తూ ప్రజలను భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు.

**సుందరీకరణ, మరమ్మతులు, లెవెలింగ్ పనులు వేగంగా చేపట్టాలి..**

కాళీమాత ఆలయం నుంచి భీమిలి డబుల్ రోడ్డు వరకు నిర్వహించే ప్రధాన వేదిక గూండా సుందరీకరణ పనులు, మరమ్మతులు చేపట్టాలని, విద్యుదీకరణ చేయాలని, రోడ్డు మధ్యలో ఇబ్బందికరంగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల మధ్యలో ఉండే డివైడర్లకు, పక్కన ఉండే గోడలకు చిత్రాలతో కూడిన రంగులు వేయాలని సూచించారు. మత్స్యదర్శినికి రంగులు వేయాలని, ఆ పక్కనే పాడు పడిన భవంతిని గ్రీన్ మాటీతో కవర్ చేయాలని చెప్పారు. రోడ్లకు ఇరువైపులా ఉండే డ్రెయిన్లను శుభ్రపరచాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పార్కింగ్ ప్రాంతాల్లో విద్యుదీకరణ, టాయిలెట్లు, తాగునీరు, హెల్ప్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిని హోర్డింగులు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పవర్ సప్లై, ఇంటర్ నెట్ సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పార్కింగ్ ప్రదేశాలను ముందుగానే చదును చేసుకోవాలని, మొక్కలు తొలగించాలని సూచించారు. డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తపాల్గొన్నారు.




# మహిళహత్య కేసును చేధించిన పోలీసులు

- *2022 ఫిబ్రవరి నెలలో అనుమాన స్థితిలో సగం కాల్చి పడి వేసిన మహిళ మృతదేహం*
- *ప్రస్తుత సీఐ ధనుంజయరావు సిబ్బందిని అభినందించిన పరవాడ డి.ఎస్.పి. విష్ణు స్వరూప్*
- *ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు వెల్లడించిన డిఎస్పీ*

**ఎలమంచిలి, మే 30, ప్రభాతవార్త**







ఫిబ్రవరి 2023 సంవత్సరంలో ఒక మహిళ అనుమాన స్థితిలో మృతి చెంది ఉండడానికి గమనించిన వీఆర్వో స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అప్పటి సీఐ గఫూర్ తన సిబ్బందితో మహిళ మృతి పై విచారణ చేపట్టారు. ప్రస్తుత సీఐ ధనుంజయరావు ఈ కేసు పై ప్రత్యేక దృష్టి సారించి కేసును చేదించినట్లు పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్ తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్లో ఈ కేసుపై డిఎస్పి విష్ణు స్వరూప్ పత్రిక సమావేశంలో ఏర్పాటు చేశారు. సమావేశంలో పరవాడ డిఎస్పి విష్ణు స్వరూప్ మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి పలువురుని కొన్ని నెలలుగా ప్రశ్నించగా వీరిలో ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని వేరువేరు కోణాల్లో వీరిని ప్రశ్నించగా పట్టణంలో ధర్మవరం వీధికి చెందిన ప్రగడ రవితేజ , హత్యకు గురైన దివ్య (20)కు సంబంధం ఉండేదని వీరి సంబంధం ప్రేమ ఉండేదని దివ్య తనను పెళ్లి చేసుకోవాలంటూ బెదిరిస్తూ ఇంటికి వచ్చి అల్లరి చేస్తానని బెదిరించడంతో దివ్య ను హత్య చేయడానికి ప్రగడ రవితేజ తన ఇద్దరు స్నేహితులతో కలిసి చేసినట్లు తెలిపారు. ఈ కేసును చేదించిన సీఐ ధనుంజయరావును, పట్టణ ఎస్ఐ సావిత్రిను, మునగపాక ఎస్సై ప్రసాదను సిబ్బందిని అభినందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కేసు చేదించడంలో వీరికి సహాయపడిన ట్రైని డిఎస్పి చైతన్యను అభినందించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు మాట్లాడుతూ డిఎస్పితో పాటు ఎస్పి తుహిన్ సిన్హా వారి సూచనల మీదకు ఈ కేసును చేదించినట్లు తెలిపారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

**ఎలమంచిలి, మే 30, ప్రభాతవార్త**



సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాని ఫ్యూజన్ బ్రిక్స్ కంపెనీ వద్ద, పట్టణంలో ధర్మవరం వీధిలో సిఐటియుజ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు యలమంచిలి మండల కన్వీనర్ చింతకాయల శివాజీ మాట్లాడుతూ సిఐటియు 1970 మే 31న ఏర్పడి అప్పటినుంచి నేటి వరకు ఎనలేని పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిన సమయంలో కూడా కార్మికుల పక్షాన నిలబడి లాటీలుకు తూటాలకు బెదరకుండా ఉద్యమాలు నిర్వహించిందని, ఏళ్ల తరబడి కార్మికులు పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లుగా బిజెపి ప్రభుత్వం మారుస్తుందని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా కూడా దేశవ్యాప్తంగా కార్మికుల పక్షాన సిఐటియు పోరాడుతుందని దేశంలో అత్యధిక కార్మికులు సభ్యులుగా ఉన్న సంఘం సీఐటీయూ మాత్రమేనని కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల ఐక్యం చేసి అనేక పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శశి కళ, సత్యనారాయణ, చిరంజీవి, లక్ష్మి, కార్మికులు పాల్గున్నారు.

## సర్వేనెంబర్ 85లో రీసర్వే నిర్వహించండి: తాసిల్దార్‌కు వినతి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని డీల్ పురం గ్రామము 85 సర్వే నెంబర్ లో. సాగులో ఉన్న రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని, అందులో ఉన్న చెట్ల కు, నిర్మాణాలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని భూములలో హెచ్చు తగ్గులను సరి చేసి వాస్తవంగా ఎంత భూమి ఉంటే అంత భూమికి పరిహారం చెల్లించాలని, నిర్వాసితులకు ఆర్ ఆర్ ప్యాకేజి అర్హులను గుర్తించి 25 లక్షలు ప్యాకేజి ఇవ్వాలని నక్కపల్లి తహసీల్దార్ నరసింహ మూర్తి శుక్రవారం నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు.



భూములు హెచ్చు తగ్గులకు సంబందించి రీ సర్వే చేస్తామని, పరిహారం, ప్యాకేజి గురుంచి ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్తామని ఈ సందర్భంగా చెప్పారు. మండలంలోని రాజయ్య పేట గ్రామంలో సర్వే నెంబర్ 290 లో సాగు భూములకు, చెట్లకు పరిహారం ఇవ్వాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ నారాయణ రావు కి వినతిపత్రం అందజేశారు. తాసిల్దార్ని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం. రాజేష్, డీల్ పురం మాజీ ఎంపీటీసీ గింజాల వెంకట రమణ, పిక్కి గంగరాజు, పిక్కి సత్తియ్య, పిక్కి కోదండ రావు,, వాసపల్లి శివ, చిట్టిబాబు, చిరంజీవి, బాబ్జి, వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యవరంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

**కసింకోట, ప్రభాతవార్త**



బి.సి. టి కృషి విజ్ఞాన కేంద్రం, హరిపురం వారి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా వ్యవసాయ శాఖ వారి సహకారంతో శుక్రవారం కసింకోట మండలంలోని బయ్యవరం గ్రామ రామాలయంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి ప్రభాకర్ మాట్లాడుతూ కాపు కోసిన తర్వాత మామిడి, జీడిమామిడిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. డి.ఆర్.సి సహాయ వ్యవసాయ సంచాలకులు సి హెచ్ సుబ్రహ్మణ్యం వరి సాగు గురించి నారు మడి యాజమాన్యం గురించి వివరించారు. మండల వ్యవసాయ శాఖ అధికారిణి స్వప్న పచ్చ రొట్టె ఎరువుల విత్తనాలు దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు, అలాగే వివిధ రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాల గురించి వివరించారు. మండల ఉద్యాన విస్తరణ శాఖ అధికారిణి ప్రవీణ కొబ్బరి, మామిడి మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బి.సి. టి కృషి విజ్ఞాన కేంద్రం భూసార శాస్త్రవేత్త బి శ్రీహరి రావు మట్టి యొక్క ఆరోగ్య పరిరక్షణ గురించి, సహజ ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు అలాగే పశు వైద్య శాస్త్రవేత్త డా విజయ రాజ్ఞి పశు గ్రాస సాగు గురించి, వానా కాలంలో పశువుల పరిరక్షణ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బయ్యవరం రైతులు ఆశక్తిగా పాల్గొని శాస్త్రవేత్తల సలహాలు మరియు సూచనలు తీసుకున్నారు.

## ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో వ్యక్తి మృతి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు కాలుజారి కిందిపడి తలకు బలమైన గాయమై మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్నతీనార్ల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది సీఐ కె. కుమార్ స్వామి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చిన్న తీనార్ల గ్రామంలో నివాసం ఉంటున్న సిరిపల్లి మరినయ్య (45 ),తన పాత ఇంటిని నూతనంగా తయారు చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. ఆ క్రమంలో ఇంటికి పెయింటింగ్, ఎలక్ట్రికల్ పనులు చేయించేందుకు మరినయ్య పని వారితో సహా పెయింటింగ్ పని పనిచేస్తుండగా ఒక్కసారిగా కాలు జారిపడి నేలపై పడ్డాడు. ఆ పడిన సందర్భంలో తలకు బలమైన గాయం అయింది. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇది చాలా దుర్మార్గం: సిపిఎం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మృతురాలు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించడంలో అత్యంత దుర్మార్గంగా వ్యవహరించారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏం. అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్.రాయవరం మండలం, రేవు పోలవరం గ్రామానికి సమీపంలో గల సాయి మెరైన్ రొయ్యల కంపెనీ లో గత బుధవారం అనుమాన స్పందంగా మరణించిన ఒరిస్సా రాష్ట్రం, కోరాపుట్ ప్రాంతానికి చెందిన పంతొమ్మిది సంవత్సరాల గిరిజన మహిళా కార్మికురాలు హులకా అనిత ప్రాణం ఖరీదు కు రెండు లక్షల యాభై వేల రూపాయలు లెక్క కట్టి కార్మిక రాలు తల్లి కి నష్టపరిహారం ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజేష్ లు అన్నారు. హులకా అనిత మరణానికి సాయి మెరైన్ కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని, ఆమె అనారోగ్యానికి గురైతే మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడవలసిన యాజమాన్యం, సకాలంలో మెరుగైన వైద్యం అందించకుండా అనిత మరణానికి కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అనిత మరణం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సాయి మెరైన్ కంపెనీ యాజమాన్యమే పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కంపెనీ యాజమాన్యం పై పోలీసు వారు కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కార్మికులకు రక్షణ కల్పించాలని,కార్మిక చట్టాలను అమలు చేయాలని అన్నారు. అనిత ప్రాణానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఖరీదు కట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. ఎల్ జీ పాలిమర్స్, ఎస్ సేనిసా రసాయన కంపెనీ లో ప్రమాదాలు జరిగినప్పుడు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించారని,కోటవురట్ల కైలాస పట్నం మందు గుండు సామగ్రి తయారీ కంపెనీ లో ప్రమాదం జరిగి కార్మికులు మరణిస్తే పదిహేను లక్షలు నష్టపరిహారం చెల్లించారు అని గుర్తు చేశారు, అటువంటిది ఒరిస్సా రాష్ట్రం నుండి పొట్టకూటికోసం వచ్చిన వలస కార్మికురాలు అనిత కుటుంబానికి రెండు లక్షల యాభై రూపాయలు మాత్రమే నష్టపరిహారం చెల్లించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గం, ఎస్.రాయవరం మండలం లో ఇంత దారుణమైన సంఘటన జరిగితే హోం శాఖ మంత్రి నేటికి స్పందించకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సాయి మెరైన్ కంపెనీ లో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధనతోనే సత్వగుణం

**రోలుగుంట, మే 30, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించడం ఈ సందర్భంగా రోలుగుంట ఎంపీడీవో మాట్లాడుతూ నాగేశ్వరరావు మాట్లాడుతూ యోగా అనేది మన భారతీయ వారసత్వ సంపదని,యోగ సాధనతో మనిషి జీవనశైలిలో అనూహ్యమైన మార్పులు సంభవిస్తాయని,చక్కని ఆరోగ్యంతో పాటు, మనసు,బుద్ధి,ఆలోచనల్లో కూడా పరిశుభ్రమైన మార్పులు కన్పిస్తాయని ఎంపీడీవో నాగేశ్వరరావు చెప్పారు.శుక్రవారం రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా యోగా ప్రొటోకాల్ ఆసనాలు సాధన,యోగా,ప్రాణాయామం, ధ్యానంతో సత్వగుణం అలవడుతుందని,దీని వల్ల మనిషి అరిషడ్వర్గాలకు దూరంగా వుంటాడని, అప్పుడే మానసిక ప్రశాంతత,ఉల్లాసం కలుగుతుందన్నారు. పురాతనం నుంచి హిందూ సంప్రదాయంలో పలు ఆలయాలు,గృహాల్లో చేస్తున్న పూజల్లో కూడా యోగసనాలు,ప్రాణాయామం,అనేక ముద్రలు కూడా వున్నాయని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. అలాగే ఎంఈఓ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు ఉద్యోగులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలందరికీ చక్కని ఆరోగ్యం కలగాలన్న ఉద్దేశంతో చేపడుతున్న ఈ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చామని అన్నారు. ఈరోజు ఆఖరి రోజు సుమారు 200 మంది ఉద్యోగులకు యోగా మాస్టర్ ట్రైనీలుతో యోగాసనాలను ప్రాక్టీస్ చేయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట మండలంలో గల అన్ని ప్రభుత్వ ప్రైవేట్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గిరిజన మహిళ మృతిపట్ల సమగ్ర విచారణ చేపట్టాలి

- కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి: సిపిఎం డిమాండ్

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఎస్. రాయవరం మండలం గుడివాడకు సమీపంలో ఉన్న సాయి మెరైన్ కంపెనీ లో అనుమానాస్పదంగా మృతి చెందిన గిరిజన మహిళా హులకా అనిత మృతి పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన మహిళ మృతికి సంబంధించి పలు అనుమానాలు ఉన్నాయని, తక్షణమే విచారణ జరిపించి మృతురాలు కుటుంబాన్ని ఆదుకోవాలని, కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన అన్నారు. ఎస్.రాయవరం మండలం గుడివాడ గ్రామానికి సమీపంలో గల సాయి మెరైన్ రొయ్యల కంపెనీ లో ఒరిస్సా రాష్ట్రం కోరాపుట్ ప్రాంతానికి చెందిన హులకా అనిత గత నెల రోజులుగా పనిచేస్తుందని, కంపెనీ క్వార్టర్ లో నే ఉంటుందని, ఎప్పటి లాగానే బుధవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో కంపెనీలో మృతి చెందగా అక్కడినుంచి మృతదేహాన్ని యాజమాన్యం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారని, వైద్యులు అనితను పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారని అప్పలరాజు చెప్పారు. కుటుంబ సభ్యులు వచ్చేంతవరకు ఆసుపత్రిలో గల మార్చురీ నందు భద్రపరిచారు. అనిత మృతి పట్ల పలు అనుమానాలు ఉన్న కారణంగా గురువారం పోస్ట్ మార్టం నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారు. వెంటనే అనిత మృతి పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని, కంపెనీ యాజమాన్యం పై పోలీసులు కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కోరారు. పొట్ట కూటి కోసం ఒరిస్సా రాష్ట్రం నుండి వచ్చిన మృతురాలు అనిత కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల వలస కార్మికుల అనేక మంది ఈ విధంగానే మరణిస్తున్నారని సిపిఎం నాయకులు అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేస్తూ వలస కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు.1979 వలస కార్మికుల చట్టాన్ని అమలు చేసి వలస కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్.సోమేష్, ఎం.నరేష్,పి.సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**అనకాపల్లి, మే 30, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ నెల 21 నుండి నెల రోజుల పాటు నిర్వహించే యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తూ ఈ నెల 21 నుండి జరుగుచున్న యోగాంధ్ర2025 కార్యక్రమాల ప్రగతిని సమీక్షిస్తున్నారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికై ఈ నెల 21న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్లేందుకు అధికారులు, ఉద్యోగులు అంతా సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. విశాఖపట్నం వేదికగా జూన్ 21 న జరుగ నున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియపర్చే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఆర్.కె.బీచ్ నుండి భీమిలి వరకు నిర్వహించే కార్యక్రమానికి జనసమీకరణ, రవాణా, పార్కింగు, మెడికల్ క్యాంపులు తదితర ఏర్పాట్లు సంబందిత శాఖలు సమన్వయంతో పూర్తిచేయాలని తెలిపారు. పార్కింగు స్థలంలో కరెంటు సదుపాయం ఏర్పాటుచేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ జిల్లాలో ఏర్పాట్లను వివరిస్తూ జిల్లానుండి పదివేల మంది పరిశ్రమల కార్మికులను ఈకార్యక్రమానికి పంపిస్తున్నట్లు తెలిపారు. వారికి ముందుగా యోగా శిక్షణ అందించడం జరుగుతుందనన్నారు. జిల్లా నుండి మూడు జాతీయ రహదారులు ఉన్నాయని, ఆయా మార్గాలలో నిర్దేశించిన ప్రదేశాలకు వారిని తరలించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు విశాఖపట్నం జిల్లా కలెక్టరు వారితో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు హోం మంత్రి ఉద్దండపురం రాక

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం ఉదయం పాల్గొంటారని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం చెందిన పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు లు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# యోగాంధ్ర పట్ల ఉద్యోగులకు నిర్లక్ష్యం తగదు : యోగా శిక్షణకు విశేష స్పందన

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ప్రజల ఆరోగ్యమే పరమావధిగా చేపడుతున్న యోగాంధ్ర 2025 పై ఎవరైనా ఉద్యోగ నిర్లక్ష్యం వహిస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తహసీల్దార్ నర్సింహమూర్తి, ఎంపీడీవో డీ సీతారామరాజు హెచ్చరించారు.ఉపమాక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం నాలుగో రోజు పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు నాలుగో రోజు యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నరసింహామూర్తి, ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు యోగా సెక్షన్ పొందిన సచివాలయ ఉద్యోగులంతా గ్రామాల్లో ఒక్కొక్కరూ 50 మందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈసారి జరుగుతున్న 11వ అంతర్జాతీయ యోగా డే కు ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత ఉందన్నారు. మానసిక ప్రశాంతత, ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడం చక్కని ఆరోగ్యాన్ని సంపాదించుకోవడం కోసం యోగా ప్రాణాయామం ధ్యానం ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. అందుచేత ఉద్యోగులు ఈ అంశాన్ని భారంగా కాకుండా బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని సూచించారు. సుమారు 198 మంది ఉద్యోగులకు ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ కె.రఘు,యోగ గురువులు డీఎన్వీ సాయి, దవరసింగి రాంబాబు, యోగా మాస్టర్ ట్రైనర్లు ఎన్ వీ ఎస్ ఆచార్యులు,ఆదిత్య రుత్విక్, సీడీపీవో శ్రీ విద్య పలు ప్రభుత్వ శాఖల అధికారులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.







## 17వ రోజుకు జేపసి రిలే నిరాహార దీక్ష



పాడేరు,మే30,ప్రభాతవార్త

షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం కొరకు జే ఏ సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షలు శుక్రవారంతో 17 వ రోజుకు చేరుకున్నాయి. పాడేరు ఐటిడిఎ ఎదుట విజయవంతంగా నిర్వహిస్తున్న రిలే నిరహారదీక్షలకు పలు ఉపాధ్యాయ ఉద్యమ నేతలు పాల్గొని, నిరుద్యోగులతో కలిసి మద్దతు తెలియజేస్తున్నారు.

## స్పెషల్ డీఎస్సి జీపుజాతా పోస్టర్ ఆవిష్కరణ



హుకుంపేట,మే ప్రభాత వార్త:

ఏజెన్సీ ప్రాంతంలో నూరు శాతం ఉద్యోగ సాధనకు ,రాష్ట్ర ఏజెన్సీ ప్రాంత జీపు జాతాను జయప్రదం చేయాలనీ, కోరుతూ పోస్టర్ ను,మండల కేంద్రం హుకుంపేట లో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు ఆవిష్కరించారు.31వ తేదీ న సీతం పేటలో ప్రారంభం అయ్యే జీపు జాత 4 తేదిన కే ఆర్ పురం ఐటీడీఏ ఎదుట ముగుస్తుందని వారు తెలిపారు. ఏజెన్సీ లో స్పెషల్ డీ ఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలనీ,మెగా డీఎస్సి నుండి ఏజెన్సీ టీచర్ పోస్టులుమినహాయించాలని డిమాండ్ చేశారు.అరకు పాడేరు నియోజక వర్గాల్లో జూన్ 2,3 తేదీ ల్లో జీపు జాత ఉంటుందనీ, ఏజెన్సీ ప్రాంత డీఎస్సి అభ్యర్థులు, ఉద్యమ కారులు, గిరిజన ప్రజానీకం జీపు జాత సందర్భంగా మండల కేంద్రాల్లో పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తాపుల కృష్ణా రావు,హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, జిల్లా మహిళ సంఘం కార్యదర్శి సొంటేన హైమావతి, మెరకచింత మాజీ సర్పంచ్ వలసనైని లక్ష్మణ్ రావు,తడిగిరి, కొంతిలి వైస్ సర్పంచ్ లు కిల్లో రామారావు,దూరు కృష్ణ మూర్తి,నాయకులుకొర్ర అప్పారావు,పాంగి లింగ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

### ఏజెన్సీ ప్రత్యేక డిఎస్సీ ప్రకటించే వరకు

## పోరాడుదాం : ఎంపిపి లక్ష్మి



వి.ఆర్.పురం,మే 30,ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మేరకు ఎజన్సి ప్రత్యేక డిఎస్సిని ప్రకటించాలని,అప్పటి వరకు ఆదివాసీ గిరిజన సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని, ఎంపిపి కారం.లక్ష్మి పునరుద్ఘాటించారు. శుక్రవారం మండలంలోని రామవరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆదివాసి గిరిజన సంఘం,సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎజన్సి ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని, జిఒ నెంబర్ 3 ను పునరుద్ధరించాలని, ఎజన్సి ప్రాంతంలో 100 కు 100 % ఉద్యోగాలు ఆదివాసీ గిరిజనులతోనే భర్తీ చేయాలని కోరుతు, గ్రామ పంచాయతీ కార్యాదర్శికి వారు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కారం.బుచ్చమ్మ, ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు ఆసు.లక్ష్మయ్య, గొర్రె.రాజు, పీసా కమిటి సభ్యులు, మాజీ స్థానిక ప్రజా ప్రతినిధులు, సిపిఎం నాయకులు,కార్యకర్తలు,నిరుద్యోగ యువతి,యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి పొందిన వారందరూ మరింత ఎదగాలి

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,మే30,ప్రభాతవార్త:

జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందినఅభ్యర్థులందరూ మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస ఆధ్వర్యంలో పాడేరు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ వద్ద జరిగిన జాబ్ మేళాలో ఎంపికైన 54 మందికి నియామక పత్రాలను ఐటిడిఎ సమావేశ మందిరంలో కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాల వల్ల అనేక మంది ఉపాధి పొందుతున్నారని, వారంతా మరింత కష్టపడి మెరుగైన అవకాశాలు పొందాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో తొమ్మిది కంపెనీలు పాల్గున్నాయని, 183 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా 54 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిం దని, మరో 34 మందిని తదుపరి ఇంటర్వ్యూ దశకి ఎంపిక చేయడం జరిగిందని, జిల్లా నైపుణ్యబివృద్ధి అధికారి డా. పి. రోహిణి కలెక్టర్ కు వివరించారు.

## 4న మండల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

### మండల బిజెపి అధ్యక్షుడు సంపరి శివకుమార్



కొయ్యూరు మే 30 ప్రభాతవార్త

జూన్ 4న కొయ్యూరులో మండల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు సంపరి శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడంపై, అలాగే రానున్న పంచాయితీ, స్థానిక ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధానంగా చర్చ సాగుతుందన్నారు. అలాగే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోనికి మరింత తీసుకు వెళ్లేలా అనుసరించాల్సిన విధానాలపై కూడా చర్చించడం జరుగుతుందని, ఈ సమావేశానికి మండలంలోని బిజెపి ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు విధిగా పాల్గొనాలని శివకుమార్ కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ

### పిజి ఆర్ ఎస్ కు 151 ఫిర్యాదులు - యోగాంధ్రాను విజయవంతం చేయండి: జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్:



పాడేరు,మే30, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ద పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి ఆర్ ఓ కె. పద్మలత తో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 151 ఫిర్యాదులను స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారుల నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణాలు, చెక్ డ్యాం మరమ్మతులు, భూ సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ, అటవీ హక్కుపత్రాల కోసం అధికంగా వినతులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకోసంలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి పెడుతోందన్నారు. ఫిర్యాదులను నాణ్యంగా పరిష్కరించాలన్నారు. జూన్ 4వ తేదీన అరకు మ్యూజియం, రంపచోడవరంలో ఐదువేల మంది గిరిజనులతోను, 11 వ తేదీన చాపరాయి, 17 మారేడి మిల్లిలో యోగాంధ్రా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట పంచాయతీ సర్పంచ్ వంతల రత్న మాలగుమ్మి, మెట్ట బాధిపుట్టు, శరభపుట్టు గ్రామాలకు సిసి రోడ్లు నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. డుంబ్రిగుడ మండలం కురిడి పంచాయతీ గొరాపూర్ గ్రామస్తులు వి.రవికుమార్, పి. పూర్ణ తదితరులు గోరాపూర్ రైల్వే ట్రాక్ నుండి పిత్త మరిగూడ గ్రామం వరకు తారు రోడ్డు నిర్మించాలని కోరారు. హుకుంపేట మండలం రాప గ్రామస్తుడు చప్పల కామేశ్వర రావు భూమి పట్టాలను విభజించాలని వినతి పత్రం అందజేసారు. డుంబ్రిగుడ మండలం గసభ పంచాయతీ గొంది వలస గ్రామానికి తారు రోడ్డు నిర్మించాలని, గ్రామంలో ఉన్న యుపి స్కూలులో 260 విద్యార్థులు ఉన్నారని యూపి స్కూలును ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ చేయాలని కోరారు. అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ దంసరాయ్ని గ్రామస్తులు సార సీతయ్య, డి. బుచ్చమ్మ తదితరులు పట్టాదారు పాసుపుస్తకాలు కోసం దరఖాస్తు చేసారు. కొత్తూరు పంచాయతీ కొత్తవలస గ్రామానికి గ్రావెల్ రోడ్డు నిర్మించాలని జి.మోహన్ దాసు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి పి. సూర్యలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్ .కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పంచాయతీ రాజ్ ఇ ఇ జవహార్ కుమార్, టి.కొండయ్య పడాల్, ఎస్ ఎం ఐ డి ఇ నాగేశ్వరరావు, అరకు వ్యాలీ గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ కె.వేణు గోపాల్, జిల్లా ఉద్యానవన అధికారి పి.రమేష్ కుమార్ రావు, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి అప్పారావు పాడేరు తాహశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ భూముల్లో

## ఆక్రమణలు తొలగింపునకు రంగం సిద్ధం

### చింతపల్లిలో 65 మందికి రెవెన్యూ శాఖనోటీసులు జారీ.



చింతపల్లి మే 20 ప్రభాతవార్త.

ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించేందుకు రెవెన్యూ శాఖఅధికారులు రంగం సిద్ధం చేశారు. చింతపల్లి మండలం లో తొలివిడతగా ఆర్అండ్ బి స్థలాలను ఆక్రమించుకున్న వ్యక్తులు గా 65 మందిని గుర్తించారు. ప్రస్తుతం పది మందికి నోటీసులు జారీ చేశారు. శుక్రవారం అక్రమ కట్టడాలు తొలగింపు కి సర్వే నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని, లేదంటే రెవెన్యూ అధికారులు తొలగిస్తారని నోటీసుల్లో పేర్కొన్నారు. మండల కేంద్రం లోని హనుమాన్ జంక్షన్ నుంచి డిగ్రీ కళాశాల వరకు ప్రధాన రహదారికి ఆనుకుని ఇరువైలా స్థానికులు దుకాణాల ను నిర్మించుకున్నారు. ఏన్నో ఏళ్లగా ప్రజలు దుకాణాలను ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగి స్తున్నారు. అయితే హనుమాన్ జంక్షన్ నుంచి డిగ్రీ కళాశాల వరకు రహదారికి ఇరువైపులానున్న స్థలాలు ప్రభుత్వా నికి చెందినవని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. తాజాగా హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లాలోని ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న అక్రమ కట్టడాలను తొలగించాలని రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. దీంతో రెవెన్యూ అధికారులు చింతపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న కట్టడాలను స్వచ్ఛందంగా తొలగించాలని నోటీసులు ఇస్తున్నారు. అలాగే గతంలో నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించిన వ్యక్తుల కట్టడాలను కూల్చివేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు మూడేళ్ల క్రితం ఆర్.అండ్ బీ కార్యాలయం ఎదురుగా రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన దుకాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. దీంతో స్థానికుల నుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో రెవెన్యూ అధికారులు వెనక్కి తగ్గారు. అయితే ప్రస్తుతం హైకోర్టు ఉత్తర్వులను కచ్చితం గా అమలు చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి రావడంతో రెవెన్యూ అధికారులు ఆక్రమణలు తొలగించేందుకు ముందడుగు వేస్తున్నారు. అయితే రహదారికి ఇరువైపులా నిర్మించుకున్న దుకాణాలను తొలగిస్తే ఉపాధి కోల్పోతామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కార్మిక వర్గ కష్టాలు తీర్చేది సిఐటియు జెండానే..

### జిల్లా ప్రధాన కార్యదర్శి - వి ఉమామహేశ్వరరావు



అరకులోయ, మే 30, ప్రభాతవార్త :-

భారతదేశంలో ఉన్న అన్ని వర్గాల కార్మికుల సమస్యలు పై పోరాటం చేసి వారి కష్టాలు తీర్చేది సిఐటియు జెండానే అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు అన్నారులి , శుక్రవారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవం అరుకు లోయ మండలం పద్మపురం గార్డెన్ వద్ద జరిగింది. దీంట్లో బాగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు 1970 లో ఆవిర్భవించిందని, నాటి నుంచి నేటి వరకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తూ, కార్మిక వర్గానికి వెన్నుదన్నుగా ఉంటూ పదుల సంఖ్యలో కార్మిక చట్టాలు సాధించుకుని కార్మికులకు రక్షణ కవచంగా సిఐటియు నిలిచిందని అన్నారు. భారతదేశ పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మికుల కనీస వేతనం కోసం, కార్మిక హక్కుల కోసం, వారి రక్షణ కోసం, నిత్యం కార్మికులతో మమేకమవుతూ, ఐక్యం చేస్తూ, పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. మే నెల అంటేనే కార్మికుల నెలగా కార్మికులంతా గుర్తుపెట్టుకోవాలని, మే 1 న ఎర్రజెండా పుడితే భారతదేశంలో మే 30 తేదీన సిఐటియు ఆవిర్భవించిందని అన్నారు. కార్మికులలో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా దేశ సమైక్యత నింపుతూ, కార్మిక వర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా, కార్మిక వర్గ కష్టాల విముక్తి ధ్యేయంగా సిఐటియు పోరాటాలు చేస్తుందని ఆయన కొనియాడారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 లేబర్ చట్టాలు రద్దు చేసి , నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని ఇవి కార్మికులకు ఉరితాడుగా మారినాయని వాపోయారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, 44 లేబర్ చట్టాల అమలుకై జులై 9 వ తేదీ న జరగనున్న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులందరికీ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దాడి రాజు, ఆటో కార్మిక సంఘం నాయకులు రమేష్, పద్మాపురం గార్డెన్ వర్కర్స్ నాయకులు శ్రీరామ్, జగ్గారావు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిని విమర్శించే నైతిక హక్కు వైసీపీకి లేదు

## కూటమి ప్రభుత్వంతోనే ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి

### గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధిశూన్యం - టిడిపి డివిజన్ నాయకులు పాంగి, పాండురంగ స్వామి:

పాడేరు,మే30,ప్రభాతవార్త:

గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం శూన్యమని కూటమి ప్రభుత్వంలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి జరుగుతుందని టిడిపి డివిజన్ నాయకులు,మాజీ మంత్రి శ్రావణ్ కుమా ముఖ్య అనుచరుడు పాంగి, పాండురంగ స్వామిపేర్కొన్నారు. అల్లూరి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ వైసిపి నాయకురాలు,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జల్లిపల్లి సుభద్ర మహానాడులో మంత్రులు, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్ని అవాస్తవాలే మాట్లాదారని మీడియా ద్వారా చెప్పడంతో దానికి పాండురంగ స్వామి తీవ్రంగా స్పందించారు టిడిపి ప్రభుత్వ హయాంలోనే జీవో నెంబర్ 275 జీవో నెంబర్.3 తీసుకువచ్చి వేలాదిమంది ఆదివాసులకి ఉద్యోగ అవకాశాలు కల్పించమని తద్వారా ఆయా కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెంది వారి కుటుంబంలో గ్రూప్ వన్ అధికారులుగా గ్రూప్-2 అధికారులుగా గ్రూప్-4 ఉద్యోగస్తుల్లో ఆర్థిక అభివృద్ధి తో హాయిగా ఉన్నారంటే దానికి కారణమే ఎన్ టి ఆర్, నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానమేనని అది మరచి వైసిపి నాయకులు టిడిపి పార్టీ టీడీపీ నాయకులపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని అయన విమర్శించారు. వై సి పీ నాయకులు బురదజల్లే కార్యక్రమాలు మానుకోవాలని హితవు పలికారు. టిడిపి ఏర్పాటు అయిన తర్వాత గిరిజన ప్రాంతం అభివృద్ధికై ఐటిడిఏలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంట్రైనెడ్ డిఎస్సి ల ద్వారా ప్రతి కిలోమీటర్ కి ఒక స్కూలు ఏర్పాటు చేసి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసామని ఇప్పటికే 9 డీఎస్సీ ల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించమని గత వైసిపి ప్రభుత్వ హయాంలో గిరిజన విద్యార్థులకు ఉపయోగపడే కార్పొరేట్ విద్య బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అంబేద్కర్ విదేశీ విద్యను గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని జీవో నెంబర్.3 రద్దు అయిన తర్వాత కనీసం పట్టించుకోలేని స్థితిలో గత వైసిపి ప్రభుత్వం ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గిరిజన మ్యూజియం లంబసింగ్లో కనీస అభివృద్ధి చేయలేని దుస్థితిలో గత వైసిపి ప్రభుత్వం మిగిలిపోయిందని, కొయ్యూరు మండలంలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ గత మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించి కనీస పనులు చేయలేని పరిస్థితి వైసీపీ ప్రభుత్వంలో దాపరించిందన్నారు. జీకే వీధి జీ మాడుగుల మండలాల్లో



కాఫీ పాల్పింగ్ యూనిట్ 7.5 కోట్లతో గత మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి కనీసం 25% పనులు కూడా అవ్వలేని దుస్థితి గత వైసిపి ప్రభుత్వంలో దాపరించిందని ఇది ఎంత దుర్మార్గమో ప్రజలు ఆలోచిస్తున్నారని, బాక్సైట్ కోసం మాట్లాడే వైసిపి నాయకులు రాస్ ఆల్కహాయంతో, పెన్నా ప్రతాప్ రెడ్డి తో ఒప్పందం చేయించి మాకవరపాలెంలో బాక్సైట్ కాల్ సైట్ శుద్ధి కేంద్రం పెట్టించిందే వైసిపి నాయకులు అది మర్చిపోవద్దని నవరత్నాల పేరుతో ప్రజలకు మోసం చేసినందుకే ప్రజలు వైసీపీని తగిన గుణపాఠం చెప్పారాని అభివృద్ధి సంక్షేమాన్ని గాలికొదిలి పరిపాలన చేశారు కాబట్టే కనీసం ప్రతిపక్ష హోదా కూడా వైసీపీకి ప్రజలు ఇవ్వలేదన్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో ట్రైకార్ చైర్మన్ ట్రైగర్ మెంబర్లను నియమించి జీతాలు ఇచ్చారే తప్పా ఎవ్వరికీ కూడ రుణాలు ఇవ్వలేదని గతంలో టిడిపి హయాంలోనే ట్రైకార్ ద్వారా ట్రాక్టర్లు పిల్లర్లు ఆటోలు జీపులు ఇచ్చి నిరుద్యోగులకు ఆదుకున్న చరిత్ర తెలుగుదేశం పార్టీకే ఉందని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ఆదివాసి ప్రాంత అభివృద్ధి కోసమే ఆలోచిస్తుందని దాంట్లో భాగంగానే కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేకే వైసీపీ నాయకులు టిడిపి ప్రభుత్వం పై విమర్శలు చేస్తుందని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు రాంబాబు హుకుంపేట మండల టిడిపి కార్యదర్శి సిర్గం సూర్యకాంతం మాజీ సర్పంచ్ వెంకటరావు నాయకులు టమికె నూకరాజు,ఉబ్బటి సాగర్, గడుతుల మురళి, జంపారంగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### ఈ. ఈ. ఎల్. చినబాబు పాత్రుడు.

చింతపల్లి మే 30 ప్రభాతవార్త.

చింతపల్లి మరియు జీకే విధి మండల పరిధిలోగల అన్ని గ్రామాలకు నేడు(శనివారం) విద్యుత్తును నిలుపుదల చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ చినబాబు పాత్రుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు లైన్లో మరమ్మత్తులు చేస్తున్నామని తెలిపారు. ఈ కారణంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం రెండు గంటల వరకు కరెంటును నిలుపుదల చేస్తున్నామని అన్నారు. చింతపల్లి మరియు జీకే వీధి మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు విద్యుత్ శాఖతో సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## ఉపాధి హామీ పనుల బకాయిలు వెంటనే చెల్లించాలి

### గిరిజన సంఘం మండల కార్యదర్శి ముర్ల చంటిబాబు.



చింతపల్లి మే 30 ప్రభాతవార్త.

గూడెం కొత్త వీధి మండలం ఏ. దారకొండ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల బకాయిలను వెంటనే చెల్లించాలని జీకే వీధి మండలం గిరిజన సంఘం మండల కార్యదర్శి మురళి చంటిబాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ. దారకొండ పంచాయతీలోని గొల్లపల్లి, పెబ్బంపల్లి, తడకపల్లి, నల్లమోక, చిలక వీధి దుర్గం, జాజుపాకలు గ్రామాలతో కలిపి 16 పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో ఇంతవరకు బకాయిలు చెల్లించలేదన్నారు. ఈ బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేసి , ఉపాధి హామీ కూలీలకు బకాయిలు చెల్లించాలన్నారు. ఏ .దారకొండ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నప్పటికీ రెండు నెలలుగా బకాయిలు చెల్లించడం లేదన్నారు. ఈ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ బకాయిలను విడుదల చేయకపోతే కూలీలను సంఘటితపరిచి ఎన్ ఆర్ జి ఎస్ ఆఫీసును ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిలకల సోమరాజు, ముళ్ళ శ్రీనుబాబు, పేతురు, గంగరాజు, పెద్దబ్బాయి ,సత్యమూర్తి ,లక్ష్మయ్య ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## గొబ్బిలమడుగులో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం





రాజవొమ్మంగి, మే 30, ప్రభాతవార్త

శుక్రవారం గొబ్బిలమడుగు గ్రామంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. 35 మంది రోగులకు ఏ. ఎన్. యం కృష్ణవేణి బి. పి. సుగరు, అన్ని రకాల వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏ. ఎన్. కృష్ణవేణి, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు , దేవి, వెంకటలక్ష్మి, రాఘవ, అంగన్వాడీ వర్కర్ రత్నం పాల్గొని వైద్యసేవలను సహాకారం అందించారు.

### 2వ తేదీ నుండి ఆశ్రమ పాఠశాలల్లో

## దోమల మందు పిచికారీ



రాజవొమ్మంగి, మే 30, ప్రభాతవార్త

జూన్ రెండో తేదీ నుండి మండలంలో అన్ని ఆశ్రమోన్నత పాఠశాలలు, ఏ.పి. ఆర్ ప్రాథమికొన్నత, పాఠశాల, కళాశాలల్లో దోమలమందు పిచికారీ ప్రారంభించడం జరుగుతుందని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ తెలిపారు. పాఠశాలలు ప్రారంభించే నాటికి పిచికారీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఎంపిక చేసిన 25 గ్రామాల్లో 24 గ్రామాల్లో పిచికారీ మొదటి విడత పూర్తి అయ్యిందని అన్నారు. రాజవొమ్మంగిలో శుక్రవారం పిచికారీ ప్రారంభించడం జరిగిందని వివరించారు. మండలపరిషత్ కార్యాలయంలో పిచికారీని చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి సంధ్యారాణి, హెచ్. వి. లక్ష్మమ్మ, హెల్త్ అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, పిచికారీ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.3,97,350 విలువగల 79.47 కిలోల గంజాయి పట్టివేత

### పోలీసు వాహనతనిఖీల్లో పట్టుబడిన గంజాయి స్మగ్లర్

కొయ్యూరు మే 30 ప్రభాతవార్త



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు గంజాయి తరలిస్తున్న స్మగ్లర్ పట్టుబడిన సంఘటన ఇది. కొయ్యూరు ఎస్సై పి.కిశోర్ వర్మ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ముందస్తుగా గంజాయిరవాణా గూర్చి వచ్చిన సమాచారంపై శుక్రవారం మధ్యాహ్నం మధ్యాహ్నం మండలంలోని చీడిపాలెం పంచాయితీ ములకలపాడు గ్రామ శివార్లలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, అన్నమయ్యజిల్లా , పెద్దపాలెం గ్రామానికి చెందిన చినమేకల శ్రీనివాసులు అనే వ్యక్తి ఒరిస్సా నుండి 79.47 కిలోల గంజాయిని కారులో బెంగళూరుకు తరలిస్తూ పట్టుబడ్డాడు. దీనితో నిందితుడిని కారుతో సహ స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. కాగా పట్టుబడిన గంజాయి విలువ రూ. 3,97,350లు ఉంటుందని కొయ్యూరు ఎస్ఐ కిశోర్ వర్మ వివరించారు.

### బాల్య వివాహాలను నివారించడమే

# కిశోర వికాసం లక్ష్యం

### మహిళ పోలీస్ నీలవేణి



డుంబ్రిగుడరూరల్ మే 30 ప్రభాత వార్త:

కొల్లాపూటు పంచాయితీ పరిధి గల బిట్రగండ గ్రామంలో ప్రజావేదిక స్థలంలో శుక్రవారం నేచర్ సంస్థ డీకే ఆస్ట్రియా గిరి వికాసం ప్రాజెక్టులో భాగంగా కిశోర బాల బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సచివాలయం మహిళా పోలీస్ నిలవేణి పాల్గొని మాట్లాడుతూ బాల బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కిశోర వికాసం, వేసవి సెలవుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కిషోర్ బాలికల ఆరోగ్యము, వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకోవలసిన జాగ్రత్త పై అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరమని దానివల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. అనంతరం పోక్స్ చట్టం, ఆత్మ రక్షణ, వృత్తి విద్య జీవన ఉపాధి, హక్కులు చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు, కిశోర బాలికలు,స్వయం సహాయక సంఘ సభ్యులు,నేచర్ సంస్థ సిబ్బంది సింహాచలం కస్తూరి కావ్య, అంగన్వాడి కార్యకర్త అప్పలమ్మ వార్డు సభ్యులు సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నీ ఉన్నా... పనులు ప్రారంభం సున్న...!

### ఏళ్లు గడుస్తున్నా,నోచుకోని జీసీసీ పెట్రోల్ బంకు నిర్మాణ పనులు



రాజవొమ్మంగి, మే 30, ప్రభాతవార్త

అన్నీ పనులు ప్రారంభం సున్నా అనే చందంగా జి. సి సి. పెట్రోల్ బంకు నిర్మాణ పనులు పరిస్థితి అలా ఉంది. వివరాల్లోకి వెళితే మండలంలో జడ్డంగి గ్రామశివారున 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే జి. సి. సి పెట్రోల్ బంకు నిర్మాణానికి జిల్లాకలెక్టర్ తో బాటు అన్ని శాఖలు అనుమతులు, రెవిన్యూ భూమి కేటాయింపు జరిగి రెండు సంవత్సరాలు అవుతున్నా నేటికీ పనులు ప్రారంబానికి నోచుకోలేదు. గతంలో ఆర్. అండ్ బి. రోడ్డు నేడు జాతీయ రహదారిగా మారింది. పెట్రోల్ బంకు స్థలం కంటే జాతీయ రహదారి ఎత్తుగా ఉండటంతో బంకు నిర్మాణ ప్రాంతాన్ని పూర్తిగా మట్టితో కప్పాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు ఆనడంతో పనులు ఆగిపోయాయి. ఈ ఏడాది ఫిబ్రవరి ఏడో తేదీన జడ్డంగి గ్రామంలో జాతీయ రహదారి పనులులో చేయాల్సిన అప్రోచ్ రోడ్డు పనులు పరిశీలనకు రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ వచ్చారు. సబ్ కలెక్టర్ దృష్టికి స్థానిక పెద్దలు, రంపచోడవరం జి. సి. సి డి. యం పార్వతీశం సమస్యను వివరించారు. హైవే కాంట్రాక్టర్ తో మాట్లాడి మట్టితో నింపడానికి సహకరిస్తానని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. బంకు స్థలం లోతుగా ఉందనే ఒక్క కారణంతో పనులు ప్రారంబానికి నోచుకోలేదు. బంకు నిర్మాణం పూర్తి అయితే ప్రభుత్వానికి ఆదాయంతో బాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి.


## ఏజెన్సీ డాక్టర్ అచ్యుత్ జనపరెడ్డిని ట్విట్టర్ ద్వారా అభినందించిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

చింతపల్లి మే 30 ప్రభాతవార్త.



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అచ్యుత్ జనపరెడ్డి ను రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ అభినందించారు. ఈనెల 28వ తేదీన ఆరు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి అకాల ప్రసవం కారణంగా మార్గమధ్యంలో ప్రసవం జరిపించి తల్లి బిడ్డను సురక్షితంగా రక్షించిన డాక్టర్ అచ్యుత్ సేవలను కొనియాడుతూ పలు పత్రికలలో వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆరోగ్య శాఖ మంత్రి తన ఎక్స్ ఖాతాలో ఉద్యోగ ధర్మాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న డాక్టర్ అచ్యుత్ కు, అలాగే సిస్టర్ ఝాన్సీ కి అభినందనలు. కొన్ని ప్రతికూల పరిస్థితులలో కూడా అంకితభావంతో సేవలందిస్తూ పవిత్రమైన వైద్య వృత్తికి వన్నె తెస్తున్న వైద్య సిబ్బందికి వందనాలు అని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ట్విట్టర్ ద్వారా తెలియజేశారు.

## సీతంరాజు సుధాకర్‌కు ఘన సన్మానం



విశాఖపట్నం, మే 30. ప్రభాతవార్త

ఈ నెల 27 నుండి మూడు రోజులు పాటు కడప జిల్లాలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడుకు విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలను పెద్ద సంఖ్యలో తరలించి మహానాడు విజయవంతం అయ్యేందుకు తన వంతు కృషి చేసిన టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి,రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ను రాష్ట్ర మరపడవల సంఘం కార్యదర్శి, 35వ వార్డు టీడీపీ క్లస్టర్ ఇంచార్జి మున్నం బాలాజీ ఘనంగా సత్కరించారు.పార్టీ శ్రేణులు కడపకు రాక పోకలకు గాను తన సొంత ఖర్చులు భరించడంతో పాటు పార్టీకి 25 లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన సందర్భంగా సుధాకర్ ను అభినందనలతో ముంచెత్తారు. సీతంరాజును శాలువాతో సత్కరించి పండ్ల బొకేను అందజేసి శుభాభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో సీతంరాజు మరింతగా రాణించి ఉన్నత పదవులు పొందాలని మున్నం బాలాజీ ఆకాంక్షించారు.జూన్ 10న జరుగు గంగాదేవి పండుగకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉరుకూటి నారాయణరావు, కొండమ్మ,టీడీపీ నేతలు పెంటపల్లి సత్యనారాయణ, ఇ.సీతారాం భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీపతి సేవలను కొనియాడిన ఐటీడీఏ పిఒ ఘనంగా పదవీ విరమణ సభ.



చింతూరు మే 30 ప్రభాతవార్త.

చింతూరు ఐటిడిఏ పరిధిలోని పోలవరం ఆర్ అండ్ ఆర్ యూనిట్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేసిన గిడ్డి లక్ష్మీపతి శుక్రవారం పదవీ విరమణ చేశారు. రెవెన్యూ శాఖలో దాదాపు 38 సంవత్సరాలుగా సేవలను అందించిన ఆయాన అందరికీ చిరపరిచితుడే, తన మన భేదం లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించడంతోపాటు మనసు విప్పి మాట్లాడటం ఆయన తత్వం. మృదుస్వభావి తన సిబ్బందితో పాటు ప్రజలతో పాటు ఆయన మెలిగిన విధానం అందర్నీ ఆకట్టుకుంటుంది. ఆయన తోటి ఉద్యోగులు సైతం ఆయన పనితీరును హర్షిస్తారు. అటువంటి మంచి స్వభావమున్న లక్ష్మీపతి శుక్రవారం పదవీ విరమణ చేయడంతో చింతూరు ఐటీడీఏ కార్యాలయం సమావేశం మందిరంలో వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలవరం ఆర్ అండ్ ఆర్,భూసేకరణ వంటి అంశాల్లో లక్ష్మీపతి పనితీరును ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కొని ఆడారు. పదవి విరమణ తర్వాత ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో మెలగాలని, విధి నిర్వహణలో కుటుంబానికి దూరంగా ఉన్న ఆయన కుటుంబంతో మెలగాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి పద్మలత, కుటుంబ సభ్యులతో పాటు పోలవరం స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, ఏ పి ఓ జనార్దనరావు, ఏ ఓ రాజకుమార్,ఆయన తోటి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తాసిల్దారు రెవెన్యూ అధికారులు ఐటీడీఏ, సబ్ కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 16 వినతులు

జీవీఎంసీ ఛీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు

విశాఖపట్నం మే-30 ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 16 వినతులు వచ్చాయని జీవీఎంసీ ఛీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఛీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 16 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 01, 4వ జోన్ కు 02, 5వ జోన్ కు 09, 7వ జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

### జూన్ 6న 4వ జోన్‌లో బహిరంగ వేలం నిర్వహణ

విశాఖపట్నం మే-30 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4 జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్ , మెయిన్ ఆఫీ కాంటీన్ నకు జూన్ 6వ తేది ఉ.గం.11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ దుకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయము, కనకలదిబ్బ వాణిజ్య సముదాయము లలోని మిగిలిన దుకాణాలకు మరియు జివిఎంసి మెయిన్ ఆఫీస్ కాంటీన్, అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ షిప్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు 06-06-2025 తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో 4వ జోనల్ కార్యాలయం లోని పర్యవేక్షకును సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.

### జూన్ 15వ తేదీన రాష్ట్ర లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ ప్రారంభం

-చదరం తులసిరామ్



గాజువాక,మే 30,ప్రభాతవార్త:

యువతకి అంత్యంత ప్రాధాన్యత నిస్తున్నటువంటి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ ప్రారంభిస్తున్నామని అధ్యక్షులు చదరం తులసీరామ్ తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా జిల్లాల వారీగా, లోకేష్ ప్రజాశక్తి టీం సిద్ధమైందని, అఫీషియల్ గా జూన్ 15వ తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు ప్రారంభిస్తామని మహానాడు కి వెళ్లి వచ్చిన అనంతరం తులసిరామ్ శుక్రవారం మీడియా కి తెలియజేశారు.

### రెడ్డిపల్లి గ్రామ డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంతో రోడ్లు, వీధులలో ప్రవహిస్తున్న మురికినీరు





పద్మనాభం,మే 30,ప్రభాతవార్త:



మండలంలో రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో మురికినీరు రోడ్లు, వీధులలో ప్రవహిస్తుంది. దీంతో గ్రామ ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. అయితే వర్షం కురిస్తే రోడ్లు, వీధులు జలమయమవుతాయి. శుక్రవారం సాయంత్రం కురిసిన బారీవర్షం వల్ల గ్రామంలో ఉన్న డ్రైయినేజీ మురికినీరు ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చేసింది. నియోజకవర్గంలో ఇదే మేజరు పంచాయతీ. అయినప్పటికీ డ్రైయినేజీ వ్యవస్థ బాగుపడలేదంటే అతిశయోక్తి కాదు. కొన్ని వీధులలో మురికినీరు ఇళ్లలలోకి కూడా పారుతుంది. దీంతో యజమానులు గిన్నెలతో బయటకి తోడుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల మురికినీరుతో తమకు పాట్లు తప్పలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పద్మనాభం మండలంలో గ్రామ స్థాయి అధికారులకు యోగాపై శిక్షణపూర్తి

పద్మనాభం,మే 30, ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఒ విజయకుమార్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి గ్రామ స్థాయి అధికారులకు యోగాపై ఇచ్చిన శిక్షణ కార్త్రక్రమం శుక్రవారంతో ముగిసింది. ఉదయం నుండి గ్రామ, మండలస్థాయి అధికారులకు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులకు మండల పరిషత్, వెలుగు కార్యాలయంలో శిక్షకులు యోగాపై శిక్షణ ఇచ్చారు. వీరు త్వరలో గ్రామస్థాయిలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని చెప్పారు.

### ఘనంగా సిఐటియు 55 వ ఆవిర్భావ దినోత్సవం

గాజువాక,మే 30,ప్రభాతవార్త:




సిఐటియు 55 వ ఆవిర్భావ దినోత్సవం పాత గాజువాక జంక్షన్ లో ఘనంగా జరిగింది. శుక్రవారం జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గొలగాని అప్పారావు జనరల్ సెక్రెటరీ డే అండ్ నైట్ పారిశుద్ధ్యం కార్మికులతో నిర్వహించారు. కార్మిక వర్గం ఐక్యత కోసం, వర్గ దోపిడీకి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను ఉధృతం చేయడానికి ఉద్దేశించబడింది సిఐటియు అని అన్నారు. కార్మిక హక్కుల కోసం పోరాటం, కార్మిక వర్గ ఐక్యత మరియు సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తాము సిఐటియు చేపడుతున్న స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు వర్కర్స్ సమస్యపై స్పందిద్దాం సిఐటియు కార్యక్రమాలకు మద్దతు తెలుపుదాం అని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యపోరాటాలు సాగించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో పద్మ, మంగ, అరుణ, అప్పల నర్సమ్మ, మన్మధ రావు, నాగేశ్వర రావు, కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

## నోటి క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి

### ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం లో అపోలో వైద్యులు

ఆరిలోవ , మే 30, ప్రభాతవార్త




నోటి క్యాన్సర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని, పొగాకు వినియోగ దారులు, మద్యం వినియోగదారులు హెచ్ పి వి -16 ఇన్ఫెక్షన్ ఉన్నవారు, నోటి గాయాలు ఉన్నవారు తప్పనిసరిగా కాన్సర్ పరీక్షలు చేయించుకోవడం శ్రేయస్సుకరమని అపోలో వైద్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆరిలోవ హెల్త్ సిటీలో ఉన్న అపోలో ఆసుపత్రిలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నోటి క్యాన్సర్ పై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సదస్సు లో అపోలో వైద్యులు మాట్లాడుతూ ప్రపంచంలో నోటి క్యాన్సర్ కేసుల్లో దాదాపు మూడింట ఒక వంతు భారతదేశంలోనే కనిపిస్తున్నాయని, ప్రతి ఏడాది ఇక్కడ 77 వేలు కొత్త కేసులు బయటపడుతుండగా 52 వేలు మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ క్యాన్సర్ ల పడిన వారిలో మనుగడ రేటు కేవలం 50 శాతం వద్ద ఉందని అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఇది చాలా తక్కువ అన్నారు. భారత దేశంలో పెరుగుతున్న పొగాకు వినియోగం ఆందోళనకరమైన ధోరణిలో ఉందన్నారు. మద్యం, పాన్ పొగాకు మరియు ఇతర మత్తు పదార్థాలపై ఖర్చు పెరిగినట్లు సర్వేలు వెల్లడించడం విచారకరమన్నారు. పొగాకు కు స్వస్తి చెప్పితే క్యాన్సర్ అనే మహమ్మారి దూరమవుతుందన్నారు. ఈ సదస్సులో క్యాన్సర్ వైద్యులు సర్జన్ డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ సుమన్ దాస్, డాక్టర్ వి. ప్రదీప్, డాక్టర్ కే ధీరజ్ కుమార్, డాక్టర్ ఆదినారాయణ, న్యూరో సర్జన్ రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## యూజీడీ పనుల్లో నాణ్యత లోపం..

### నాణ్యతలేని పనులు - పట్టించుకోని అధికారులు

ఆరిలోవ, మే 30, ప్రభాతవార్త

లాభాల పైన ఉన్న దృష్టి.. నాణ్యత మీద లేదా..? సంబంధిత అధికారులు ఎందుకు స్పందించట్లేదు...? లేదా మామూలు మత్తులో ఊగుతున్నారా అని యు జి డి పనులపై ఆ ప్రాంత ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే... తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పెదగదిలి, సాలిపేట, చినగదిలి, దీనదయాళపురం సర్వీస్ రోడ్ లో యు జి డి పనుల నిమిత్తం రోడ్డు మధ్యలో పైప్ లైన్ వేశారు. పైపులు వేసి రెండు నెలలు కే నాణ్యత లోపం కళ్ళ ముందు కనిపిస్తుంది. పెదగదిలి సర్వీస్ రోడ్లో మూడు రోజుల క్రితం మాన్యువల్ వద్ద పెద్ద గుంత ఏర్పడింది. మ్యానువల్ చుట్టూ వేసిన నాసిరకం మెటీరియల్స్ కారణంగానే ఇంత పెద్ద గొయ్యి ఏర్పడిందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతలేని రోడ్డు పనులు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని, నాణ్యత ప్రమాణాలపై చర్యలు తీసుకోవలసిన అవసరం లేదా అని అధికారులను, ప్రజా ప్రతినిధులను స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి నాణ్యత పాటించకుండా రోడ్డు పనులు చేస్తూ.. ఖజానాను దాచేస్తూ ప్రజల సొమ్మును దోచేస్తున్న కాంట్రాక్టర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామంటూ స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని ఆ ప్రాంత ప్రజల కోరుతున్నారు

## జ్ఞానాపురంలో విషాద సంఘటన

### ఉరి వేసుకుని ఉసురు తీసుకున్న 16 ఏళ్ల బాలిక

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి నానాపురంలో విషాద ఘటన చోటుచేసుకుంది.. 16 ఏళ్ల బాలిక బాత్రూమ్ లో ఉరి వేసుకుని ప్రాణం తీసుకుంది.్ఞానాపురం లో జరిగిన ఈ సంఘటనతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతురాలి తండ్రి నిమ్మల శ్రీను తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మృతి రాలు నిమ్మల కీర్తిమయి (16) ఇటీవల 10 వ తరగతి పరీక్షల్లో పాస్ అయి ఇంటర్ లో చేరేందుకు సిద్ధమవుతుంది. శుక్రవారం రోజు ఉదయం అందరి పిల్లలతో ఆడుకుని, అక్క చెల్లిల గొడవతో కీర్తి బాత్ రూమ్ లోకి వెళ్ళి మధ్యానం 3 గంటల వరకు రాక పోవడంతో బంధువులకు చెల్లెళ్ళు చెప్పినట్టు తెలిసింది. వారు వచ్చి పరిశీలన చేయగా కీర్తి బాత్ రూమ్ లో ఉరి వేసుకో ఉన్నట్టు చూసి కంచరపాలెం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సాయంత్రం సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. మృతురాలికి ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నారు. వారంతా ఈమె కంటే చిన్న వారని తండ్రి తెలిపారు. 16 ఏళ్ల కూతురూ తిరిగి రాని లోకాలకు వెళ్లిపోవడంతో తల్లి, బంధువులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. గత 2 ఏళ్లుగ్జా్నాపురం గెడ్డ వీధి లో అద్దెకు ఉంటున్నట్టు నిమ్మల శ్రీను తెలిపారు. ఈ మరణం పై స్థానికులు ఎలాంటి ఆరోపణలు చేయక పోవడం తో అక్క చెల్లిల అలకతో ఇలా జరిగిందా, మరేదైనా కారణం ఉందా అనేది పోలీసులు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కేసును కంచరపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయంలో చోరీ

### గంటల వ్యవధిలో నేరస్థుడు అరెస్టు

### 7.6 గ్రాములు బంగారం,2,900 గ్రాముల వెండి స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఏడిసిపి మోహన్ రావు



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) :

నగరంలోని వన్ టౌన్ పరిధిలోని ఓ ఆలయంలో చోరీ చేసిన నేరస్తుడ్ని పోలీసులు గంటల వ్యవధిలో పట్టుకున్నారు. ఈ మేరకు నిందితుడిని శుక్రవారం ఉదయం వన్ టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హాజరు పరిచి కేసు వివరాలను క్రైమ్ ఏ డి సి పి మోహన్ రావు వెల్లడించారు. స్థానిక వన్ టౌన్ ఏరియాలోని దుర్గ గుడిలో చోరి జరిగినట్టు తమ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు అందిందని మోహన్ రావు తెలిపారు. పాత నేరస్థుడు చోరీకి పాల్పడి ఉండవచ్చని భావించి వెంటనే తమ సిబ్బందిని అప్రమత్తం చేశామని గంటల వ్యవధి లోనే చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకున్నాం అని చెప్పారు. అతను నుండి ఆలయంలో చోరీచేసిన వెండి కిరీటంతో పాటు వివిధ చోరీలు చేసిన పది నేరాలకు సంబంధించి 2,900 గ్రాముల వెండి, 7.6 గ్రాములు బంగారం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కి తరలించామన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. సమావేశంలో క్రైమ్ ఎసిపి లక్ష్మణరావు, సీఐలు జీడి బాబు, శ్రీనివాసరావు, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

### అపెక్స్ ఇండియా గ్రీన్ లీఫ్ అవార్డ్స్ 2024లో పర్యావరణ శ్రేష్ఠతలో అదానీ గంగవరం పోర్ట్ ప్లాటినం అవార్డును గెలుచుకుంది.




విశాఖపట్నం: మే 30, 2025 ప్రభాతవార్త

భారతదేశంలోని అత్యంత లోతైన మరియు ఆధునిక ఓడరేవులలో ఒకటైన అదానీ గంగవరం పోర్టు, 9వ అపెక్స్ ఇండియా గ్రీన్ లీఫ్ అవార్డ్స్ 2021లో పర్యావరణ శ్రేష్ఠతలో ప్లాటినం అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డు స్థిరత్వం, ఆవిష్కరణ మరియు ఉత్తమ పర్యావరణ పద్ధతులలో పోర్ట్ యొక్క అత్యుత్తమ విజయాలను గుర్తిస్తుంది. ఇది గంగవరం పోర్టుల అత్యాధునిక గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కూడా గుర్తిస్తుంది. గాలి మరియు నీటి నాణ్యత నిర్వహణ, వ్యర్థాల తగ్గింపు మరియు రీసైక్లింగ్ కార్యక్రమాలు, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి మరియు ఇంధన సామర్థ్య చర్యలతో సహా వివిధ పర్యావరణ కార్యక్రమాల ద్వారా స్థిరమైన ఓడరేవు కార్యకలాపాలను ప్రోత్సహించడంలో అదానీ గంగవరం పోర్టు నిరంతర ప్రయత్నాలను ఈ అవార్డు హైలైట్ చేస్తుంది. వీటిలో నిరంతర పరిసర గాలి నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థల అమలు, పూర్తిగా యాంత్రికీకరించిన కార్గో నిర్వహణ, ఇంటిగ్రేటెడ్ ట్రక్ టార్పాలిన్ సౌకర్యాలు, యాంత్రికీకరించిన వాడ్ స్వీపింగ్ మరియు ఓడరేవు ప్రాంగణంలో సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌లను పూర్తిగా నిషేధించడం ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణకు పోర్టు యొక్క చురుకైన విధానం భవిష్యత్ తరాలకు సహజ వనరులను సంరక్షిస్తూ స్థిరమైన ఆర్థిక వృద్ధిని పెంపొందించాలనే దాని దృష్టికి అనుగుణంగా ఉంటుంది. ఈ సందర్భంగా అదానీ గంగవరం ఫోర్ట్ లిమిటెడ్ మేనేజర్ మాట్లాడుతూ, “9వ అపెక్స్ ఇండియా గ్రీన్ లీఫ్ అవార్డ్స్ 2024లో పర్యావరణ శ్రేష్ఠతలో ప్లాటినం అవార్డును గెలుచుకోవడం అదానీ గ్రూప్‌కు ఒక ముఖ్యమైన విజయం అని మేము సంతోషంగా ఉన్నాము. “ఈ అవార్డు పర్యావరణ శ్రేష్ఠత పట్ల మా నిబద్ధతకు నిదర్శనం. పర్యావరణ సంరక్షణ మా వ్యాపార వ్యూహంలో అంతర్భాగమని నిర్ధారించుకోవడం ద్వారా స్థిరమైన మౌలిక సదుపాయాలు మరియు బాధ్యతాయుతమైన కార్యకలాపాలలో నాయకత్వం వహించడానికి మేము అంకితభావంతో ఉన్నాము. పోర్ట్ యొక్క చురుకైన పర్యావరణ కార్యక్రమాలు మరియు కమ్యూనిటీ నిశ్చితార్థ ప్రయత్నాలు దేశంలో స్థిరమైన పోర్ట్ కార్యకలాపాలకు దీనిని ఒక ప్రమాణంగా నిలిపాయి


## బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్ కావలెను

విశాఖ నగరంలో పని చేయుటకు అనుభవం కలిగిన పాత్రికేయులు కావలెను. పత్రికా రంగంలో వారికి ఉన్న అనుభవంను బట్టి బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్‌ల ఎంపిక జరుగుతోంది.

35 ఏళ్లబయస్సు, స్థానికంగా నివాసం ఇంటర్‌లేదా డిగ్రీ ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 03-06-2025 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

‘వార్త’ కార్యాలయము

ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, నియర్ లక్ష్మీగణపతి టెంపుల్

ఫోన్ నెంబర్లు : 98483 06312, 9394447666

## సబ్ ఎడిటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. వార్తలో పనిచేయుటక సబ్‌ఎడిటర్లు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 03-06-2025 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

‘వార్త’ కార్యాలయము

ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, నియర్ లక్ష్మీగణపతి టెంపుల్

ఫోన్ నెంబర్లు : 98483 06312, 9394447666

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## ఘనంగా సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం

పాచిపెంట, మే 30 ప్రభాతవార్త: పాచిపెంట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో శ్రామిక మహిళా నేత, సిఐటియు నాయకులు కొత్తకోట పార్వతీదేవి ఆధ్వర్యంలో సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు, హమాలీ కార్మికులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ




ఈశ్వరరావు, శ్రామిక మహిళ నేత సిఐటియు నాయకులు కె.పార్వతీదేవి మాట్లాడుతూ 1970 సంవత్సరంలో కొన్ని వందల మంది సభ్యులతో ఏర్పడిన సిఐటియు నేడు 65 లక్షల మందితో సభ్యులతో దేశంలో అత్యున్నత పోరాట స్ఫూర్తి కలిగి భారతదేశంలో మొనగాడుగా నిలిచిందని కొనియాడారు. సిఐటియు ఆవిర్భావ దినం సందర్భంగా కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తమ సమస్యలు పరిష్కారం కోసం కేంద్రంలో మోడీ అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జూలై 9న జయప్రదం చెయ్యాలని డిమాండ్ చేశారు. జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యమలీల ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## నేలబావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతుదేహం గుర్తింపు

రామభద్రపురం, మే 30 ప్రభాతవార్త: రామభద్రపురం మండలం పరిధిలో గల అరికాతోట గ్రామం రెవిన్యూలో శుక్రవారం నేల బావిలో గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై వెలమల ప్రసాద్‌రావు తెలిపారు. పురుషుని శరీరంపై ఎరుపు నలుపు రంగు షర్ట్ ఉంది. 43 సంవత్సరాల వయసుగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## యోగాతో ఆరోగ్యం: ఎమ్డీఓ ఉమామహేశ్వరి

కురుపాం, మే 30 ప్రభాతవార్త: యోగాను అలవాటు చేసుకుని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఎంపిడిఓ జె.ఉమామహేశ్వరి సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ



మందిరంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా ఎంఈఓ కార్యాలయం వరకు యోగాంధ్రపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమాలు జూన్ 21వ తేదీ వరకు నిర్వహిస్తున్నయని, ప్రజలందరూ యోగా చేయడం ద్వారా మనసిక, శారీరక దృఢత్వాన్ని పెంచుకోవడంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఐసిడిఎస్, వెలుగు, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల నుంచి సరుకులు తీసుకోండి : సిఎస్‌డిటి

సాలూరు, మే 30 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులు జూన్ 1 తేదీ నుండి రేషన్ డిపోలలో నిత్యావసర సరుకులు తీసుకోవాలని సి.ఎస్.డి.టి. రంగారావు స్థానిక విలేకరులకు తెలిపారు. ఆయన శుక్రవారం తెలియజేసిన



వివరాల ప్రకారం తెల్ల రేషన్‌కార్డు లబ్ధిదారులకు ఒకటో తేదీ నుండి 15వ తారీఖు వరకు వారికి సంబంధించిన డిపోలలో రేషన్ సరుకులు అందించడం జరుగుతుందన్నారు. అలాగే వృద్ధులు ఇంకా వికలాంగులకు మినహాయింపుగా వారి ఇంటికి తీసుకెళ్లి రేషన్ సరుకులు అందించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు అలాగే మధ్యాహ్నం 4 నుండి రాత్రి 8 వరకు రేషన్ డీలర్ల తెల్ల రేషన్‌కార్డు లబ్ధిదారులకు బియ్యం నిత్యావసర సరుకులు అందిస్తారని తెలియజేశారు. ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా రేషన్ డిపోల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సిఎస్.డి.టి.రంగారావు తెలిపారు. ఇకనుండి ఎండియు వాహనాల వద్ద రేషన్ సరుకుల కోసం గంటలతరబడి ఉండవలసిన అవసరం లేదని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గరివిడి, మే 30 ప్రభాతవార్త: సీఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం గరివిడిలో ఘనంగా జరిగాయి. సీటు జిల్లా ఉపాధ్యక్షుడు అంబళ్ల గౌరినాయుడు ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో సీఐటీయూ ఆవిర్భావానంతరం కార్మికులకి జరిగిన



ప్రయోజనాలు నాయకులు వివరించారు. తొలుత జెండాను ఆవిష్కరించి నాయకులు ప్రసంగించారు. సీనియర్ కార్మిక నాయకులు జె.విశ్వనాథరాజు, పెన్షనర్ల సంఘ నాయకులు ఓ ఎస్.ఎన్ మూర్తి, ఫేకర్ కార్మిక నాయకులు ముఖేష్ సింగ్, పిసిని అప్పలనాయుడు, శనపతి పాపినాయుడు, సత్యం, రమణ, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు విద్యుత్ లోడ్‌ను క్రమబద్ధీకరణ చేసుకోవాలి: విద్యుత్ ఎఇ రవికుమార్



శృంగవరపుకోట, మే 30 ప్రభాతవార్త: గృహంలో అదనపు విద్యుత్ లోడ్‌ను క్రమబద్ధీకరణ చేసుకోవాలని ఎస్.కోట ఏపీఈపీడీసీఎల్ ఏఈ రవికుమార్ తెలిపారు. విద్యుత్ లోడ్‌ను ముందుగా క్రమబద్ధీకరణ చేసుకోవడం వలన హైవోల్టేజితో గృహపరికరాలకు ఎటువంటి నష్టం వాటిల్లదని, విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులుండవని, నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ లోడ్‌ను క్రమబద్ధీకరణ చేసుకోకపోతే సంభందిత అధికారులు తనిఖీలు చేసేటప్పుడు జరిమానాలు విధించే అవకాశం ఉందన్నారు. అందువలన ఎవరైనా అధిక విద్యుత్ లోడ్‌ను వినియోగిస్తే ముందుగా డెవలప్‌మెంట్ చార్జీలు చెల్లించిన వారికి 50శాతం రాయితీ ఇస్తామన్నారు. ఇక కిలోవాట్ వారీగా రాయితీలు ఉంటాయని తెలిపారు. అదనపు లోడ్ ను వినియోగిస్తున్న గృహ వినియోగదారులు వచ్చే నెల జూన్ 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకుని ముందుగా రాయితీతో కూడిన డెవలప్‌మెంట్ చార్జీలు చెల్లించాలని లేకపోతే ఎప్పుడైనా అధికారుల తనిఖీల్లో జరిమానాలు ఉంటాయని ఏఈ రవికుమార్ తెలిపారు.

## 'యోగా సాధనతో బహుళ ప్రయోజనాలు'

చీపురుపల్లి, మే 30 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధన చేయడం ద్వారా బహుళ ప్రయోజనాలను పొందగలరని చీపురుపల్లి మండల పరిషత్ అధికారుల బృందం నినాదాలతో



తెలియజేశారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం నుండి అధికారులు స్థానిక డ్వాక్రా సంఘాల మహిళలు, ఆశావర్కర్లు, సచివాలయ ఉద్యోగులు భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, డి.యల్.డి.ఓ. హేమసుందరరావు, ఎంపీడీఓ యల్.త్రినాధరావు, తహసీల్దార్ రాజారావు, ఈఓ పిఆర్‌డి సురేష్, ఏ.ఓ. ప్రవీణ్, ఏపీఎం అప్పలనాయుడు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు : మంత్రి కొండపల్లి

గజపతినగరం, మే 30 ప్రభాతవార్త: సమస్యల పరిష్కారంలో మండల స్థాయి అధికారులు అనవసర జాప్యం చేయొద్దని రాష్ట్ర సూక్ష్మ మధ్య తరహా ఎన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల



అధికారుల పనితీరును అడిగి తెలుసుకుంటూ ఆ శాఖల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా వ్యవసాయ, ఉద్యానవన, ఇరిగేషన్, ఉపాధిహామీ పథకం శాఖల పనితీరుపై లోతైన సమీక్ష జరిగిందన్నారు. రోజువారి ఉపాధి వేతనం తక్కువ వస్తుందన్న కూలీల ఆవేదనను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులను ఇందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నామన్నారు. గజపతినగరం మండలానికి ఉపాధి హామీ కింద 17 కోట్లు మంజూరు కాగా, ఇప్పటివరకు ఆరున్నర కోట్లు వ్యయం చేశారన్నారు. ఇంకా పదిన్నర కోట్లు మిగిలి ఉందన్నారు. అలాగే ఎం.ఎన్,బి.వి ఛానల్ పనులకు 50 లక్షలు మంజూరయ్యాయని అలాగే 13 వంతుల కాలువ పనులకు 26 లక్షలతో ప్రతిపాదనలు పంపమన్నారు. హార్టికల్చర్ కింద డ్రాగన్ ఫ్రూట్ పెంపకానికి హెక్టార్‌కు గతంలో 90 వేలు అందజేయగా, ప్రస్తుతం దాన్ని రెండు లక్షలు 70 వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ కోసం 90 శాతం రాయితీ అందజేస్తున్నామన్నారు. గజపతినగరం, పురిటిపెంట పంచాయతీలో పారిశుద్ధ్య పనుల మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. 26వ నెంబర్ జాతీయ రహదారి నుంచి రైల్వే ట్రాక్ వరకు వెళ్లే మెంటాడ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ నిర్మాణ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్‌లో వసతి సౌకర్యాలు కల్పనపై ప్రత్యేకంగా త్వరలో సమీక్ష చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారిని ప్రమీల గాంధీ, మండల ప్రత్యేక అధికారి రమేష్, ఎంపీడీవో బి.కళ్యాణి, ఎమ్మార్వో బొంతు రత్నకుమార్ వివిధ శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎంఇఒ ఉద్యోగ విరమణ సభ

మక్కువ, మే 30 ప్రభాతవార్త: మండల విద్యాశాఖాధికారి పెంట సత్యనారాయణ ఉద్యోగ విరమణ వీడ్కోలు సభ శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి మావుడి



శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్న ఉద్యోగం నుండి ఎంఈఓ స్థాయికి ఎదగడం అయనకి వృత్తిపట్ల అంకితబావం గుర్తు చేస్తుందని అన్నారు. సత్యనారాయణ మాస్టారు విలువలతో కూడిన వ్యక్తి అని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట సత్యం మాస్టారు తమకు బాల్యమిత్రుడని చదువుకున్న రోజుల నుండి ఉన్నత భావాలు కలిగిన వ్యక్తి అని అన్నారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసులునాయుడు, వైసిపి మండలాధ్యక్షులు మావుడి రంగునాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మావుడి ప్రసాద్‌రావు నాయుడు, ఎంపీడీవో డిడి స్వరూప రాణి, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా పునర్వసు పూజలు

నెల్లిమర్ల, మే 30 ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో రామచంద్రస్వామి వారి జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామి వారికి పంచామృత అభిషేకం, పట్టాభిషేకాన్ని అర్చకులు నిర్వహించారు. మేలిన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని 27 రోజుల



పాటు శ్రీమద్రామాయణ పారాయణ నిర్వహించారు. పట్టాభిషేకం అనంతరం శ్రీరామచంద్ర స్వామి వారిని విశేషంగా పూలతో అలంకరణ చేసారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం ఇఓ వై.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, ప్రాణంగిపల్లి ప్రసాద్, పవన్ కుమార్, రామ్ గోపాల్ తదితరులు నిర్వహించారు.

## కేంద్ర ప్రభుత్వం మతసామరస్యాన్ని కాపాడాలి : సిపిఎం

సాలూరు, మే 13 ప్రభాతవార్త: దేశంలో మతసామరస్యం దేశ సమగ్రత విషయంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వంద్వ నీతి పాటించకుండా మత సామర్థ్యాన్ని కాపాడేందుకు కృషి చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ పహల్గాంలో పర్యాటకులపై




ఉగ్రవాదులు దాడుల తర్వాత దేశంలో ప్రజలంతా చాలా ఐక్యతను ప్రదర్శించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలిచారన్నారు. అలాగే ఈ తరుణంలో దేశాన్ని ఐక్యంగా ఉంచాల్సి నటు వంటి ఎన్డీఏ ఇంకా బిజెపి ఆర్ఎస్ఎస్‌లు ప్రజల మధ్య చీలికలు తీసుకువచ్చేలా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. అందులో భాగంగానే ప్రధాని నరేంద్ర మోడీ బీహార్, పాట్నాలో జరిగిన సభలో ఆంధ్రాలో అమరావతిలో జరిగిన సభలో దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడారు తప్ప ఉగ్రవాదంపై కనీసం నోరెత్తని పరిస్థితి ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా పార్లమెంట్ సమావేశాలు జరిపి ప్రత్యేకంగా ఉగ్రవాది దాడి విషయం గురించి చర్చించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పట్టణ నాయకులు టి.రాముడు, రవి, రామకృష్ణ, శంకర్, లక్ష్మి పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలను ప్రభావితం చేసిన యోగాంధ్ర ర్యాలీ

గరివిడి, మే 30 ప్రభాతవార్త: గరివిడి మండల కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర ర్యాలీ పట్టణ ప్రజలను విశేషంగా ప్రభావితం చేసింది. యోగా ప్రాముఖ్యత, ప్రాధాన్యతను వివరిస్తూ సాగిన ర్యాలీ ప్రజలను ఎంత గానో ప్రభావితం చేసింది. అధికారులు, యోగా శిక్షకులు,



పాలకులు ర్యాలీలో నినాదాలు చేసి ప్రజలను యోగాపై ఆసక్తి పెంచారు. అలాగే ఎస్‌డిఎస్ కళాశాల ప్రాంగణంలో యోగా గురువు అల్లం కనకేశ్వరరావు తర్ఫీదులో అనేక మంది శిక్షకులు ప్రదర్శించిన పలు విన్యాసాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఆద్యంతం కార్యక్రమం ఒక ఉత్సవంలా సాగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ చింత బంగార్రాజు, ఎంఈఓ పి.రామారావు, గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి మీసాల విజయ లక్ష్మి, మీసాల విశ్వేశ్వరరావు, మండల స్థాయి అధికారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 'ప్రజాదర్బార్'తో సమస్యలకు పరిష్కారం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, మే 30 ప్రభాతవార్త: తాము నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర సూక్ష్మ, మధ్య తరహా, ఎన్నారై శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని లోగిస గ్రామంలో 'ప్రజా దర్బార్' కార్యకర్త అధినేత



అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేసేందుకు స్థానికులు పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు నేరుగా గ్రామాలకు వచ్చి ప్రజల సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేసే చక్కని వేదిక ప్రజాదర్బార్ అన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, రాంజీ రాజు, ప్రదీప్ కుమార్, రామ్‌కుమార్, రూమ్కాన అరుణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఈ దారి వెంబడి..ప్రయాణం నరకమే !

బొబ్బిలి, మే 29 ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తల్లి గుడి వరకు ఉన్న రోడ్డు మార్గం క్షణం క్షణం భయంతో కూడుకున్నదే. గత ప్రభుత్వం హయాంలో విడిచిపెట్టిన గోతులు అలాగే ఉన్నాయి కానీ ప్రస్తుత ప్రభుత్వం కనీసం దానిపై కరుణ చూపించకుండా నిత్యం వేలాది వాహనాలు, బస్సులు, పెద్దపెద్ద లారీలు వెళ్తున్న మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తూతూ మంత్రంగా గోతులపై బుగ్గిపోస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారానికి దారి చూపించలేదని వాహనదారులు, పట్టణ ప్రజలు నానా అవస్థలు పడుతున్న చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్న తీరును చూస్తే ఇక్కడ పరిపాలన ఎలా ఉందో అని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. పెద్ద మున్సిపాలిటీ అయి ఉండి కూడా రోడ్లను బాగుచేయడంతో ప్రజా ప్రతినిధులు అధికారులు పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజా సౌకర్యాలు కల్పించడంలో పూర్తిస్థాయిలో దిగజారుడుతనం చూపిస్తున్నారంటే దీనిపై ప్రజా వ్యతిరేకత వచ్చేవరకు చూస్తారని పలు విమర్శలు ప్రజలు గుప్పిస్తున్నారు. ఈ రోడ్డు వెంబడి అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారు. అయినా ఇక్కడ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చూస్తే ఇక్కడ ప్రజాస్వామ్య వ్యవస్థపై అనేక విమర్శలు వస్తున్నాయి. గురువారం బొబ్బిలి సిఐ సతీష్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ జ్ఞానప్రసాద్ ఆధ్వర్యంలో కొంతమంది ఉదార స్వభావంతో సాండ్లు వేసి కొంతమేరకు గోతులు కప్పించారు. ఇలా ఎంతవరకు పోలీసులు చేయగలరు. ఈ రోడ్డుపై శాశ్వత పరిష్కారం కోసం కోటి 50 లక్షలు కూడా నిధులతో ప్రతిపాదనలు పంపామని వాటిని అనుమతులు వస్తే వెంటనే పనులు చేపడతామని మున్సిపల్ కమిషనర్ ఎస్. రామలక్ష్మి వివరణ ఇచ్చారు. ఇలాగే చేస్తే కొద్ది రోజుల్లో ప్రజా వ్యతిరేకత మున్సిపల్ వ్యవహారాలపై వస్తుందని ప్రజలు అంటున్నారు.



## నీలకంఠరాజపురంలో దాహార్తి కేకలు!

### -పట్టించుకోని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు!

వేపాడ, మే 30, ప్రభాతవార్త:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటింటికి తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో జలజీవన్ మిషన్ పథకం అమలు చేసినా నీలకంఠరాజపురంలో మాత్రం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా మంచినీరు అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఈ గ్రామంలో దశాబ్దాల కాలం క్రిందట మంచినీటి పథకం నిర్మించినా అది శిథిలావస్థకు చేరుకోవడమే కాకుండా, గ్రామస్తుల అవసరాలను తీర్చలేక పోతోంది. ఈ పథకం నిర్వాహణలో అనేక ఇబ్బందులు



చోటుచేసుకున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టించుకోవడంలేదని ఎస్సీ, ఎస్టీ కాలనీల ప్రజలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ కాలనీల మహిళలంతా ఖాళీ బిందెలతో మంచినీటి సమస్యను పరిష్కరించండి మహాప్రభో అంటూ నీలకంఠరాజపురంలో నిరసన ప్రదర్శన చేశారు. వెనుకబడి ఉన్న మా కాలనీల ప్రజల పట్ల అధికారులు చిన్న చూపు చూడడం ఎంతవరకు సమంజసం అంటూ నిలదీశారు. మా గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని సచివాలయం వద్ద నిరసనలు తెలియజేయడమే కాకుండా అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గత మూడు నెలల నుండి సచివాలయానికి పూర్తిస్థాయిలో పంచాయతీ కార్యదర్శి లేక అనేక అవస్థలు పడుతున్నామని, ఇన్‌చార్జ్ పేరుతో కార్యదర్శిని నియమించిన ఆయన అందుబాటులో లేకుండా పోయారని తద్వారా తమ సమస్యలు మరింత ఎక్కువయ్యాయని వారంతా ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీలకంఠరాజపురంలో నెలకొన్న మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారంతా కోరుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గొటివాడ దేవి మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## జెడ్పీ పాఠశాలకు పూర్వ విద్యార్థి వితరణ

కురుపాం, మే 30 ప్రభాతవార్త: కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి 1983-84 టెన్త్ క్లాస్ బ్యాచ్ అయిన కొత్తకోట మురళీకృష్ణ ఐరన్ అల్మరాను మంగళవారం పాఠశాలకు అందించారు. స్కూల్ అభివృద్ధికి ఇంకా సహాయం చేస్తానని ఆయన చెప్పారు. అలాగే ఆయనను స్కూల్ సిబ్బంది ధన్యవాదములు తెలుపుతూ మీలాంటి బ్యాచ్ ఉండడం మన ఊరికే ఆదర్శప్రాయంగా అవుతుందని ప్రధానోపాధ్యాయులు తోట శంకర్రావు అన్నారు.



# కమీషనర్‌ను మార్చాలంటూ కౌన్సిల్ తీర్మానం

## నెల్లిమర్లలో కౌన్సిలర్ల ధ్వజం

నెల్లిమర్ల, మే 30 ప్రభాతవార్త: నెల్లిమర్ల నగర పంచాయితీ సాధారణ కౌన్సిల్ సమావేశంలో కమీషనర్ ఎ.తారక్‌నాథ్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఆయన తీరుపై గుర్రుగా ఉన్న వైసిపి, టిడిపి కౌన్సిలర్లు ఏకంగా తమకు కమీషనర్ వద్దంటూ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశారు. జనసేనకు చెందిన చైర్‌పర్సన్ బంగారు సరోజిని సైతం ఈ తీర్మానాన్ని బలపరిచారు. జనసేనకు చెందిన 14వ వార్డు కౌన్సిలర్ జనా సంధ్యారాణి, బిజెపికి చెందిన కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ మాత్రం ఈ ప్రతిపాదనను ఏకీభవించలేదు. కమీషనర్ పనితీరును మరి కొద్ది రోజులు పరిశీలించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నగర పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం చైర్‌పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమీషనర్ తీరుపైనే చర్చా కార్యక్రమం సాగింది. కమీషనర్ సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని, పాలక వర్గాన్ని పట్టించుకోవడం లేదని, కార్యక్రమాలు అమలు చేసే ముందు కనీసం కౌన్సిలర్లకు మాట మాత్రం కూడా చెప్పడం లేదని అధిక శాతం కౌన్సి లర్లు అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా కమీషనర్ నేరుగా లంచాలు డిమాండ్ చేసి బలవంతంగా తీసుకుంటున్నారని అందుకు సాక్ష్యాలు ఉన్నాయని టిడిపి చెందిన ఆరో వార్డు కౌన్సిలర్ లెంక హైమావతి భర్త లెంక అప్పలనాయుడు బహిరంగంగా విమర్శించారు. ఈ తరహా అధికారిని గతంలో తాము ఎన్నడూ చూడలేదని వారు ఆరోపించారు. లంచం ఇచ్చిన బాధితులు సైతం సమావేశ మందిరం వద్ద వచ్చి అందరి సమక్షంలో చెప్పడం విశేషం కమీషనర్‌కు అందిన సొమ్ము ఎటు వెళ్తున్నాయనేది ప్రశ్నార్థకంగా మారిందని టిడిపి కౌన్సిలర్ సత్యనారాయణ అన్నారు. తక్షణమే ఈ కమీషనర్‌కు ఇక్కడి నుంచి మార్చాలని డిమాండ్ చేశారు.




వైసీపీకి చెందిన కోఆప్షన్ మెంబర్ చిక్కాల సాంబశివరావు మాట్లాడుతూ కమిషనర్ కార్యాలయంలోనే ఉండి పాలన సాగించాలని అందుకు విరుద్ధంగా గ్రామంలో ఎందుకు పర్యటిస్తున్నారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, చిక్కాల సాంబశివరావు, లెంక అప్పలనాయుడు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.







## రండి.. పరీక్షించండి.. ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి

-ఢిల్లీలో సిఐఐ సదస్సులో పారిశ్రామికవేత్తలకు సిఎం చంద్రబాబు ఆహ్వానం
-2026 జనవరికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ సిద్ధమని ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలినసందిగా ఢిల్లీ వేదికగా జరిగిన సిఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామికవేత్తలను సిఎం చంద్రబాబునాయుడు ఆహ్వానించారు. ఆర్థికాభివృద్ధి, సుస్థిరత, ఆంధ్రప్రదేశ్ బ్లూప్రింట్ అనే అంశంపై సిఐఐ స్పెషల్ ప్లీనరీ సమావేశంలో సిఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇదే సందర్భంలో పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో ఉన్న పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, రూపొందించిన విధానాలను సిఎం వివరించారు. స్వర్ణాంధ్ర-2047లో పారిశ్రామిక భాగస్వామ్యాన్ని కోరుతున్నట్లు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీకాకుళం వార్త



## ఏపీ మోడల్ స్కూల్‌కు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆముదాలవలస, మే 30 ప్రభాతవార్త: ఆమదాలవలస నియోజకవర్గంలో ఉన్న ఏపీ మోడల్ స్కూళ్లకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ శుక్రవారం తెలిపారు. నియోజవర్గంలో పొందూరు మండలం వావిలాపల్లిపేట మోడల్ పాఠశాలకు రూ.15 లక్షలు, బూర్జ మండలం ఓవిపేట మోడల్ పాఠశాలకు రూ.15లక్షలు మంజూరైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులను ఆయా పాఠశాలల్లో మరమ్మత్తుల నిమిత్తం పనులు చేపట్టుటకు పాలనాపరమైన అనుమతులు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులను ఆయా పాఠశాలలో వెంటనే చేపట్టాలని విద్యార్థులకు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే రవికుమార్ ధన్యవాదములు తెలిపారు.

# అసిరితల్లి గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు



రేగిడి, మే 30 ప్రభాతవార్త: గార మండలం కళింగపట్నం తాన్‌సాహెబ్‌పేట గ్రామంలో అసిరితల్లి గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు బిడియం మాధవ శ ర్మ ఆధ్వర్యంలో 15 మంది రుత్వికులతో వెంపాడ గోవిందరెడ్డి భవానీ దంపతులు అలాగే గ్రామ పురజనులు సమక్షంలో శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ శర్మ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కళింగపట్నం తాన్‌సాహెబ్‌పేట గ్రామంలో అసిరితల్లి గ్రామదేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం ఉదయం నుండి ఘనంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పరిషత్, ప్రాయశ్చిత్తం, మండప ఆవాహన, అఖండ దీపారాధన, రక్షాబంధన కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అసిరితల్లి దేవత పాదుకలు ఊరేగింపు 500 మహిళలు కలశాలతో గ్రామ ప్రదర్శన కార్యక్రమం మేళ తాళాలు, కోలాటం నడుమ నిర్వహించారు. గ్రామ ప్రదక్షిణ అనంతరం జలాధివాసం, క్షీరాదివాసం నిర్వహించి అగ్ని ప్రతిష్ట కార్యక్రమం, అలాగే అష్టదిగ్బలి కార్యక్రమం నిర్వహించారు. దాన్యాధివాసం, తండులాదివాసం పంచ సయ్యాది వాసం విశేష హోమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే శనివారం సుముహూర్త సమయానికి విగ్రహ ప్రతిష్ట చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ప్రతిష్ట మహోత్సవాలు ముగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేడు సంతబొమ్మాలిలో శ్రీఉమాపాలేశ్వర స్వామి కళ్యాణం



సంతబొమ్మాళి, మే 30 ప్రభాతవార్త: మండల కేంద్రం సంతబొమ్మాళిలో వెలసిన శ్రీఉమా పాలేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం శనివారం జరగనుం ది. ప్రతి ఏటా వేద పండితులు ఈ కల్యాణ మహోత్సవం అత్యంత వైవభంగా నిర్వహిస్తారు. ఉదయం గణపతి పూజ, మహారుద్రాభిషేకం సాయంత్రం స్వామి వారి కళ్యాణం జరగనుంది. ఈ సందర్బంగా ఆలయ కమిటీ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించనున్నారు. కావున భక్తులు వచ్చి స్వామి వారి కళ్యాణంలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.

## నేడు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సిఎం పర్యటన

-మమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరులో పేదల సేవ కార్యక్రమం

వరుసగా 12వ నెల పింఛన్ల పంపిణీలో పాల్గొననున్న చంద్రబాబు

సిఎం చంద్రబాబునాయుడు శనివారం కోనసమీ జిల్లాలో పర్యటించనున్నారు. మమ్మిడివరం నియోజకవర్గం, కాంత్రేనికోన మండలం చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో ఆయన పాల్గొనున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్మును నేరుగా సిఎం చంద్రబాబు అందిస్తారు. అనంతరం ప్రజావేదిక సభలో సిఎం పాల్గొంటారు. 1వ తేదీన ఆదివారం కావటంతో ఒక రోజు ముందుగానే పింఛన్లను ప్రభుత్వం అందిస్తోంది. జూన్ నెల పింఛన్‌కు గానూ, ప్రభుత్వం ఇప్పటికే 63 లక్షల మంది లబ్దిదారులకు రూ.2,717.90 కోట్లను విడుదల చేసింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2,35,860 మంది లబ్దిదారులు రూ.101.16 కోట్ల పింఛన్ సొమ్మును అందుకోనున్నారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్

సీతంపేట, మే 30 ప్రభాతవార్త: సీతంపేట ఐటిడిఏ పరిధిలో గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు హాస్టల్ వెల్ఫేర్ అధికారుల బదిలీ ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ ఉపాధ్యాయ బదిలీల కౌన్సిలింగ్‌కు సంబంధించి 88 మంది ఉపాధ్యాయులు, నలుగురు హాస్టల్ వెల్ఫేర్



అధికారులు బదిలీలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిడి అన్న దొర, ఏపీవో చిన్నబాబు, కార్యాలయ పర్యవేక్షకులు దేశ్, ఏఎంఓ కోటిబాబు, ఏటిడబ్ల్యూఓ మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్లలో తనిఖీ

ఇచ్ఛాపురం, మే 30 ప్రభాతవార్త: పట్టణ పరిధి ఎల్ మ్యాక్స్ సినిమాహాల్‌ను, మండల పరిధి పూర్ణ హాల్‌ను రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనల మేరకు టిక్కెట్ల అమ్మకాలు జరుగుతున్నది లేనిది, సినిమాహాల్ ఆవరణలో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, లైసెన్స్, ఇతర కార్మికశాఖ, అగ్నిమాపక శాఖ, వాణిజ్యపన్నులశాఖ పరిధి లోబడి నిబంధనలు



ఉన్నది లేనిది పరిశీలించారు. తహశీల్దార్ ఎన్.వెంకటరావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి, విఆర్వో కృష్ణ తనిఖీల్లో పాల్గొన్నారు. ఎల్ మ్యాక్స్ యజమాని దేవిదత్ త్రిపాఠి (తుట్టు), పూర్ణ హాల్ యజమాని పూర్ణచంద్ర రౌళోకు సూచనలు చేశారు.

## '1,4 తేదీల్లో కార్యక్రమాలకు వైసీపీ శ్రేణులు హాజరు కావాలి'

కోటబొమ్మాళి, మే 30 ప్రభాతవార్త: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి పిలుపు మేరకు జూన్ 4వ తేదీన జరగబోవు వెన్నుపోటు దినం కార్యక్రమం కార్యాచరణ కోసం జూన్ 1వ తేదీన టెక్కలి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పేరాడ తిలక్ ఆద్వర్యంలో సమావేశం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని మండల పార్టీ అద్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు కోరారు. శుక్రవారం ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరావు,



జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు అధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అబద్దపు హామీలు ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా మళ్ళీ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అందుకే మనమంతా ప్రజల పక్షాన ఉండేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినం ప్రకటించారని దీనిపై ఏమేమీ చేయాలన్నది 1వతేదిన టెక్కలి వైకాపా కార్యాలయంలో తిలక్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించటం జరుగుతుందని ఈ సమావేశానికి వైకాపా జిల్లా అద్యక్షుడు ధర్మాన క్రిష్ణాదాస్, జిల్లా పార్లమెంటరీ ఇన్‌చార్జ్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, వైకాపా జిల్లా పరిశీలకులు కె.రవిబాబు హాజరవుతారని కనుక వైకాపా శ్రేణులు అధిక సంఖ్యలో హజరు కావాలన్నారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు పేడాడ వెంకటరావు, కాళ్ళ సంజీవరావు , తదితరులు పాల్గొన్నారు.

## వీడివీకే కేంద్రాల్లో యంత్ర పరికరాల సరఫరాకు టెండర్లు

సీతంపేట, మే 30 ప్రభాతవార్త: సీతంపేట ఐటిడిఏ పరిధిలోని వీడీవీకే కేంద్రాలకు యంత్ర పరికరాలను సరఫరా చేయుటకు శుక్రవారం ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి టెండర్లను



నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ టెండర్ దక్కించుకున్న వారు సకాలంలో యంత్ర పరికరాలను వీడీవీకే కేంద్రాలకు సరఫరా చేయాలని అన్నారు. ఈ టెండర్ కార్యక్రమంలో ఏడుగురు టెండర్‌దారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, పీహెచ్‌వో గణేష్, వెలుగు డిపియం రవి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాపై సచివాలయ సిబ్బందికి శిక్షణ

రేగిడి, మే 30 ప్రభాతవార్త:రేగిడి ఆమదాలవలస మండలం, ఉంగరాడ మెట్ట, ఏపీ బాలయోగి గురుకులంలో స్థానిక ఎంపీడీవో జి.వి.ఆర్.ఎస్.పి. శ్యామలా కుమారి ఆధ్వర్యంలో 4వ రోజు శుక్రవారం ఉదయం మండల స్థాయి సచివాలయ సిబ్బందికి యోగాపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆమె మాట్లాడుతూ వీరికి షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయిలో గ్రామ ప్రజలకు యోగాసనాలు నేర్పించడం



జరుగుతుందని, నేను కూడా బాల్యంలోనే యోగాసనాలు వేయడం అలవాటు చేసుకున్నానని, దీనివల్ల రోజంతా హుషారుగా మన పనులు చేసుకోవచ్చని, యోగాంధ్ర కార్యక్రమం మంచి ఆలోచన అని, దీనిని దిగ్విజయం చేయాలని కోరారు. ఖండ్యం ఆయుర్వేద వైద్యాధికారి ఎం.సునీల్‌కుమార్ మరియు సంకిలి ఆయుర్వేద వైద్యాధికారి డి.మోహన్‌రావు మాట్లాడుతూ యోగాను రెగ్యులర్‌గా గ్రామస్థాయిలో కూడా అలవాటు చేసుకోవాలని, దీనివలన వ్యాధి నిరోధక శక్తి పెంచడమే కాకుండా, వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త పడవచ్చని ధ్యానం వలన బిపి, షుగర్‌లను తగ్గించవచ్చుని, జూన్ 21వ తేదీన జరగబోవు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో పిఆర్‌డి సత్యనారాయణ, ఎంఈఓ ఎరకయ్య, మాస్టర్ యోగా ట్రైనిస్ దుర్గాప్రసాద్, నాగభూషణరావు, ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ రమణ, మండల సచివాలయం సిబ్బంది, మండల ఉపాధ్యాయులు, తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బైరిపురంలో లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం

కంచిలి, మే 30 ప్రభాతవార్త:కంచిలి మండలం బైరపురం గ్రామపంచాయతీలో లోవోల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి మాదిన రామారావు దృష్టిలో పెట్టగా ఆయన వెంటనే ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబుకు తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే విద్యుత్‌శాఖ



ఏఈతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్ మార్పు చేసి లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరిబాబు, భాస్కరరావు, శ్రీనివాసరావు, పూర్ణ, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## సంతపేటలో కార్డన్ సెర్చ్

ఇచ్ఛాపురం, మే 30 ప్రభాతవార్త:పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి సంతపేటలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. 125 వాహనాలు తనిఖీ చేశారు. సీఐ ఎం.చిన్నంనాయుడు ఆధ్వర్యంలో సర్కిల్ ఎస్సైలు ఎం.ముకుందరావు, ఈ.శ్రీనివాసరావు మరియు రవివర్మలు ఇచ్ఛాపురం టౌన్, రూరల్



మరియు కవిటి పోలీస్ సిబ్బంది తనిఖీలు చేశారు. 25 వాహనాలను రికార్డులు లేనివిగా గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. 21 వాహనాలకు సరైన రికార్డులు చూపించడంతో విడిచిపెట్టారు. నాలుగు ద్విచక్ర వాహనాలకు ఎటువంటి రికార్డులు లేకపోవడంతో పోలీసుల ఆధీనంలో ఉంచారు.

## జూన్ 2 నుంచి గిరిజన వసతి గృహాల్లో ఐఆర్‌ఎస్ పిచికారీ

సీతంపేట, మే 30 ప్రభాతవార్త: సీతంపేట మండలం దోనుబాయి, కుసుమి, మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల్లో మలేరియా దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఐఆర్‌ఎస్ ఏసీఎం ద్రావణం జూన్ 2 తేదీ నుంచి 11వ తేదీ వరకు పిచికారి చేయడం జరుగుతుందని మలేరియా సబ్ యూనిట్ జె.మోహన్‌రావు శుక్రవారం తెలిపారు. 14 గ్రామ సచివాలయాలు పరిధిలో 23 వసతి గృహాలలో పిచికారి నిర్వహించడం జరుగుతుందన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

ఆమదాలవలస, మే 30 , ప్రభాతవార్త: ఆమదాలవలస పట్టణంలో గల మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మే 31వ తేదీ శనివారం రాగోలు జేమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ మెండ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులచే సాధారణ, నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అందాల రాణికి బ్లూ క్రౌన్



ప్రపంచ సుందరి పోటీలను ఏటా కోట్లాది మంది వీక్షిస్తారు. ప్రతిభావంతులైన వందలమంది అందాల రాణులు... తమ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఇందులోని ప్రతి దశకూ ప్రత్యేకత ఉన్నా... తుది విజేత ఎంపికకే అత్యంత ప్రాధాన్యత. అందులోనూ అందరినీ ఆకట్టుకునేది కిరీటమే. మరి దీని గురించిన ఆసక్తికరమైన విషయాలు మనమూ తెలుసుకుందామా!

ప్రపంచంలోని అత్యంత పురాతన, ప్రతిష్టాత్మకమైన అందాల పోటీల్లో మిస్ వరల్డ్ పాజెంట్ ఒకటి. దీన్ని 1951లో బ్రిటిష్ టెలివిజన్ హోస్ట్ ఎరిక్ మోర్లీ చిత్రం. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి నాలుగేళ్ల కిరీటధారణ ఏమీ జరగలేదు. 1955 నుంచి మాత్రమే ఈ సంప్రదాయం మొదలైంది.

**ధగధగలాడే బ్లూ క్రౌన్...** ప్రస్తుతం మిస్వరల్డ్ పోటీల్లో వినియోగిస్తున్న కిరీటాన్ని బ్లూ క్రౌంగా పిలుస్తున్నారు. దీనికి గొప్ప చరిత్రే ఉంది. 1970 వరకూ దీన్ని మిస్ యూకే కిరీటంగా వాడేవారట. మిస్వరల్డ్ పోటీలకోసం అంతకుముందు వాడిన జెస్టర్స్ కిరీటం దెబ్బతినడంతో 1972లో మిస్వరల్డ్ ఎంపికైన బెలిండా గ్రీన్ కి దీన్ని అలంకరించారు.. ఆ తర్వాత 'బ్యూటీ విత్ ఎ పర్పస్' ఇనిషియేటివ్‌లో భాగంగా క్వీన్ ఎలిజబెత్-2 మిస్ వరల్డ్ సంస్థకు ఈ క్రౌన్ బహుమతిగా అందించారు. ఆవిడకు ఆభరణాలు తయారు చేసే వ్యాపారి గారార్డ్స్ ఈ క్రౌన్ డిజైన్ చేశారు. అలా 1979 నుంచి స్వల్ప మార్పులతో మిస్ వరల్డ్ విజేతలకు కిరీటధారణ చేయడానికి దీన్ని వాడుతూ వచ్చారు. ప్రస్తుతం ఉపయోగిస్తున్న క్రౌన్‌ని జపాన్‌కి చెందిన మికిమోటో అనే సంస్థ 2017లో డిజైన్ చేసింది. ఈ క్రౌన్ విలువ సంగతేమోకానీ... దీన్ని 2 మిలియన్ అమెరికన్ డాలర్లకు మాత్రం బీమా చేశారట. ప్రత్యేకత ఇది.. అసలు దాన్ని తుదిపోటీల్లో జరిగే కిరీటధారణ వేడుకలో మాత్రమే వాడతారట. ఆ తర్వాత విజేత రెప్లికాతోనే ఇతర కార్యక్రమాలకు హాజరవుతారు. ఇది కూడా చాలా ఖరీదైనది. నీలి రంగు గ్లోడ్, దాని చుట్టూ వైట్ గోల్డ్ మెరిసిపోయే ఆరు తెల్లటి శాఖలు... వజ్రాలు, ముత్యాలు, నీలాలు, స్ఫటికం వంటి జాతి రత్నాల మేళవింపుతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులో ఏర్పాటుచేసిన ఆరు శాఖలూ ఆరు ఖండాలకు సూచికట.

**నీలం, తెలుపు రంగులు...** దేశాల మధ్య సమగ్రతను స్పష్టం చేసింది. అంతేకాదు. ఈ కిరీటాన్ని విజేత తలకు సరిపోయేలా, అవసరాన్ని బట్టి సర్దుబాటు చేసుకునేలా డిటాచబుల్ బేస్తో తయారు చేశారు. □

# గిరిజన నేత కళల పరిరక్షణకు..



**చదువుకి తగ్గ ఉద్యోగం చేస్తే.... మంచి జీతం వస్తుంది. కానీ, ఆత్మసంతృప్తి కావాలంటే... మనసుకి నచ్చింది చేయాలంటారామె. ఆ ప్రయత్నంలో గిరిజన తెగల సంప్రదాయ నేత కళల పరిరక్షణకు నడుం కట్టారు. వాటికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిపెట్టారు. కళాకారులకు ప్రతిభకు తగ్గ ఉపాధి కల్పిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నుంచి ఫ్యాషన్‌గా మారిన రిచా మహేశ్వరి కథ ఇది.**

రిచా పుట్టిపెరిగింది ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో అయినా స్వరాష్ట్రం మాత్రం ఒడిశా, అందుకే ఈ ప్రాంతమంటే ఆమెకు ప్రత్యేకాభిమానం, ఇంజినీరింగ్ పూర్తయ్యాక సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారామె. పదిహేనేళ్ల పాటు వివిధ హోదాల్లో పనిచేసి మంచి జీతం అందుకున్నారు. అయినా ఆమెను అసంతృప్తి వెంటాడేది. ముఖ్యంగా తనకి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నా యనీ, యాంత్రికంగా పనిచేయాల్సి వస్తోందనీ బాధపడేవారు. అందుకే, నచ్చిన పని ఏదైనా చేయాలనుకున్నారు. అది వెతుక్కోవడానికి మొదట ఉద్యోగమే మానేయాలనుకున్నారు రిచా. కానీ, తర్వాత మనసు మార్చుకుని ఏడాది పాటు లీవ్ పెట్టి ఒడిశాలోని గ్రామీణ ప్రాంతాలలో పర్యటించారు. అప్పుడే స్థానికంగా ప్రాచుర్యంలో ఉన్న ఎన్నో కళలు, నేతలు గురించి తెలిసింది. ముఖ్యంగా పిప్లీ ఆప్లిక్ వర్క్ నుపట్నాలోని ఖండువా ఇకత్ రిచాను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదనంగా సంబల్పూర్, సోనేపూర్, బర్పల్లి... వంటి వాటితో పాటు సహజ రంగులతో అలంకరించే కోరాపుట్ కోటపాడ్ శాలువాలు ఇలా గిరిజన తెగల సంప్రదాయ నేత రకాలెన్నో ఉన్నాయని అర్థమైంది. వాటిల్లో కొన్ని ప్రచుర్యంలో ఉన్నా... వాటికి తగిన గుర్తింపు రావాల్సిన అవసరం ఉంది. అందుకే, వాటిని ఆధునిక ప్రపంచానికి పరిచయం చేయాలనుకు న్నారు. స్థానిక గిరిజన నేతల సంఘాల వారితో మాట్లాడారు. ఇందుకు వేదికగా 'బోయిటో' పేరుతో అలంకరణ స్టూడియో ఏర్పాటు చేశారు. కళింగ చరిత్రలో పత్తి వ్యాపారం, పట్టు సేకరణప్రధాన వాణిజ్యంగా ఉండటాన్ని గుర్తించారు. బోట్ ద్వారా ఇదంతా జరగడం, ఆ బోటునే బొయిటో అని పిలుస్తారని తెలిసి తన బ్రాండ్‌కి ఈ పేరే పెట్టారు. అంతేకాదు. ఈ అరుదైన చేనేత నైపుణ్యాలు భవిష్యత్తులో మరుగున పడిపోకుండా డాక్యుమెంటేషన్ కూడా చేస్తున్నారు రిచా.

**ఇబ్బందులెన్నో..** నిజానికి ఈ ప్రయాణం అంత సులువుగా జరగలేదు. ఈ పనులన్నీ ఆచరణలోకి రావడానికి రిచాకు ఆరునెలలకు పైగానే సమయం పట్టంది. 'నా ఆలోచనలిన చెప్పినప్పుడు వాళ్లంతా శ్రద్ధగా వినేవారు కానీ పెద్దగా స్పందించేవారు కాదు. మొదట ఈ పరిస్థితి నాకు



అర్థమయ్యేది కాదు. అలాగని వెనక్కి తిరిగి వెళ్లాను కోలేదు. తరచూ ఆ గిజనులతో మాట్లాడుతూ ఉండటం వల్ల క్రమంగా అనుబంధం పెరిగింది. నేనూ వారి సంస్కృతిని అర్థం చేసుకోగలగాను. అయినా సరే ఎప్పటికప్పుడు బోలెడు సవాళ్లు ఎదురయ్యేవి' అంటారామె. మొదట ఒక 'రింగా' నేయడానికి బోండా కమ్యూనిటీకి చెందిన నలుగురు ఒడియా మహిళలు ఒప్పుకొన్నారు అదే రిచా మొదటి విజయం. అది మొదలు క్రమంగా.. మరింత మంది ముందుకు వచ్చారు. ఇప్పుడు బొయిటో నుంచి చిన్న చిన్న మార్పులతో ట్రెంచ్‌కోట్లు, ప్యాంట్లు, కిమోనో జాకెట్లు.. వంటి అనేక ఉత్పత్తులను తీసుకువచ్చాం. క్రమంగా వారికి ఉపాధి దొరికింది. బోయిటో ఫస్ట్ కలెక్షన్.. 'ది బోయిటో బిగినింగ్స్' పేరుతో భువనేశ్వర్, ముంబయిలతో పాటు ఢిల్లీలోని బికనేర్ హౌస్, గోవాలోని వేల్సాంగ్ ఆర్ట్ అండ్ డిజైన్ గ్యాలరీలో ప్రదర్శించారు. గొప్ప ఆదరణ లభించింది. నేత కళల సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యంగా సాగుతున్నా అంటారామె. □

# విహారానికి స్టైల్‌గా వేద్దాం ?













విహారనికి వెళ్లితే ఏ దుస్తులు తీసుకెళ్లాలి అన్నదే సమస్యగా కనిపిస్తుంది! అవును మరి... అనుకూలంగా ఉండాలి, స్టైలిష్‌గానూ కనిపించాలంటే దుస్తుల ఎంపిక కాస్త కష్టమే. అందుకే ఒక డ్రెస్ సూట్‌కేస్‌లోకి వెళితే రెండింటిని బయటికి తీస్తాం. ఈ కష్టాన్ని గమనించారు. కాబట్టే 'ట్రిప్ వేర్', 'వెకే వేర్' అంటూ బోలెడు డిజైన్లు తీసుకొచ్చారు. ఒక రెండో రకాలు కాదు... మ్యాక్సీ డ్రెస్‌లు, ఫ్రాక్‌లు, స్కర్ట్‌లు, ప్యాంట్ సూట్‌లు... ప్రయత్నించాలే కానీ ఎన్నో రకాలు. తేలికగా ఉండటమూ తప్పనిసరి. అందుకే వాళ్ల ఎంపిక కాటన్, రేయాన్, మల్‌మల్ రకాలే! సన్నని షోల్డర్ స్ట్రాప్ నుంచి ఫుల్ లెంత్ హ్యాండ్ అంతా ప్రత్యేకమే! బ్యాగ్, పర్స్ బాదరబందీలు వద్దు అనుకుంటే పాకెట్ రకాలైనా ఎంచుకోవచ్చు. నీటితో నిండిన బీచ్‌లైనా... పచ్చని మొక్కలతో కూడిన పర్వత ప్రాంతాలైనా.... చారిత్రక కట్టడాలున్న ప్రదేశాలైనా... ఏ చోటకైనా నప్పేలా ఉంటాయి. వాటిలో మీ స్టైల్‌కి సరిపోయేవేంటో ఎంచుకోవడమే మీ వంతు తీసుకెళ్లడానికి తేలికగా, శరీరానికి హాయిగా, ఫొటోలకు అనువుగా... స్టైల్‌ని హైలైట్ చేస్తూ భలేగున్నాయి కదూ! జీన్స్, టీ షర్టులను, పక్కన పెట్టి వెకే వేర్లకు ఓటేయండి. మరి!

# బచ్చలి పకోడి



**కావలసినవి పదార్థాలు :** తాజా బచ్చలి ఆకులు-20, శనగపిండి-కప్పు, బియ్యపిండి-చెంచా, కారం-చెంచా, వాముపొడి-అరచెంచా, ఉప్పు-పావుచెంచా, అల్లంముద్ద-అరచెంచా, కొత్తిమీర తరుగు-కాస్త, పచ్చిమిర్చి-2, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** బచ్చలి ఆకులు కడిగి నీళ్లు లేండా పక్కన ఉంచుకోవాలి. ఒక పాత్రలో శనగపిండి, బియ్యప్పిండి, కారం, ఉప్పు, వాము పొడి, అల్లం ముద్ద, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేసి తగినన్ని నీళ్లతో చిక్కగా కలియతిపాపలి. బాణలిలో నూనె కాగిన తర్వాత బచ్చలాకులను పిండిలో ముంచి తీసి వేయించుకోవాలి. □

# ఆరోగ్య భాగ్యం

# మిలియరీ టి.బి - 2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

క్లినికల్‌గా వ్యాధి తీవ్రతను బట్టి రెండు రకాలు.

**అక్యూట్ రకం:** ఇది పిల్లల్లో, యుక్తవయస్కుల్లో, హెచ్ఐవి రోగుల్లో కన్పిస్తుంది. వీరిలో బరువు తగ్గడం, తలనొప్పి, అధికజ్వరం దగ్గు, ఆయాసం, లివర్,స్లీన్ వాపు, వంటి లక్షణాలు 1-2 వారాలుండి అరుదుగా వస్తాయి. వ్యాధిని గుర్తించేలోపు చికిత్స కందదు.

**సబ్ అక్యూట్ / క్రానిక్ :** కారణం లేకుండా నిదానంగా వ్యాధి లక్షణాలు ఒకటి లేదా ఎక్కువ అవయవాల్ని ప్రభావితం చేస్తుంది. రోగం వృద్ధి చెందడానికి చాలా నెలలు పడతాయి. మిలియరీ టి.బి. 5 సంవత్సరాల లోపు పిల్లలు, ముసలి వారిలో (65 సంవత్సరాలు పైబడ్డా), వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్నవారిలో ఎక్కువగా కన్పిస్తుంది. పిల్లల్లో నియోనాటల్ టి.బి. కాంప్లికేషన్ వల్ల వస్తుంది.

**ఎ. రిస్క్ ఫ్యాక్టర్స్ :** స్మోకర్స్, ఆల్కహాలిక్స్, కనెక్టివ్ టిష్యూ డిస్ ఆర్డర్స్, ప్రెగ్నెన్సీ, సిలకోసిస్, కాన్పు తర్వాత, కేన్సర్స్, కార్టికోస్టీరాయిడ్స్, ఇమ్యూన్ సప్రెసివ్ డ్రగ్స్, సైటోటాక్సిక్ డ్రగ్స్ డయాబెటిస్, కిడ్నీ వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ అవయవారినపడి, శస్త్రచికిత్స చేయించుకుననవారు, చైల్డ్ హుడ్ ఇన్ఫెక్షన్స్ వున్న వారిలో రిస్క్ ఎక్కువ.

**బి. కాంప్లికేషన్స్ :** ఫంగల్ ఇన్ఫెక్షన్స్ హిస్టియోసైటోసిస్ కేన్సర్ హెచ్ఐవి, అంటు వ్యాధులు, తట్టు, పాంక్రియోటిక్ వాపు చీము కారడం, టాల్క్ గ్రాన్యులోమాటోసిస్, లివర్ సిర్రోసిస్, అల్వియోలార్ మైక్రోలిథియాసిస్, మెంటల్ డిప్రెషన్ అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్, లివర్ ఇన్‌ఫ్లమేషన్ లంగ్ ఫెయిల్యూర్, బ్రెయిన్ మెనింజైటిస్. కంటిలో దృష్టి లోపాలు, కొరాయిడల్ ట్యూబర్‌కిల్స్ ఏర్పడడం వుంటుంది. చర్మంపై గాయాలు ఎరుపు పసుపు గడ్డలేర్పడి పెళుసుగా ఉండి స్పర్శకు బాధకరంగా ఉంటాయి. వెన్నముకలో వాపు, గడ్డలు, కామెర్లు, కడుపునొప్పి, మలమూత్రాలు గోధుమ రంగులో రావడం, అడ్రినల్ లోపం వల్ల అలసట, వికారం, చర్మం చల్లబడడం ఉంటుంది. **వ్యాధి నిర్ధారణ :** రక్త పరీక్ష ల్యూకోపీనియా, రక్తహీనత, థ్రాంబో సైటోపీనియా, ఈఎస్ఆర్ పెరగడం వంటి మార్పులుంటాయి. లంబార్ పంక్చర్‌లో అధిక ప్రోటీన్‌స్థాయి తక్కువ గ్లూకోజ్‌స్థాయి, అధిక లాక్టిక్ ఆసిడ్, అధిక లింఫోసైట్స్ ఉన్నాయి. కంటిలోని రెటీనా కోసం ఫండోస్కోపీ చేస్తారు. ఇవేగాక ట్రాన్స్ బ్రాంఖియల్ బయాప్సీ, బోన్‌మాకొ బమాప్సీ, లివర్ బయాప్సీ, లాప్రోస్కోపీ, రక్తపరీక్షలు, సిటిస్కాన్, ఎమ్ఆర్ఐ, టిబి టెస్ట్‌ల ద్వారా వ్యాధినిర్ధారణ చేయవచ్చు. **చికిత్స...** ఇది మెడికల్ ఎమర్జెన్సీ అనే చెప్పాలి. మెకానికల్ వెంటిలేషన్, శస్త్రచికిత్స అవసరమవుతుంది. ఆంటి రెట్రోవైరల్ థిరపీ, టి.బి. థిరపీ అవసరం ఆంటి బయాటిక్ థిరపీతో నిదానంగా నయం అవుతుంది. అయితే మందుల సైడ్ ఎఫెక్ట్స్ వల్ల కొందరిలో రాష్, లివర్ ఇన్‌ఫ్లమేషన్, దృష్టిలోపాలు, ముదురు గోధుమ రంగులో మూత్రం పోవడం వంటి లక్షణాలుంటే డాక్టర్ని సంప్రదించాలి. రోగి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించాలి.


**హోమియో చికిత్స..** శ్వాసావాయవల్లో రక్త ప్రసరణ తక్కువగా ఉండడం వల్ల ఊపిరి ఆరకపోవడం, దగ్గటం కష్టంగా ఉంటుంది. జ్వరం నీళ్ళ విరేచనాలు గజ్జల్లో మాంసగ్రంథులు వాచి గట్టిపడడం ఛాతీలో సరసరలు. విస్త్రాణతో ఉండేవారికి బేసిలినం మంచిమందు.

**ఆర్స్ అయోడేటం :** తరుచు దగ్గురావడం రాత్రి ఉదయం కఫం ఎక్కువగా రావడం, ఊపిరి సరిగా అందకపోవడం, తలనొప్పి క్షయ సంబంధమైన లింఫ్ గ్రంథుల వాపుకి, విలియరీ టి.బికిది మంచి మందు.

**ఫాస్ఫరస్ :** సున్నితంగా ఉండే వారికి క్షయవ్యాధి వల్ల ఎముకలు, లివరు, కండ్లు, చర్మం వంటి అవయవాలు ఎఫెక్ట్ కావడం జ్వరం న్యూమోనియాతో, నరబార్ కైటిస్‌తో ఉండే వారికిది మంచి మందు.

**పైరోజిన్:** రక్త దోషంతో కూడిన జ్వరం తలనొప్పి, వికారం, వాంతులు, దుర్వాసన గల స్రావాలు. చర్మం నల్లబడి మార్చు కొని పోవడం, నిస్త్రాణ అధిక చెమటలుండే వారికిది మంచి మందు. ఇవేగాక కాల్కేరియా కార్బ్, సైలీషియా, కాలీకార్బ్ లైకోపోడియం, ఆసిడ్ నైట్రికమ్ వంటి మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో వాడుకోవాల్సి ఉంటుంది. □

# అవాంఛిత రోమాలు తొలగించాలంటే..



ఈ మధ్య అమ్మాయిల్లో పై పెదవి పైన, గడ్డం దగ్గర, సైడ్‌లాక్స్ దగ్గర అవాంఛిత రోమాలు రావడం ఎక్కువైంది. దీన్ని హిరుసటిజం అంటారు. ఇది ఉన్నవారిలో పురుషులకు ఎక్కడ వెంట్రుకలు వస్తాయో మహిళలకు కూడా అదే ప్రాంతంలో ఒత్తుగా వెంట్రుకలు వస్తుంటాయి. చాలామందిలో పిసిఓఎస్ కారణంగా ఈ సమస్య వస్తుంటుంది. ఇక మరికొంత మందికి ఎలాంటి హార్మోన్ల సమస్య లేకపోయినా పైపెదవి పైన, గడ్డం దగ్గర వెంట్రుకలు వస్తుంటాయి. ఇది వంశ పారంపర్యంగా వస్తుంటుంది. దీనిని హైపర్‌ట్రైకోసిస్ అంటారు. హిర్సుటిజం సమస్య ఉన్నప్పుడు దానికి గల కారణాన్ని తెలుసుకోవాలి. ఇందుకోసం కొన్ని పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఏదైనా సమస్య ఉంటే మొదట అందుకు తగిన చికిత్స తీసుకుని ఆ తర్వాత వెంట్రుకల పెరుగుదలను ఆపడానికి ప్రయత్నించవచ్చు. ఒకవేళ అప్పటికే వెంట్రుకలు ఒత్తుగా పెరిగి ఉంటే వాటిని తొలగించడానికి పర్మనెంట్ హెయిర్ లేజర్ రిడక్షన్ ట్రీట్‌మెంట్ చేస్తుంటారు. అయితే లేజర్ ట్రీట్‌మెంట్‌లోనూ పలు రకాలుంటాయి. ఇందులో ట్రిపుల్ వేవ్‌లెంట్ లేజర్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది వివిధ దశల్లో ఉన్న హెయిర్ ఫాలికల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ఈ ట్రీట్‌మెంట్‌ని నెలకోసారి చేయించుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా ఆరు నుంచి ఎనిమిది సెషన్లలో అవాంఛిత రోమాల సమస్య తగ్గిపోతుంది. అయితే పిసిఓఎస్, హార్మోన్ల అసమతుల్యత ఉన్నవారికి ఎక్కువ సెషన్లు తీసుకోవాల్సి వస్తుంది. అవాంఛిత రోమాలకు గల అసలు సమస్యను తెలుసుకుంటే సెషన్ల సంఖ్యను తగ్గించుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి మీ సమస్యను గుర్తించి, ఆ తర్వాత సరైన సద్ధతిలో హెయిర్ లేజర్ చేయించుకుంటే మంచి ఫలితం ఉంటుంది. □

# శ్రీ వేంకటేశ్వరుని మహిమలు



కలియుగంలో న్యాయం ధర్మాలను, నీతి నిజాయితీలను పరిరక్షించే బాధ్యతను ఏడుకొండలవాడు తీసుకున్నాడు. ఎవరైనాసరే తిరుమల పవిత్రకు భంగం కలిగిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇది చాలా విషయాలలో చాలా సార్లు రుజువైంది కూడా. భక్తశంకరుడై, కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవమై భాసిల్లుతున్నాడు శ్రీనివాసుడు. భక్తులందరికీ వారివారి మనోసంకల్పానుసారంగా వరాలిచ్చి, వరాల దేవుడన్న బిరుదును గ్రహించాడు. వేంకటాద్రిపై వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి అత్యంత ప్రభావం కలవారనే విషయం మనకందరికీ తెలిసిందే! వేంకటేశ్వరుడు యొక్క దివ్యమంగళ విగ్రహంలో కనిపించే తేజస్సు, ఆయన సన్నిధానంలో ఎంత సేపయినా అలాగే నిలిచిపోదామా అనే కోరికను కలిగిస్తుంది. కానీ, ఆయన దివ్యరూపాన్ని ఒక్క నిమిషానికి మించి చూడలేము. కారణం 'క్యూ' వరుసలో నిలబడే భక్తుల రద్దీయే! స్వామివారిని దర్శించి, అర్చించిన ప్రతివారి హృదయం అత్యంత ఆనందంతో నిండిపోతుంది. మొక్కుబడులు తీసుకోవడంలో ఆయనకు ప్రత్యేక ఆనందం ఉన్నట్టుంది. ఎన్ని జన్మలెత్తినా ఆయన రూపం నిత్యం మన మనస్సులో నిలబడి పోతుందంటే అతిశయోక్తికాదు. నిత్యకల్యాణం, పచ్చతోరణమై విలసిల్లే తిరుమల క్షేత్రాన్ని కలియుగ వైకుంఠం అంటారు. ఆయన మహిమలు అనంతం. నిత్యం స్వామివారికి జరిగే దీప దూప నైవేద్య అర్చన కార్యక్రమాన్ని, ఆయనకు జరుపబడే ఉత్సవాలను కోటానుకోట్ల భక్తులు చూసి తరిస్తున్నారు. □

ఆధ్యాత్మికం

# పసుపు కురులకీ !

**చర్మానికి ఉపయోగించే సహజ చికిత్సలేవైనా వాటిల్లో కాస్తంత పసుపుకి చోటివ్వాల్సిందే కదూ! ఇన్ఫెక్షన్లను దూరం చేసి, మోము నిగారించేలా చేస్తుందని నమ్మకం. మరి కురులకూ అంతకుమించి మేలు చేస్తుందని తెలుసా?**

**మాస్క్..** అరకప్పు పెరుగుకు అరస్పూను పసుపు, చెంచా తేనె కలిపి, మాడు నుంచి చివర్ల వరకూ పట్టించండి. అరగంటయ్యాక రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఈ మాస్క్ కురులను మృదువుగా ఉంచడమే కాదు మాడు ఆరోగ్యాన్నీ రక్షిస్తుంది.

**స్క్రబ్..** మృతకణాలను తొలగించుకోవడానికి ముఖానికి అడపాదడపా స్క్రబ్ చేస్తుంటాం కదా! మాడుకీ దీని అవసరం ఉంది. అక్కడ మృతకణాలు చేరి, కురుల ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తాయి.కొన్ని సార్లు అలర్జీలకీ కారణమవుతాయి. వాటిని పోగొట్టాలంటే.. దీన్ని ప్రయత్నించండి. పావుకప్పు పెరుగుకు స్పూను చొప్పున ఓట్‌మీల్ పౌడర్, పసుపు, శనగపిండి కలపాలి. పది నిమిషాలు పక్కనపెట్టి, తలకు పట్టించాలి. ఆపై వృత్తాకారంలో అయిదు నిమిషాలు మృదువుగా రుద్ది పావుగంట వదిలేయాలి. ఆపై తలస్నానం చేస్తే సరి. ఈ స్క్రబ్ మాడుకు రక్తప్రసరణ బాగా జరిగేలా చూడటమే కాదు..దానిని ఆరోగ్యంగానూ ఉంచుతుంది. వారానికికోసారి ప్రయత్నిస్తే సరి.

**షాంపూ..** స్క్రబ్, మాస్క్‌లు వేసేంత సమయం లేదంటారా? అయితే షాంపూతో తలస్నానం చేశాక గోరువెచ్చని నీటిలో పసుపు మరోసారి తలను కడిగితే చాలు. ఇది మాడుకు తాజాదనం కలిగిస్తూనే చుండ్రు, స్కాల్ప్ యాక్నేలనూ దూరం చేస్తుంది. □



## 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్'

ఘనంగా 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' కొత్త ప్రస్తుతం టాలీవుడ్ ప్రపంచ స్థాయికి ఎదిగిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ నుంచి సినిమాలు వస్తున్నాయంటే అందరి దృష్టి పడుతోంది. ఇలాంటి టాలీవుడ్‌లో ఇప్పుడు ఓ కొత్త ప్రొడక్షన్ కంపెనీ వచ్చింది. 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' అంటూ ఓ కొత్త ప్రొడక్షన్ హౌస్ రాబోతోంది. గురువారం నాడు ఈ కొత్త బ్యానర్ లోగోని లాంచ్ చేశారు. అనంతరం 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' బ్యానర్ అధినేత జేజే మీడియాతో ముచ్చటించారు. ఆయన ఏం చెప్పారంటే టాలీవుడ్‌లోకి నిర్మాతగా వస్తుండటం ఆనందంగా ఉంది. మా లాంటి కొత్త వారిని టాలీవుడ్ ఎంతో ఘనంగా స్వాగతిస్తోంది. ఇక్కడి పెద్దలు మాకు ఎంతో గైడెన్స్ ఇచ్చారు. ఫిల్మ్ ఛాంబర్‌లో మా సంస్థను రిజిస్టర్ చేశాం. మాకు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి కూడా సహకారం లభించింది. మా సంస్థ లోగోను నేడు ఆవిష్కరించడం ఆనందంగా ఉంది. మా సంస్థ లోగోలో చూపించినట్టుగా ఆ వెలుగుని అంతటా పంచాలని ఆశిస్తున్నాం. పరిశ్రమలో పరస్పర సహకారం, ఎదుగుదల అనే కాన్సెప్ట్‌తో ఆ లోగోను డిజైన్ చేయించాం. ఇక్కడ మేం కొత్త వారిని ఎంకరేజ్ చేయడానికి, కొత్త కథల్ని తెరపైకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తాం. మా 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' బ్యానర్‌పై త్వరలో ఒక భారీ సినిమా ప్రారంభం కానుంది. భవిష్యత్తులో ఎన్నో మంచి చిత్రాలను నిర్మించాలన్నదే మాలక్ష్యం అని తెలిపారు.



## '8 వసంతాలు'

మైత్రీ మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి అనంతిక సనీల్‌కుమార్ '8 వసంతాలు' జూన్ 20న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్‌సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన '8 వసంతాలు' సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోం దని ప్రోమోలు ప్రామిస్ చేశాయి. మేకర్స్ ఈ మాన్సూన్ సీజన్‌లో సినిమాని థియేటర్స్ లోకి తీసుకు రావ డానికి సిద్ధమయ్యారు. జూన్ 20న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. హృదయాన్ని కదిలించే ప్రేమ గాథ మరో మూడు వారాలలో ప్రేక్ష కులకు గొప్ప అను భూతిని పంచ బోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనంతిక సనీల్‌కుమార్ బ్యూటీఫుల్ గా వున్నారు. అద్భుతమైన చీరలో ఆమె ప్లజెంట్ గా కనిపించారు. ఆమె జుట్టులో గులాబీ ఆమె లుక్, క్యారెక్టర్ నేచర్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. వరుస మ్యూజికల్ హిట్స్ ని అందిస్తున్న హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ చిత్రానికి మ్యూజిక్ సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ పరంగా చాలా ప్రాముఖ్యత ఉంటుంది. విశ్వనాథ్ రెడ్డి డీఓపీ గా వర్క్ చేస్తున్నారు. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్స్‌తో దూకుడుగా ప్రమోషన్స్ చేయడానికి రెడీ అవుతున్నారు.



తారాగణం: అనంతిక సనిల్‌కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్.

సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి,
నిర్మాతలు: నవీన్ యెర్నేని,
వై రవిశంకర్
,బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్,
సిఇఓ: చెర్రీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్,
డీఓపీ: విశ్వనాథ్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ మ్యూల్, ఎడిటర్: శశాంక్ మాలి,
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి,
యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్ చున్ అంజి,
పీఆర్వో: వంశీశేఖర్,
మార్కెటింగ్: ఫస్ట్ షో.

## పోలీస్ కంప్లెయింట్



సూపర్ స్టార్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా 'పోలీస్ కంప్లెయింట్' మూవీ నుంచి వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్ విడుదల హారర్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో సరికొత్త కాన్సెప్ట్ మూవీలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఛాలెంజింగ్ రోల్స్ చేస్తూ ప్రేక్షకులకు దగ్గరైన నటి వరలక్ష్మి శరత్ కుమార్. బ్లాక్ బస్టర్ సినిమాలు చేసి స్టార్ రేంజ్ కు చేరిన వరలక్ష్మి శరత్ కుమార్.. తాజాగా తెలుగులో 'పోలీస్ కంప్లెయింట్' మూవీ చేస్తోంది. ఈ మూవీలోని వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్‌ను సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌తో పాటు, తొలిసారి ఆద్యంతం వినోదాన్ని కలిగించే పాత్రలో వరలక్ష్మి నటించడం విశేషం. ఈ చిత్రంలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ షూట్ చేసామని, అది సినిమాకే మెయిన్ హైలెట్ అని ఈ సందర్భంగా నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రాన్ని ఎమ్మెస్కె ప్రమిదశ్రీ ఫిలిమ్స్, శ్రీ విష్ణు గ్లోబల్ మీడియా సంస్థల సంయుక్త బ్యానర్లలో సింగపూర్ బాలకృష్ణ, మల్లెల ప్రభాకర్ సంయుక్తంగా నిర్మిస్తుండగా, అఘోర (తెలుగు, తమిళం), ఆప్త, పౌరుషం, రాఘవరెడ్డి, ఆదిపర్వం వంటి చిత్రాలను రూపొందించిన దర్శకుడు సంజీవ్ మేగోటి తెరకెక్కిస్తున్నారు.

## నవీన్‌చంద్ర చేతుల మీదుగా 'యముడు' టీజర్

ఆకట్టుకునే విజువల్స్, ఆర్ఆర్ రెగ్యులర్ కమర్షియల్, లవ్, యాక్షన్ చిత్రాల కంటే కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలనే ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. ఇలాంటి ట్రెండ్‌లోనే ప్రస్తుతం ఓ మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ చిత్రం రాబోతోంది. జగన్నాథ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం 'యముడు'. 'ధర్మో రక్షతి రక్షితః' అనే ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇది వరకే ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ జనాల్లో క్యూరియాసిటీని పెంచేసింది.

తాజాగా 'యముడు' చిత్రం నుంచి టీజర్‌ను రిలీజైంది. ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ హీరో నవీన్ చంద్ర రిలీజ్ చేశారు. టీజర్‌ను చూసిన అనంతరం చిత్రయూనిట్‌ను అభినందించారు. ఇక ఈ టీజర్‌ను గమనిస్తే ఇదొక మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ మూవీ అని అర్థం అవుతుంది. సిటీలోఉన్న అమ్మాయిలు మిస్ అవుతుండటం, నాటకాల్లో యముడు వేషం వేసే వ్యక్తికి ఈ హత్యలకు సంబంధం ఉందేమో అన్నట్టుగా టీజర్‌ను కట్ చేశారు. యముడు భూలోకంకి వచ్చి నరకంలో విధించే శిక్షలన్నీ ఇక్కడే విధిస్తాడేమో అన్నట్టుగా కనిపిస్తోంది.

'ధర్మంతు సాక్షాత్ భగవత్ ప్రణీతం' అనే డైలాగ్ చూస్తుంటే, ఈ సినిమా హిందూ ధర్మాన్ని ఆధారంగా చేసుకుని కొత్త దృక్పథాన్ని చూపించబోతుందన్న ఆసక్తి కలుగుతుంది. హిందు ధర్మం నుంచి ఓ కొత్త పాయింట్‌తో ఆసక్తికరంగా సినిమాను మల్చినట్టు అనిపిస్తుంది. టీజర్‌లో విష్ణురెడ్డి వంగా కెమెరా వర్క్, భవాని రాకేష్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరింత ప్రభావవంతంగా అనిపించింది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్లను మేకర్లు ప్రకటించనున్నారు.



నటీనటులు : జగదీష్ ఆమంచి, శ్రావణి శెట్టి, ఆకాశ్ చల్లా తదితరులు.

సాంకేతిక బృందం:
బ్యానర్ : జగన్నాథ పిక్చర్స్,
కథ, దర్శకుడు, నిర్మాత : జగదీష్ ఆమంచి,
రైటర్ : హరి అల్లసాని, జగదీష్ ఆమంచి,
స్క్రీన్ ప్లే : శివ కుంద్రపు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : రజని ఆమంచి, ఎడిటర్ : కెసిబి హరి, డిఓపి : విష్ణు రెడ్డి వంగా, సంగీతం : భవాని రాకేష్,
పీఆర్వో : సాయి సతీష్.

నయాలుక్ త్రిష



## మైత్రీహాసిక చిత్రం 'రామాయణం'

యాష్ వర్సస్ రణబీర్: రామాయణంలో భారీ యాక్షన్ మొదలైంది

భారతీయ సినీ ప్రపంచంలో అతి ప్రతిష్టాత్మకంగా మారిన మైతీహాసిక చిత్రం 'రామాయణం' ఇప్పుడు మరింత అంచనాలను పెంచింది. ప్రముఖ నటుడు, నిర్మాత 'రాకింగ్ స్టార్ యాష్' ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్‌తో కలిసి యాక్షన్ సన్నివేశాలపై పని చేస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ దర్శకత్వం వహించారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరిం చేందుకు రూపొందించ బడుతోంది.



యాష్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యాష్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. ఆయన పాత్ర యాక్షన్‌తో నిండినది,' రామాయణం'లోని రావణుడిని మరింత శక్తివంతంగా, చూపించేందుకు ప్రత్యేక శ్రమ తీసుకుంటున్నారు. తాజాగా విడుదలైన సెట్స్ ఫొటోల్లో యాష్ ఒక శక్తివంతమైన, యుద్ధ సిద్ధంగా కనిపిస్తూ ఆకట్టుకున్నారు. ఆయన శారీరక రూపాం తరం రావణుని పాత్రకు పూర్తి న్యాయం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమ వుతోంది. ఈ మైతీహాసిక చిత్రానికి నితేష్ తివారీ దర్శకత్వం వహి స్తుం డగా, నమిత్ మల్హోత్రా కలిసి నిర్మిస్తున్నారు.

## నేచురల్ థ్రిల్లర్‌గా 'మార్గన్'

సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రాబోతోన్న 'మార్గన్' అందరినీ ఆకటుకుంటుంది.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో విజయ్ ఆంటోని.

మల్టీ టాలెంటెడ్ విజయ్ ఆంటోని నటించిన కొత్త చిత్రం'మార్గన్'. లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్ పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీని జూన్ 27న విడుదల చేస్తున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ ధీషన్‌ను విలన్‌గా పరిచయం చేస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్‌సాగర్, అజయ్ ధీషన్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగారం నటరాజన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పుడు ప్రమోషన్స్‌ను పెంచేసింది. ట్రైలర్‌ను రిలీజ్ చేసి సినిమాపై అంచనాలు పెంచేసారు మేకర్లు. 'మార్గన్' ట్రైలర్ చూస్తుంటే సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా అనిపిస్తోంది. సస్పెన్స్, క్రైమ్, ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌లా కనిపిస్తోంది. ఇక ఇందులో చూపించిన షాట్స్, యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ అందరిలోనూ ఆసక్తిని పెంచేలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా విజయ్ ఆంటోనీ యాక్షన్, అజయ్ ధీషన్ ప్రజెన్స్ మరింతగా అంచనాలు పెంచేస్తున్నాయి. ట్రైలర్ లాంచ్‌లో భాగంగా'మార్గన్' టీం హైదరాబాద్‌కు విచ్చేసింది. ఇక్కడ



ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో విజయ్ ఆంటోని మాట్లాడుతూ, నాకు లియో జాన్ పాల్ ఐదేళ్లుగా తెలుసు. లీడింగ్ డైరెక్టర్లంతా కూడా లియోని ఎడిటర్‌గా పెట్టుకుంటారు. అతను చాలా గొప్ప ఎడిటర్.'మార్గన్' కథను నాకు చెప్పినప్పుడు అతని స్టైల్ నాకు నచ్చింది. 'మార్గన్' ట్రైలర్ అందరికీ నచ్చింది. నా సిస్టర్ జయ కొడుకు అజయ్‌ని ఈ చిత్రంతో లాంచ్ చేస్తున్నాను. ఇంతకు ముందు 'బిచ్చగాడు 2' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు. అజయ్ డెడికేషన్ చూసి ఈ చిత్రంలో ఛాన్స్ ఇచ్చాను. రామ్ సర్ నాకు చాలా ఏళ్ల నుంచి మంచి స్నేహితుడు. నా మొదటి సినిమా 'నకిలీ'ని తెలుగులో రిలీజ్ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మేం ఇద్దరం మంచి స్నేహితులుగా ఉన్నాం. ఆయన నాకు ఎప్పుడూ అండగానే ఉంటూ వచ్చారు. ఇప్పుడు 'మార్గన్'ను రిలీజ్ చేస్తున్నారు. త్వరలోనే 'భద్రకాళి' కూడా రానుంది. నా మూవీ తెలుగులో రిలీజ్ అవుతోందంటే మొత్తం బాధ్యతను భాష్యశ్రీ చూసుకుంటారు. మా కాంబోలో ఇది 12వ చిత్రం. దీప్శిఖ రోల్ అందరినీ ఆకట్టుకుంటుంది. బ్రిగిడా గొప్ప నటి. 'మార్గన్'చాలా గొప్పగా వచ్చింది. ఇదొక సూపర్ నేచురల్ థ్రిల్లర్. సీట్ ఎడ్జ్ ఇంటెన్స్ థ్రిల్లర్‌గా ఉంటుంది. జూన్ 27న రాబోతోన్న 'మార్గన్' మూవీని అందరూ చూడండి అని అన్నారు. లియో జాన్ పాల్ మాట్లాడుతూ, దర్శకుడిగా 'మార్గన్'నాకు మొదటి చిత్రం. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోని సర్, రామాంజనేయులు సర్‌కు థాంక్స్. ఇంత వరకు నేను ఎడిటర్‌గా ఎన్నో చిత్రా లను చేశాను.

## 'పరమపదసోపానం'

అర్జున్ అంబటి 'పరమపద సోపానం' నుండి 2వ లిరికల్ సాంగ్ 'బూమ్ బూమ్' విడుదల

'అర్ధనారి' 'తెప్ప సముద్రం' 'వెడ్డింగ్ డైరీస్' వంటి వైద్యమైన సినిమాల్లో హీరోగా నటించి అలరించిన అర్జున్ అంబటి. అటు తర్వాత 'బిగ్ బాస్' రియాలిటీ షో ఫ్యామిలీ ఆడియన్స్‌కి కూడా దగ్గరయ్యారు. అతను హీరోగా రూపొందిన లేటెస్ట్ మూవీ 'పరమపద సోపానం'. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. 'ఎస్.ఎస్.మీడియా' సంస్థ పై గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో గుడిమిట్ల శివ ప్రసాద్ నిర్మించారు. గుడిమిట్ల ఈశ్వర్ సహ నిర్మాతగా వ్యవహరించారు. స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన నాగ శివ 'పరమపద సోపానం' చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. మాస్ మహారాజ్ రవితేజ 'ఈగల్' వంటి భారీ బడ్జెట్ సినిమాతో సంగీత దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న దేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ప్రపంచవ్యాప్తంగా జూలై 11న గ్రాండ్ గా విడుదల కాబోతోంది 'పరమపద సోపానం'. ఇటీవల ప్రమోషన్లను కూడా మొదలుపెట్టారు. ఇందులో భాగంగా విడుదల తేదీ పోస్టర్ ను అలాగే 'చిన్ని చిన్ని తప్పులేవో' అనే లిరికల్ సాంగ్ ను విడుదల చేశారు. ఈ రెండిటికీ కూడా ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది.

ముఖ్యంగా 'చిన్ని చిన్ని తప్పులేవో' పాట బాగా వైరల్ అయ్యి సినిమాపై అంచనాలు పెంచింది. ఇక ప్రమోషన్లలో భాగంగా 2వ లిరికల్ సాంగ్ ను కూడా విడుదల చేశారు చిత్ర యూనిట్ సభ్యులు. 'భూమ్ భూమ్' అంటూ సాగే ఈ పెప్పీ మాస్ నెంబర్‌ను కొద్దిసేపటి క్రితం యూట్యూబ్లో విడుదల చేశారు. స్టార్ సింగర్ గీతా మాధురి ఈ గీతాన్ని ఆలపించారు. ఆమె మాట్లాడుతూ, 'పరమపద సోపానం' లో 'భూమ్ భూమ్' అనే పాటని పాడాను. నాగ శివపూరి వద్ద చాలా సినిమాలకు అసోసియేట్‌గా వర్క్ చేశారు. ఇప్పుడు దర్శకుడిగా మారి మనముందుకు పరమపద సోపానం ని తీసుకొస్తున్నారు. 'భూమ్ భూమ్' పాటని చాలా ఎంజాయ్ చేస్తూ




పాడాను. ఇది మంచి స్వింగ్ ఉన్న పాట. కచ్చితంగా ఈ పాట అందరినీ అలరిస్తుంది. టీం అందరికీ థాంక్స్ అండ్ ఆల్ ది బెస్ట్" అంటూ చెప్పుకొచ్చారు. 'భూమ్ భూమ్' పాటని గీతా మాధురి ఎంతో ఉత్సాహంగా అందరినీ హుషారెత్తించే విధంగా పాడారు.

## 'థగ్ లైఫ్' గొప్ప సినిమా

''థగ్ లైఫ్' చాలా గొప్ప సినిమా. ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి తీసిన సినిమా. జూన్ 5న మీ అందరి రెస్పాన్స్ కోసం ఎదురుచూస్తున్నాను: గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్.

ఈ సంవత్సరం భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో "థగ్ లైఫ్" ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హైఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష,శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా సెన్సేషన క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు "థగ్ లైఫ్" భారీగా విడుదల చేయబోతోంది. ఈ రోజు మేకర్స్ వైజాగ్ లో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ,అందరికీ నమస్కారాలు వైజాగ్ ప్రజలు నన్ను ఎంతగానో దగ్గరకి తీసుకున్నారు. 21 ఏళ్ల వయసులో ఇక్కడికి వచ్చాను. అప్పటికి నా మొహం కూడా ఎవరికి తెలీదు. షూటింగ్ చాలా సాఫీగా జరిగింది. సినిమా రిలీజ్ అయిన తర్వాత ఎక్కడ కూడా నడవలేని ఫ్యాన్ బేస్‌ని 'మరో చరిత్ర' అనే చిత్రం ఇచ్చింది. తర్వాత ఏక్ తుజే కేలియే సినిమా చేసినప్పుడు కూడా తెలుగు ప్రేక్షకులు మన కుర్రాడు హిందీకి వెళ్లి కొట్టాడురా అని అభినందించారు. అలాంటి వైజాగ్లో సాగర సంగమం, ఏక్ తుజే కేలియే, శుభసంకల్పం సినిమాలు చేశాను. ఇది నాకు సొంత ఇల్లు లాంటిది. మంచి ఆర్ట్ ఎక్కడ కనిపించినా దానికి నేను సెల్యూట్ చేస్తాను. అలాగే నేర్చుకున్నాను. నేను కొన్ని బ్యాడ్ ఫిలిమ్స్ చేశాను. అయితే నాబ్యాడ్ ఫిలిమ్స్ మర్చిపోయి కేవలం మంచి సినిమాలనే గుర్తుపెట్టుకున్నా. అందుకుగాను మనస్ఫూర్తిగా మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మంచి సినిమాలు మీకు అందించడం నా బాధ్యత. నేను 15 తెలుగు సినిమాలు చేస్తే అందులో 13 విజయవంతమైన చిత్రాలుగా నిలిచాయి. అది విజయాల్ని మీరే ఇచ్చారు. ఫ్లాప్స్ మాత్రమే నేను ఇచ్చాను. ఇది నిజం. ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి "థగ్ లైఫ్" సినిమా మీకు అందిస్తున్నాను. ఒక కళాకారుడు చేసే పని ఇదే ఇది. చాలా గ్రేట్ ఫిలిం ఇది. శింబు బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో కనిపించారు. అభిరామి అద్భుతమైనటువంటి నటన కనబరిచారు. నాజర్‌తో నాది వెరీలాంగ్ జర్నీ. ఆయన లాంటి నటుడు దొరకడం చాలా కష్టం. త్రిష పెర్ఫార్మెన్స్‌ని చాలా ఎంజాయ్ చేస్తారు. చాలా గొప్ప సినిమా చేశామని మేము నమ్ముతున్నాం. జూన్ 5న మేము అనుకున్నది కరెక్టా లేదా అనేది మీరు సినిమా చూసి చెప్పాలి. ఈ సినిమాకి మీరు ఇచ్చే రియాక్షన్ కోసం ఎదురుచూస్తున్నాను. జూన్ 5న అందరం థియేటర్స్ లో కలుద్దాం అన్నారు.



హీరో శింబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. తెలుగు అభిమానులందరికీ ధన్యవాదాలు. జూన్ 5న ఈ సినిమా మీ ముందుకు వస్తుంది. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా మంచి సినిమాలు సపోర్ట్ చేస్తారు. ఈ సినిమా కూడా చాలా మంచి సినిమా. తప్పకుండా మీ అందరికి నచ్చుతుంది. జూన్ 5న మీరందరూ చూడాలని కోరుకుంటున్నాను. ఓజీలో ఒక పాట పాడాను. ఆ పాట త్వరలోనే రిలీజ్ కాబోతోంది. పవన్ కళ్యాణ్ కోసం ఎప్పటినుంచో ఒక పాట పాడాలని ఉండేది. అది ఓజీ తో తీరింది. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా కూడా త్వరలో రిలీజ్ కాబోతుంది.

## ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# పూజ, గుల్వీర్, నందినికి గోల్డ్ మెడల్స్



పూజ



అగసర నందిని



గుల్వీర్ సింగ్

**న్యూఢిల్లీ:** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025 భారత్ ఖాతలో మరో 3 స్వర్ణ పతకాలు జమ అయ్యాయి. దీంతో ఇప్పటి వరకూ భారత్ 18 పతకాలతో రెండో స్థానంలో ఉంది. దక్షి ణ కొరియాలోని గుమిలో శుక్రవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ నాల్గవరోజున పూజ, అగసర నందిని, గుల్వీర్ సింగ్‌లు స్వర్ణ పతకాలను దక్కిం చుకోగా, పారుల్‌చౌదరి రజతం సాధించింది. మహిళల హైజంప్‌లో భారత అథ్లెట్ పూజ స్వర్ణం సాధించింది. దీంతో ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన రెండవ భారతీయ మహిళా హైజంపర్‌గా నిలిచింది. పూజా సీజన్‌లో అత్యుత్తమ 1.89 మీటర్లు ఎగిరి అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఆమె ప్రయత్నం ఆమె సొంత అండర్20 జాతీయ రికార్డును కూడా బద్దలు కొట్టింది. ఆ తర్వాత 18 ఏళ్ల ఆమె సీనియర్ జాతీయ రికార్డును సమం చేయడానికి 1.92 మీటర్లు ప్రయత్నించింది కానీ తప్పిపోయింది. ప్రస్తుత రికార్డు 1.92 మీటర్లు సహానా కుమారి 2012లో నెలకొల్పింది. పూజకు ముందు, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో హైజంప్‌లో స్వర్ణ పతకం గెలుచుకున్న బాబీ అలోసియస్ ఏకైక భారతీయ మహిళ. 2000 సంవత్సరంలో జరిగిన ఈ టోర్నీలో స్వర్ణం, 2002 లో రజతం సాధించింది. ఇక ఆసియాడ్ కాంస్య పతక విజేత నందిని అగసర సంచలనాత్మక ఫైనల్‌ల్యాప్ ప్రయత్నంతో హెప్టాథ్లాన్ స్వర్ణం గెలుచుకుంది. ఫైనల్ ఈవెంట్ అయిన 800 మీటర్ల కంటే ముందు చైనాకు చెందిన లియు జింగీ కంటే 54 పాయింట్ల వెనుకబడి ఉన్న స్వింగ్ భారత క్రీడాకారిణి 5941 పాయింట్ల వ్యక్తిగత అత్యుత్తమ స్కోరుతో టైటిల్‌ను కైవసం చేసుకోవడానికి తిరిగి దూసుకెళ్లింది. ఈ 800 మీటర్ల పరుగు పందెంలో నందిని 2:15.54 సమయంలో 885 పాయింట్లు సాధించగా, లియు 2:24.87 సమయంలో 759 పాయింట్లు సాధించి, తన ప్రతిభను నిరూపించుకుంది. ఇక గుల్వీర్ సింగ్ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తన రెండవ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు, ఉత్కంఠభరితమైన పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో కొత్త మీట్ రికార్డును నెలకొల్పాడు.

### పారుల్‌కు రజతం

### 18 పతకాలతో రెండో స్థానంలో భారత్

జాతీయ రికార్డు హోల్డర్ 13:24.77 సమయంతో థాయిలాండ్‌కు చెందిన కీరన్ టుంటివేట్ (13:24.97) మరియు జపాన్‌కు చెందిన నాగియ మోరి (13:25.06)లను అధిగమించాడు. ఈ విజయం గుల్వీర్‌కు సంచలనాత్మక డబుల్ పతకాన్ని అందించింది, అతను అంతకుముందు 10,000 మీటర్లలో ప్రారంభ రోజున 28:38.63 సమయంతో స్వర్ణం సాధించాడు. అలాగే మహిళల 3000 మీటర్ల స్టీపుల్ చేజ్‌లో జాతీయ రికార్డును బద్దలు కొట్టే ప్రయత్నంలో పారుల్‌చౌదరి రజత పతకాన్ని కైవసం చేసుకుంది.



## సింగపూర్ ఓపెన్ టోర్నీలో.. సెమీఫైనల్స్‌కు

# సాత్విక్-చిరాగ్ జోడీ

### వరల్డ్ నంబర్ 1 మలేసియా జోడీ చిత్తు

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ టోర్నమెంట్‌లో భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి సెమీఫైనల్స్‌కు చేరారు. సింగపూర్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 1, మలేషియా ద్వయం గో స్జె ఫీ-నూర్ ఇజ్జుద్దీన్‌పై వరుస గేమ్‌ల విజయంతో సింగపూర్ ఓపెన్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లి ఈ సీజన్‌లో తమ తొలి టైటిల్‌ను సాధించే లక్ష్యంతో ఉంది. ఈ మ్యాచ్ మొదటి నాలుగు పాయింట్లలో రెండు సర్వీస్ ఫాల్ట్‌లతో ప్రారంభమైంది. ఈ రెండు జట్లు ప్రారంభ అవకాశంలో కోణీయ రిటర్న్‌లను అమలు చేసేందుకు ప్రయత్నించడంతో పోటా పోటీగా పోరు సాగింది. ఫలితంగా, స్కోరు 1-1 నుండి 7-7కి సమానంగా కదిలింది, తర్వాత విరామ సమయానికి భారత జట్టు మూడు పాయింట్ల పెరుగుదలను పొందింది, సాత్విక్ సర్వ్‌ను మరియు మూడవ షాట్‌ను డిక్టేట్ చేశాడు. సాత్విక్ సర్వీస్ తప్పిదానికి పాల్పడే ముందు భారత జంట 15-11తో ఆధిక్యంలోకి వెళ్లేందుకు ఒత్తిడిని కొనసాగించింది. అయితే ప్రత్యర్థి జట్టులోని ఇజ్జుద్దీన్ జంప్ స్మాష్‌తో 13-15తో అంతరాన్ని తగ్గించాడు. సాత్విక్ చేసిన దారుణమైన ఫోర్‌హ్యాండ్ స్మాష్ భారత్‌ను 18-15తో ముందుకు తీసుకెళ్లింది. ఆ తర్వాత ఇజ్జుద్దీన్ ఒక వైడ్ కొట్టగా, అంతకుముందు లాంగ్ షాట్ పంపిన చిరాగ్ స్ట్రెయిట్ స్మాష్‌తో తనను తాను తిరిగి పొంది మూడు గేమ్ పాయింట్లు సాధించాడు. గోహ్ సర్వీస్ రిటర్న్‌ను నెట్‌లోకి త్రోచేయడం ద్వారా ఇండియన్స్‌కు తొలి గేమ్ మరియు తొలి ఆధిక్యం లభించింది. ఇక రెండవ గేమ్ ప్రారంభంలో చిరాగ్ కొన్ని తప్పిదాలు చేశాడు, కానీ భారత ఆటగాళ్లు హైస్పీడ్ ఎక్స్ఛేంజ్‌లలో వేగం కొనసాగించడంలో బాగా రాణించడంతో స్కోరు 6-6తో ఉంది. ఆ తర్వాత సాత్విక్-చిరాగ్ వరుసగా నాలుగు పాయింట్లు సాధించి, ప్రత్యర్థి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశారు. చిరాగ్ చేసిన బాడీ స్ట్రో ఇజ్జుద్దీన్ బలహీనంగా నెట్‌లోకి రిటర్న్ చేయడంతో, విరామ సమయానికి భారత్ నాలుగు పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాత నెట్ వద్ద పదునైన బ్యాక్‌హ్యాండ్ భారత జట్టును 15-9కి తీసుకెళ్లింది. ఆ తర్వాత సాత్విక్ ఉరుములతో కూడిన స్మాష్‌తో స్కోరును 16-10కి పెంచాడు. భారత జట్టు కొన్ని అనవసర తప్పిదాలు చేసినప్పటికీ, సాత్విక్ మరోసారి పునరాగమనం చేసి ఐదు మ్యాచ్ పాయింట్లు సాధించాడు. ప్రత్యర్థుల మరో తప్పిదం తర్వాత సాత్విక్, చిరాగ్ ద్వయం విజయాన్ని ఖాయం చేసుకుంది.

## హాకీ ఆసియా కప్‌లో..

# పాకిస్థాన్‌కు గుడ్ బై!

### భారత్, పాక్ మధ్య నో మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఉద్రిక్తతల కారణంగా ఈ ఏడాది భారత్‌లో జరిగే ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై తీవ్ర సందేహం నెలకొంది. పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై ఉగ్రవాద దాడి జరిగిన కొన్ని నెలల తర్వాత జరిగిన 2016 జూనియర్ ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ హాకీ జట్టు చివరిసారిగా భారతదేశంలో బహుళ దేశాల ఈవెంట్‌లో పాల్గొనలేదు. ఆ ఈవెంట్‌లో పాకిస్తాన్ జట్టు స్థానంలో మలేషియా వచ్చింది. మళ్లీ ఇటీవల భారత్, పాక్ మధ్య కాల్పులు జరిగి, ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఆసియా హాకీ కప్ టోర్నమెంట్ జరగనుంది. ఈ ఆసియా కప్ ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 7 వరకు బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరుగుతుంది. ఆతిథ్య భారతదేశం, పాకిస్తాన్, జపాన్, కొరియా, చైనా, మలేషియా, ఒమన్ మరియు చైనీస్ తైపీదేశాలు వచ్చేఏడాది నెదర్లాండ్స్ మరియు బెల్జియంలో జరగనున్న ప్రపంచ కప్‌కు అర్హత టోర్నమెంట్ అయిన ఈ 12వ ఎడిషన్ కాంటినెంటల్ షోపీస్‌లో పాల్గొననున్నాయి. భారత్ సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ భారతదేశానికి వచ్చేందుకు అనుమతి లభించకపోతే, టోర్నమెంట్‌ను ఏడుజట్లతోకూడిన వ్యవహారంగా చేయాలా లేదా ఖాళీగా ఉన్న స్థానాన్ని భర్తీ చేయడానికి కొత్త జట్టును తీసుకు రావాలా అనేది ఇంకా ఎటూ తేలని పరిస్థితి నెలకొంది.

# నార్వే చెస్ ఓపెన్ టోర్నీ ఛాంపియన్ గుకేష్



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ డి గుకేష్ నార్వే చెస్ ఓపెన్‌లో ఛాంపియన్‌గా నిలిచాడు. అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాతో జరిగిన ఉత్కంఠభరితమైన ఆర్మగెడాన్ టైబ్రేక్‌లో గుకేష్ విజేతగా నిలిచాడు, కానీ మరో భారత్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసి మాగ్నస్ కార్ల్‌సెన్ చేతిలో ఓటమిపాలయ్యాడు. శుక్రవారం జరిగిన తన భారత ప్రత్యర్థి గుకేష్‌తో జరిగిన రౌండ్ 4 గేమ్‌లో ప్రపంచ 3వ నంబర్ కరువానా చాలా వరకు పావు ఆధిక్యాన్ని పొందాడు, అయితే గుకేష్ అద్భుతమైన రక్షణ నైపుణ్యాల కారణంగా ఫాబియానో నాలుగు గంటలకు పైగా ఉత్కంఠభరితమైన పోరులో దానిని గణనీయమైన ఆధిక్యంగా మార్చుకోలేకపోయాడు. గుకేష్ తెల్లటి పావులతో ఆడుతూ, ఆర్మగెడాన్‌లో మూడు నిమిషాల భారీ ఆధిక్యాన్ని సాధించాడు. క్లాసికల్ స్లగ్‌ఫెస్ట్ సమయంలో క్లిష్ట పరిస్థితి నుండి బయటపడిన తర్వాత, భారత ఆటగాడు కరువానాను అధిగమించి ఆట నుండి 1.5 పాయింట్లు తీసుకున్నాడు. ఈ డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్ టోర్నమెంట్‌లో క్లాసికల్ ఫార్మాట్‌లో గెలిస్తే ఆటగాళ్లకు మూడు పాయింట్లు లభిస్తాయి, డ్రా అయితే ఒక్కొక్కరికి ఒక పాయింట్ లభిస్తుంది. అయితే, ప్రతిష్టంభనను ఛేదించడానికి ఆటగాళ్ళు వెంటనే ఆర్మగెడాన్ టైబ్రేక్ ఆడాల్సి వచ్చింది. చివరకు గుకేష్ గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచాడు.

ప్రపంచ 2వ నంబర్ ఆటగాడు నకమురాపై మూడో రౌండ్‌లో అద్భుతమైన క్లాసికల్ విజయం తర్వాత కరువానాపై తాజాగా జరిగిన ఉత్కంఠభరితమైన విజయం తర్వాత గుకేష్, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ కార్ల్‌సెన్ నేతృత్వంలోని ఆరుగురు ఆటగాళ్ల ఫీల్డ్‌లో 4.5 పాయింట్లతో ఉన్నాడు. కాగా ప్రపంచ నంబర్ 1 కార్ల్‌సెన్ భారత నంబర్ 2 ఎరిగైసితో జరిగిన ఎండ్ గేమ్‌లో తన వ్యూహాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. అతను నల్లటి పావులతో ఆడి మూడు పూర్తి పాయింట్లు సాధించాడు. రౌండ్ 3లో కరువానా చేతిలో ఓడిపోయిన తర్వాత రెండు రోజుల్లో 4వ రౌండ్‌లో ఎరిగైసికి ఇది రెండో ఎదురుదెబ్బ.

# సెంచరీ లేకుండా 400 రన్స్

### 238 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ వన్డేలో ఇంగ్లండ్‌జట్టు చరిత్రసృష్టించింది. బర్మింగ్‌హామ్ వేదికగా విండీస్‌తో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది. అయితే ఒక్క ప్లేయర్‌కూడా సెంచరీ చేయకుండా ఇంగ్లండ్ 400 పరుగులుచేసిన తొలి జట్టుగా రికార్డు కెక్కింది. మూడు వన్డేలసిరీస్‌లో సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఈ ఫీట్ సాధించింది. బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 400 పరుగులు చేసింది. బెన్ డక్కెట్(60), జోరూట్(57), హ్యారీ బ్రూక్(58), జాకోబ్ బెతెల్(82) హాఫ్ సెంచరీలతో రాణించగా, జేమీ స్మిత్(37), విల్ జాక్స్(39) విలువైన పరుగులు చేశారు. వన్డే క్రికెట్ చరిత్రఈ మ్యాచ్‌తో ఇంగ్లండ్ రెండు రికార్డ్‌లను తమ పేరిట లిఖించుకుంది. కాగా 401 పరుగుల భారీ లక్ష్యఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది.

# సెన్సెక్స్, నిఫ్టీలకు స్వల్ప నష్టాలే!



## వారాంతంలో ఈక్విటీల్లో అనిశ్చితి

**ముంబయి, మే 30:** ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు వారాంతంలో దిగువన ముగిసాయి. వారం మొత్తం అప్రమత్తపు సూచీలు, ఏకీకృత జాగ్రత్తలతోనే నడిచాయి. ఇన్వెస్టర్లు ఎక్కువగా మార్చి త్రైమాసిక ఫలితాలపై ఫోకస్ పెంచారు. అలాగే నాలుగోత్రైమాసికం జిడిపి గణాంకాలపైనా దృష్టిసారించడంతో ఆచితూచి కొనుగోళ్లు జరిపారు. వీటికితోడు ప్రపంచ వాణిజ్యం, స్టాక్ సూచీల్లోని అనిశ్చితి కూడా కొంత తోడయింది. వీటిలో ప్రధానంగా అమెరికా సుంకాలు కూడా ఉన్నాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 81,451.01 పాయింట్లవద్దముగిసింది. 182.01 పాయింట్లు దిగజారింది. ఒకదశలో 81,698.21నుంచి 81,286.45 మధ్యలోనే ఊగిసలాడింది. అదేవిధంగా ఎన్ఎస్‌ఇ నిఫ్టీ కూడా 24,750.70 పాయింట్లవద్ద ముగిసింది. 82.90 పాయింట్లవద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో కొంతమేర 24,863.95 పాయింట్లనుంచి 24,717.40 పాయింట్లమధకూడా ట్రేడింగ్ జరిగింది. ప్రత్యేకించి వారాంతంలో కీలక రంగాల్లో సూచీలు కొంతమేర నష్టాల్లోనే ముగిసాయి నిఫ్టీ ఐటిసూచీ 1.12, మెటల్ 1.07, ఆటో 0.98 శాతం చొప్పున నష్టాలు చవిచూసాయి. ప్రపంచ మార్కెట్ల ధోరణులు, ఎగుమతి ఆధారిత రాబడులే ఇందుకు మూలం అని తేలింది. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంకు సూచీ భారీగాపెరిగింది. 2.88 శాతంపెరిగి మహారాష్ట్ర బ్యాంకు యుకో బ్యాంకులు రెండూకూడా స్థిరాస్తిప్రమాణాలు మెరుగు పడటంతో కొంతమేర పెరిగాయి. నిఫ్టీ మీడియా సూచలో ఎంపికచేసిన కౌంటర్లు మెరుగయ్యాయి. ఆర్థికసేవలరంగం స్వల్పంగా లాభపడింది నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ, స్మాల్‌క్యాప్ 100 సూచీలు 0.06 శాతం చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో ఎటర్నల్ 4.98, ఎస్‌బిఐ 1.80, హెచ్‌డిఎఫ్‌సి 0.94శాతం, ఎల్‌అండ్‌టి 0.58, డాక్టర్ రెడ్డీస్ 0.22శాతం పెరిగాయి. ఇక నష్టాల్లో బజాజ్ ఆటో 3.10, హిందాల్కో 2.27, శ్రీరామ్‌ఫైనాన్స్ 1.90, హెచ్‌సిఎల్ టెక్ 1.81, టెక్ మహీంద్ర 1.69శాతం క్షీణించాయి. మొత్తంగా చూస్తే ఎన్ఎస్‌ఇ ప్రతికూలంగానేఉంది. నిఫ్టీలో 1581 స్టాక్స్ క్షీణిం చాయి. 1299 స్టాక్స్ లాభపడితే 75 స్టాక్స్ స్థిరంగా ట్రేడ్ అయ్యాయి. మొత్తం ఎన్ఎస్‌ఇ జాబితా అయిన కంపెనీల మార్కెట్ టర్నోవర్ మొత్తం 5.18 లక్షలకోట్లుగా నిలిచింది.

### ముత్తూట్‌కు కలిసొచ్చిన ఆర్బీఐ ఆదేశాలు!

**ముంబయి, మే 30:** ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు సుమారు ఏడుశాతానికిపైగా పెరిగాయి. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్‌బిఐకి జారీచేసిన సూచనలే ఇందుకు కీలకం అని తేలింది. రిటైల్ రుణాల రంగంలో బంగారం తాకట్టు రుణాల నిబంధనలు సడలించింది. ఆర్థికసేవల విభాగం రెండులక్షలకు లోబడి రుణాలు తీసుకునేవారిని మినహాయించాలని సూచించింది. ముత్తూట్ ఫైనాన్స్ లోన్‌బుక్‌లో 63శాతం మూడులక్షలలోపు రుణాలే ఉంటాయి. 2026 జనవరినుంచి ఈ నిబంధనలు అమలుచేయాలని ఆర్‌బిఐ ఆదేశించింది. ముసాయిదా రూల్స్‌లో ఆర్బీఐ తాకట్టు రుణాలిచ్చే బ్యాంకర్లు రుణవిలువ, తాకట్టు విలువ నిష్పత్తి 75శాతానికి మించి ఉండకూడదని నిర్దేశించింది. మొత్తం రుణకాలపరిమితికి వర్తిస్తుంది. బ్యాంకర్లు బంగారం తాకట్టురుణాల్లోకూడా అమలుచేయాలని ఆర్బీఐ ఆదేశించింది. దీనితో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు 6.9శాతంపెరిగి 2207.70కి చేరాయి. అయితే ఎన్ఎస్‌ఇ నిఫ్టీలోమాత్రం స్వల్పంగా క్షీణించాయి. గడచిన 12నెలల్లో ఈకంపెనీ షేర్లు 31.51 శాతంపెరిగాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 3.05శాతంపెరిగాయి. మొత్తం ట్రేడ్ అయినషేర్లు 30రోజుల సగటుతో చూస్తే 4.5 రెట్లు పెరిగాయి. సూచీ సగటు వెయిటేజి 54.87గా నిలిచింది. మొత్తం 25 మంది స్టాక్ ఎనలిస్టుల్లో 15 మంది కొనుగోలుచేయవచ్చని, ఆరుగురు నిలిపి ఉంచుకోవచ్చని, నలుగురు మాత్రం ఉన్నస్టాక్ అమ్ముకోవచ్చని సూచించారు.

# జూన్ నుంచి మారుతున్న కొత్తరూల్స్!

**ముంబయి,మే 30:** ఆర్థికసంవత్సరంలో ఐదునెలలు గడిచేసరికి కేంద్ర ప్రభుత్వం అమలుచేయతలపెట్టిన కొన్ని నిబంధనలు, సవరణలు జూన్ నెలలో అమలుకు వస్తున్నాయి. వీటిలో ప్రధానంగా ఆర్థికరంగానికి సంబంధించి,స్టాక్, ఈక్విటీ,ఫండ్స్‌కు సంబంధించిన వాటితోపాటు ఐటి రిటర్నులు, జిఎస్టీరిటర్నులు వంటివికూడా ఉంటాయి. వీటితోపాటే పిఎఫ్, ఎఫ్‌డి వడ్డీరేట్లు, క్రెడిట్‌కార్డు వాడకాలపై ఛార్జీల సవరణలు ఉన్నాయి. ఇపిఎఫ్‌ఒ వ్యవస్థను అప్‌గ్రేడ్‌చేస్తూ ఇపిఎఫ్‌ఒ 3.0పేరుతో కొత్తవెర్షన్‌ను తీసుకువస్తోంది. దీనితో మీ పిఎఫ్‌ఖాతానుంచి సొమ్ములు తీసుకోవడం మరింత సులువవుతుంది. కెవైసి అప్‌డేట్స్‌కోసం ఎక్కువ వేచి ఉండకుండా సరళీకృతంచేసింది. కొత్త సిస్టం క్లెయింలు వేగంగా ప్రాసెస్‌చేస్తుంది. ఎటిఎం కార్డుతరహాలో ఒకప్రత్యేక కార్డు కూడా ఉంటుంది. దీనితో పిఎఫ్‌సొమ్ము సులువుగా విత్‌డ్రాచేసుకోవచ్చు. ఇక ఫండ్స్‌లో కూడా కొత్త మార్పులు వస్తున్నాయి. కటాఫ్ సమయాల్లో మార్పులుచేసింది. ఫండ్స్‌లో పెట్టుబడులు, లేదా విత్‌డ్రాకు గడువులు విధించింది. ఇకపై ఆఫ్‌లైన్ లావాదేవీలకు కటాఫ్



మధ్యాహ్నం 3 గంటలు కాగా ఆన్‌లైన్ లావాదేవీలకు సాయంత్రం ఏడుగంటలు. ఈమార్పులు ఫండ్ కంపెనీలు మీ సొమ్మును మరింత సమర్థంగా నిర్వహించేందుకు వీలువుతుంది. అలాగే క్రెడిట్ కార్డు నిబంధనల్లో మార్పులుకూడావచ్చాయి కోటక్ బ్యాంకు క్రెడిట్‌కార్డు నిబంధనలు జూన్ ఒకటినుంచి మారుస్తోంది. ప్రామాణిక సూచనలు విఫలం అయినా డైనమిక్ కరెన్సీ మార్పిడిచేసినా కొత్తఛార్జీలు వర్తిస్తాయి. అలాగే యాక్సిస్ బ్యాంకు రివార్డులు, క్రెడిట్‌కార్డులో కొన్ని మార్పులుచేసింది. ఇవి జూన్ 20నుంచి అమలుకు వస్తాయి. ఎఫ్‌డీ రేట్లుకూడా మారుతున్నాయి.

# మార్కెట్లకు పది కంపెనీల ఐపిఒలు!



**ముంబయి, మే 30:** దలాల్‌స్ట్రీట్‌కు వచ్చే వారం పది కంపెనీలు ఐపిఒకు వస్తున్నాయి. వీటిలో నాలుగు మెయిన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌మీద ఆరు చిన్నమధ్యతరహా సెగ్మెంట్‌లోను ఐపిఒలకు వస్తున్నాయి. అదనంగా మరో ఎస్ఎంఇ కంపెనీ కొనుగోళ్లకు ఆఫర్ ఇచ్చింది. బెంగళూరు కేంద్రంగా ఉన్న లీలాహోటల్స్, ఏగిస్ వోపాక్ టెర్మినల్స్, ప్రోస్టార్మ్ ఇన్ఫో సిస్టమ్స్, స్కోడా ట్యూబ్స్ వంటి కంపెనీలు జూన్2న ఎక్ఛేంజిలకు వస్తున్నాయి. ప్రోస్టార్మ్ ఇన్ఫో జూన్3వ తేదీ లిస్ట్ అవుతోంది. స్కోడా ట్యూబ్స్ షేర్లు కూడా జూన్2వ తేదీనే ఖరారవుతాయి. వీటిని కూడా ఎక్ఛేంజల్లో నాల్గవతేదీ లిస్ట్‌చేస్తారు. ఎన్ఎస్‌ఇ డేటా ప్రకారం స్కాస్ బెంగళూరు, ఏగిస్ వోపాక్ టెర్మినల్స్ ప్రోస్టార్మ్ ఇన్ఫో వంటివి 4.5 రెట్లు ప్రస్తుత కొనుగోళ్లపెరిగాయి. ఏగిస్ 2.09 రెట్లు, ప్రోస్టార్మ్ కంపెనీ 9.2రెండురెట్లు కొనుగోళ్లపెరిగాయి. ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్స్ వచ్చేవారం కూడా చురుకుగా కొనసాగే అవకాశం ఉంది. బ్లూ వాటర్ లాజిస్టిక్స్, నికితా పేపర్స్, ఆస్టోనియా ల్యాబ్స్, ఎన్ఆర్‌వందన టెక్స్ ఇండస్ట్రీస్, నప్త్యాన్ పెట్రో కెమికల్స్, 3బి ఫిలిమ్స్ వంటివి ఈ ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్నాయి. వీటికి అదనంగా గంగా బాత్ ఫిట్టింగ్స్ పబ్లిక్ ఇష్యూ కూడా నాల్గవ తేదీనే ఉంది. 4-6 తేదీల్లో వీటి కొనుగోళ్లకు ఛాన్స్ ఇచ్చింది. 3బి ఫిలిమ్స్ షేర్ల కేటాయింపు కూడా జూన్2 లోపు ఖరారుచేస్తారు. గంగా బాత్ ఐపిఒ ఫిట్టింగ్స్ నాలుగో తేదీ ప్రారంభం అయి జూన్6న ముగుస్తుంది. కంపెనీ ఇష్యూద్వారా 32.65 కోట్లు నిధులు సమీకరించాలని లక్ష్యంపెట్టుకుంది. 6.67 మిలియన్ ఈక్విటీ షేర్లను జారీచేసింది. షేరుధర రూ.46 నుంచి 49వరకూ ఉంటుందని అంచనా.

## వాణిజ్యం



# రెపోరేట్ల సవరణపై ఆర్బీఐ ఫోకస్!

### జూన్ 2 సమావేశంలో ఉంటుందన్న అంచనాలు

**ముంబయి,మే 30:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (బిపిఎస్) తగ్గించే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు, బ్యాంక్ ట్రెజరీ హెడ్‌ల పోల్ అంచనా వేసింది. జూన్ 6న జరగనున్న సమీక్షలో ఈనిర్ణయం ప్రకటించవచ్చన్న అంచనాలున్నాయి. ఇందుకు ఆర్‌బిఐ ఎంపిసి జూన్ 4న సమావేశమై జూన్ 6న నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. వరుసగా మూడో నెలలో కూడా కన్స్యూమర్ ప్రయిస్ ఇండెక్స్(సిపిఐ) తగ్గడం (ఆర్‌బిఐ మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉంది) బెంచ్‌మార్క్ రేట్లను మరింత తగ్గించడానికి అవకాశమిచ్చిందని నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర బ్యాంక్ ఆర్థిక వృద్ధిపై మరింత దృష్టి సారించిందని తెలిపారు. ఒకవేళ జూన్ ఎంపీసీలో ఆర్‌బిఐ కీలక రేట్లను తగ్గిస్తే వృద్ధికి మరింత మద్దతు ఇచ్చే ప్రయత్నంలో, ఫిబ్రవరి ఇంకా ఏప్రిల్ తర్వాత ఎంపిసి వరుసగా మూడవసారి రేటు తగ్గింపును చేపట్టినట్లవుతుంది. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక వృద్ధిపై ఫోకస్ పెంచినట్లు తెలుస్తోంది. ఏప్రిల్‌లో ఆర్‌బిఐ వైఖరిని తటస్థనుండి అకమోడేట్‌కి మార్చుకుంది. దీని అర్థం ఆర్థిక వృద్ధిని పెంచడానికి, ద్రవ్య సరఫరా విస్తరించడానికి కేంద్ర బ్యాంక్ సిద్ధంగా ఉంది. ఈ విధానంలో వడ్డీ రేట్లనుతగ్గించి, రేట్ల పెంపును తోసిపుచ్చు తుంది. ద్రవ్యోల్బణం ఆందోళన లేనప్పుడు వృద్ధికి మద్దతు అవసరమైనప్పుడు ఈ విధానాన్ని అవలంబిస్తారు. ఆర్‌బిఐ కేంద్రానికి జమచేసిన రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్ ఆర్థిక పరిస్థితిని సులభతరం చేస్తుందని, ఈ ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు లక్ష్యాన్ని 4.4 శాతంగా ఉంచడంలో ప్రభుత్వానికి సహాయపడుతుందని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. రేటు కోతలు వేగంగా విస్తరించడానికి ట్రెజరీ హెడ్‌లు ఆర్‌బిఐ నుండి మరిన్ని లిక్విడిటీ ఇంజెక్షన్లను ఆశిస్తున్నారు. ట్రంప్ విధించిన సుంకాలు భారత ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రభావం చూపుతాయని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల అన్నారు. ఆహార ద్రవ్యోల్బణం, ప్రధాన ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ లక్ష్యం కంటే తక్కువగా ఉండటంతో జూన్ పాలసీలో ద్రవ్యోల్బణ అంచనాలను సవరించవచ్చని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో ఆర్‌బిఐ వృద్ధి రేటు అంచనాలను మార్చుకునే అవకాశం లేదని చాలా మంది ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.




# పతంజలిపై 'కార్పొరేట్' వ్యవహారాల దర్యాప్తు

**న్యూఢిల్లీ, మే 30:** కార్పొరేట్ నిబంధనలు ఉల్లంఘించిందని, కొన్ని లావాదేవీలు అనుమానంగా మారడం, నిధుల బదలాయింపు చట్టాలకు అనుగుణంగా లేకపోవడం వంటి అంశాలపై కేంద్రం సీరియస్ అయింది. కార్పొరేట్‌వ్యవహారాలశాఖ ఇందుకు సంబంధించి సంస్థకు నోటీసు జారీచేసింది. అలాగే నిధుల బదలాయింపు అంశాలపై దర్యాప్తునుచేపట్టింది. యోగా గురు రామ్‌దేవ్ కంపెనీ లావాదేవీలు బోగస్‌గా ఉన్నట్లు అనుమానిస్తోంది. కొన్ని స్పష్టమైన గణాంకాలు వెల్లడించడంలేదని దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నందున కంపెనీ వివరణ కోరింది. ఇందుకు పతంజలికి రెండునెలల గడువు ఇచ్చింది. పతంజలి ఆయుర్వేద ఇటీవలికాలంలో సవాళ్లను ఎదుర్కొంటున్నది. గత ఏడాది కంపెనీ యూనిట్ ఒకటి పన్ను ఎగవేతలు, అక్రమ రీఫండ్ క్లెయిమ్‌లకు సంబంధించి నోటీసులు అందుకుంది. సాంప్రదాయ వైద్యకంపెనీగా పతంజలి కొన్ని తప్పుదోవ పట్టించే వ్యాపార ప్రకటనలిచ్చిందని అభియోగాలున్నాయి. తీవ్రస్థాయి అస్వస్థతలు కేన్సర్ వంటి వాటికికూడా శాశ్వత నివారణ ఉందన్న ప్రచారంతో సుప్రీంకోర్టు వరకూ కేసులు వెళ్లాయి. దీనితో ఇలాంటి ప్రకటనలు వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేరళ డ్రగ్స్ కంట్రోల్ డెవలప్‌మెంట్ సంస్థ 26 క్రియాశీల కేసులు గుర్తించింది. వివిధకోర్టుల్లో రామ్‌దేవ్, పతంజలి సంస్థల పైనే వ్యాపార ప్రకటనలచట్టాలు ఉల్లంఘించిందని చెపుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.